




# న్యూస్-9®

సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం

తెలుగు దినపత్రిక

news9telengana@gmail.com www.news9-india.com








సంపుటి : 19 | సంచిక : 64 | వెల : 4 | ఆదివారం 16 ఫిబ్రవరి 2025 | www.news9-india.com | హైదరాబాద్ | విశాఖపట్నం | పేజీలు : 12


# బీసీలపై ప్రేమ ఉంటే

## మోడీ కూడా కులగణన చేయాలి రేవంత్ రెడ్డి

**న్యూఢిల్లీ :** 'నేను ప్రధానమంత్రి నరేంద్ర మోదీ విమర్శించలేదు. ఉన్నది ఉన్నట్లుగా నిజం మాట్లాడాను. ప్రధాని హోదాను అగౌరవ పరచలేదు. పుట్టుకతోనే ప్రధాని బీసీ కాదు అని మాత్రమే అన్నా ను. మోదీకి నిజంగా బీసీలపై ప్రేమ ఉంటే జన గణనలో కులగణన చేసి చూపించాలి' అని డిమాండ్ చేశారు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి . ఢిల్లీ పర్యటనలో ఉన్న రేవంత్ నేడు ఢిల్లీ, టెన్ జన్ పథ్ లోని సోనియా గాంధీ నివాసంలో రాహుల్ గాంధీతో భేటి అయ్యారు..ఈ ఇద్దరు నేతలు దాదాపు గంట సేపు వివిధ అంశాలపై చర్చించారు.. ముఖ్యంగా రాష్ట్రంలో నెలకొన్న తాజా రాజకీయ పరిణామాలు, పాలనాపరమైన అంశాలను రాహుల్ గాంధీకి రేవంత్ రెడ్డి వివరించారు.సమావేశం అనంతరం రేవంత్ మీడియాతో చిట్ చాట్ గా మాట్లాడుతూ, రాహుల్ గాంధీతో తనకు ఎలాంటి గ్యాప్ లేదని స్పష్టం చేశారు. కులగణన గురించి రాహుల్ గాంధీతో



సంపూర్ణంగా వివరించానని సీఎం తెలిపారు. 'తెలంగాణలో కులగణన శాస్త్రీయంగా జరిగింది. రాష్ట్రంలో జరిగిన కులగణన దేశానికే రోడ్ మ్యాప్. దేశంలో ఎవరూ చేయలేని విధంగా మేం కులగణన చేశాం. కులగణనలో ఎలాంటి తప్పులు చోటుచేసుకోలేదు. ఒక్కో ఎన్యుమనేటర్ కు 150 ఇళ్లు కేటాయించాం. తప్పులు ఎక్కడా జరగలేదు. రాష్ట్రంలో భారీ బహిరంగ సభ నిర్వహించనున్నారు. ఆ సభకు అగ్రనేత రాహుల్ గాంధీ రావాలని కోరాను. రాహుల్ గాంధీ చెప్పిన సూచనలు పాటిస్తున్నాను' అని సీఎం రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించారు.తెలంగాణ లో జరిగన కులగణనపై ప్రతిపక్షాలు కావాలనే రాద్ధాంతం చేస్తున్నాయని రేవంత్ చెప్పారు. 'రాజకీయ కోణంలోనే కాదు ప్రజా సంక్షేమం కోణంలోనే కులగణన జరిగింది. ప్రతిపక్షాలు కావాలనే అబద్ధాలను ప్రచారం చేస్తున్నాయి. మా పాలనతో ఎక్కడా లెక్క తప్ప లేదు. కులగణన కు సంబంధించి అసెంబ్లీలో తీర్మానం చేస్తాం. ఆ వెంటనే పార్లమెంట్ కు పంపిస్తాం. పార్టీ మారిన పది మంది ఎమ్మెల్యేల విషయంలో సుప్రీం కోర్టు ఎలా తీర్పును ఇస్తుందో చూడాలి. సుప్రీంకోర్టు తీర్పు కన్నా ముందే బీఆర్ఎస్ నేత కేటీఆర్ ఏదో మాట్లాడుతున్నారు.

## సేవాలాల్ అందరికీ ఆదర్శం..

### మాజీ ఎమ్మెల్యే రేఖానాయక్

**జన్నారం, ఫిబ్రవరి 15 :** బంజారాలను సన్మార్గంలో నడపడానికి సంత్ సేవాలాల్ కృషి చేసిన ఆదర్శమూర్తి అని ఖానాపూర్ మాజీ ఎమ్మెల్యే, బంజారాల రాష్ట్ర నాయ కురాలు అజ్మీర రేఖానాయక్ అన్నారు. శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతిని పురస్కరించుకొని మంచిర్యాల జిల్లా జన్నారం మండల కేంద్రంలోని



సేవాలాల్ చౌరస్తాలో శనివారం మధ్యాహ్నం ప్రత్యేక పూజలు చేసి జెండా ఎగరవేశారు. ఆ తర్వాత అక్కడి నుండి స్థానిక పోలీస్ స్టేషన్ వెనుకాల గల సేవాలాల్ ఆలయం వరకు నృత్యాలు చేస్తూ బంజారా పాటలు పాడుతూ, భారీ ఊరేగింపు నిర్వహించి, ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు.ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ సేవాలాల్ జగదాంబ మాతనే తన మార్గదర్శకురాలుగా, గురువుగా స్వీకరించి ఆమె ఆదేశానుసారం బంజారా సేవలో నిమగ్నమయ్యారన్నారు. సేవాలాల్ ప్రజల్లో ఉన్న మూఢనమ్మకాలను, జంతుబలిని తీవ్రంగా వ్యతిరేకించారని ఆమె తెలిపారు. బంజారాలందరూ ఐక్యంగా ఉండి తమ హక్కుల సాధన కోసం కృషి చేయాలని, వెనుకబడిన బంజారాల కోసం పాటుపడవలసిన అవసరం ఎంతైనా ఉందని ఆమె తెలిపారు. మండలంలోని కిష్టాపూర్ లో రాజునాయక్, రవినాయక్ ఆధ్వర్యంలో జయంతి వేడుకలను మాజీ సర్పంచ్ జక్కు భూమేష్ గుప్తా నిర్వహించారు.

## ముగ్గురు మంత్రులున్నా అభివృద్ధి శూన్యం..

### ఎమ్మెల్సీ కవిత



**ఖమ్మం:**ఖమ్మంలో పేరుకే ముగ్గురు మంత్రు లున్నారని అభివృద్ధిలో మాత్రం వీరు చేసిం దేమీ లేదని ఎమ్మెల్సీ కవిత విమర్శించారు. ఖమ్మంలోని బీఆర్ఎస్ కార్యాలయంలో జరిగిన సంత్ సేవాలాల్ జయంతి వేడుకల్లో ఆ పార్టీ ఎమ్మెల్సీ కవిత పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సేవా లాల్ జయంతి వేడుకలు అధికారికంగా జరుగు తుండటం కేసీఆర్ చలవేనని చెప్పారు. గిరిజనులకు 10 శాతం రిజర్వేషన్ ఇచ్చిన ఘనత కేసీఆర్ దేనని అన్నారు.కేసీఆర్ రాకముందు పేద ఇంటి ఆడపిల్లకు పెళ్లి చేయాలంటే ఎంతో ఇబ్బంది పడేవారని కేసీఆర్ వచ్చిన తర్వాత కళ్యాణలక్ష్మి పథకంతో పేదింటి ఆడపిల్లల పెళ్లిళ్లను సులభతరం చేశారని చెప్పారు. అభివృద్ధి చేయలేని ఈ ముగ్గురు మంత్రులు రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం చిల్లర రాజకీయాలు చేస్తోందని అన్నారు. ప్రజల అంచనాలకు మించి కేసీఆర్ ప్రభుత్వం పని చేసిందని చెప్పారు.టీడీపీ, బీజేపీ పొత్తులో ఉండటం వల్ల ఏపీకి అన్ని అనుమతులు వస్తున్నాయని కవిత అన్నారు. బనకచర్ల ప్రాజెక్ట్ కు అనుమతి వస్తే తెలంగాణకు చాలా నష్టమని చెప్పారు. కేంద్రం అనుమతి లేకుండానే ఏపీలో ప్రాజెక్టులు కడుతున్నారన్నారు. కళ్ల ముందే నీళు వెళ్లిపోతున్నా సీఎం సొంత జిల్లాలో ఒక్క తట్ట మట్టి కూడా ఎత్తిపోయలేదని విమర్శించారు.

## గ్రీన్ తెలంగాణకు చేయూతనిస్తాం

### ఉప ముఖ్యమంత్రి భట్టి

**హైదరాబాద్ :** భవిష్యత్‌లో హైదరాబాద్‌లోని చాలా వెహికల్స్‌ను బ్యాటరీ వెహికల్స్‌గా మార్చేందుకు చర్యలు తీసుకుంటామని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. ఎలక్ట్రానిక్ వాహనాలకు ప్రోత్సాహకాలు ఇస్తున్నామని చెప్పారు. హైదరాబాద్ హెచ్ఐసీసీలో శనివారం జరిగిన గ్రీన్ తెలంగాణ సమ్మిట్‌కు హాజరైన భట్టి.. భవిష్యత్తులో సిటీలో ఉన్న బస్సులను దశలవారీగా బ్యాటరీ బస్సులుగా మారుస్తామని చెప్పారు. ఢిల్లీ లాగా హైదరాబాద్‌ను కానివ్వబోమన్నారు. భవిష్యత్‌లో అన్నీ ఎలక్ట్రిక్ బస్సులే నడిపిస్తామన్నారు.

నెట్ జీరో సిటీగా ఫ్యూచర్ సిటీ..ఫ్యూచర్ సిటీ ముఖ్యమంత్రి డ్రీమ్.. దాన్ని నెట్ జీరో సిటీగా చేయబోతున్నాం. హైదరాబాద్‌ను నెట్ జీరో



నగరంగా తీర్చిదిద్దడమే తమ లక్ష్యమని ఉప ముఖ్యమంత్రి భట్టి అన్నారు. మూసీ పునరుజ్జీవన కార్యక్రమంలో ఒక మైలు రాయి లాంటిదన్నారు. మూసీలో మంచినీళ్లు పారేలా చర్యలు తీసుకుంటామన్నారు. మూసీ ప్రక్షాళన కోసం ఎంతైనా ఖర్చు చేస్తామన్నారు. దశాబ్ద కాలంగా స్టేట్ లో ఎనర్జీ పాలసీ లేదన్నారు. దావోస్ లో రాష్ట్రానికి లక్షా 50వేల కోట్లకు పైగా పెట్టుబడులు వచ్చాయని వెల్లడించారు. హైదరాబాద్ అభివృద్ధి కోసం 10 వేల కోట్లు కేటాయించాం..ఫ్లై ఓవర్లు, సబ్ వేలు నిర్మిస్తామన్నారు.

రియల్ రంగానికి సపోర్టు చేస్తాం..రియల్ ఎస్టేట్ రంగం, కన్స్ట్రక్షన్ సంస్థలకు ఎలాంటి ఇబ్బంది రాకుండా చూస్తామని ఉప ముఖ్యమంత్రి అన్నారు. బిల్డ ర్స్ ని ఇబ్బంది పెట్టాలని రాష్ట్ర ప్రభుత్వం ఎప్పుడూ చూడదన్నారు. గ్రీన్ బిల్డింగ్ ప్రాజెక్ట్ లకి రాష్ట్ర ప్రభుత్వ సపోర్ట్ ఉంటుందన్నారు. తెలంగాణ యంగ్ స్టేట్ అయినా చాలా ఫాస్ట్ గా అభివృద్ధి చెందుతుందని తెలిపారు. తాము చేసేపని ప్రతిదీ రాష్ట్రాభివృద్ధి కోసమేనని చెప్పారు.


## రేవంత్ జీ.. మీ సోనియా రాహుల్ కులం ఏమిటి ?

### మంత్రి బండి సంజయ్



**హైదరాబాద్:** ప్రధాని మోదీ కుల ప్రస్తావన తీసుకువచ్చిన సిఎం రేవంత్ రెడ్డికి కేంద్ర మంత్రి బండి సంజయ్ కౌంటర్ ఇచ్చారు.. హైదరాబాద్ లో ఆయన నేడు మీడియాతో మాట్లా డుతూ, సోనియా, రాహుల్ కులాలపై బండి సంజయ్ సంచలన కామెంట్స్ చేశారు. రాహుల్ ది ఏ కులం? ఏ మతం? ఏ దేశం ? దీనిపై 10 జనపథ్ లో చర్చ జరగాలని డిమాండ్ చేశారు. సోనియా క్రిస్టియన్, ఇటలీ దేశస్తురాలు రాహుల్ గాంధీ ది ఏ కులమని ప్రోత్సహిస్తున్నారని మండిపడ్డారు.రాహుల్ కి కులం , మతం , దేశం , జాతి లేదు.. రేవంత్

## కంపెనీలను వదలని సైబర్ నేరగాళ్లు..



**హైదరాబాద్, ఫిబ్రవరి 15:** ఇప్పటి వరకు మనుషులను టార్గెట్ చేస్తూ మోసం చేస్తున్న సైబర్ నేరగాళ్ల కన్ను ఇప్పుడు కంపెనీలపై పడింది. పకడ్బందీగా ప్లాన్ చేసి ఇంతో ఈజీగా నమ్మిస్తూ డబ్బులు వసూలు చూసి మోసాలకు పాల్పడు తుంటారు సైబర్ నేరగాళ్లు. అలాగే కొత్త కొత్త దారులు వెతుక్కుంటూ నేరాలకు పాల్పడుతుంటారు. సైబర్ నేరగాళ్ల బారిన పడుతున్న వారి సంఖ్య రోజు రోజుకు పెరిగి పోతోంది. సైబర్ నేరగాళ్ల మోసంతో కష్టపడి సంపాదించిన డబ్బులు మొత్తాన్ని క్షణాల్లోనే పోగొట్టుకుంటున్నారు బాధితులు.

# కొత్త రేషన్ కార్డులపై బిగ్ అప్‌డేట్..

**హైదరాబాద్ :**తెలంగాణలో కొత్త రేషన్ కార్డుల దరఖాస్తు ప్రక్రియ ఇంకా కంటిన్యూ అవుతోంది. ఇప్పటిదాకా వచ్చిన దరఖాస్తులను పరిశీలించి కొత్త కార్డులు జారీ చేసిన సర్కారు.. నూత నంగా దరఖాస్తు చేసే చాన్స్ కూడా కల్పి స్తోంది. దీంతో మీ-సేవా కేంద్రాల దగ్గర భారీ గా జనం బారులు తీరుతున్నారు. గత రెండ్రో జుల నుంచి మీ-సేవా సెంటర్ల దగ్గర భారీగా రద్దీ నెలకొంటోంది. ప్రజాపాలనలో దరఖాస్తు చేసుకున్నా



కార్డు రాకపోవడంతో వాళ్లలో చాలా మంది మీ-సేవలో తిరిగి అప్లయ్ చేసుకుంటున్నారు. ఈ తరుణంలో కొత్త రేషన్ కార్డులపై బిగ్ అప్‌డేట్ వచ్చింది. ఇప్పట్లో నూతన రేషన్ కార్డులు లేనట్లేనని తెలుస్తోంది. దీనిపై మరిన్ని వివరాలు ఇప్పుడు చూద్దాం..

అప్పటివరకు కొత్తవి లేనట్లే!ప్రస్తుతం తెలంగాణలోని పలు జిల్లాలో ఎన్నికల కోడ్ అమలులో ఉంది. మెదక్-నిజామాబాద్-ఆదిలాబాద్-కరీంనగర్ స్థానానికి గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నిక జరగనుంది. అటు మెదక్-నిజామాబాద్-ఆదిలాబాద్-కరీంనగర్‌లో టీచర్ ఎమ్మెల్సీకి నగారా మోగింది.

## హస్తినలో రేవంత్ బిజీ బిజీ

### రాహుల్ గాంధీతో భేటి



**న్యూఢిల్లీ :** ఏఐసీసీ పిలుపుతో తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి ఢిల్లీకి వెళ్లారు. శనివారం పార్టీ పెద్దలతో సమావేశం అయ్యారు. ఈ పర్యనటలో భాగంగా ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, ముఖ్య నేతలు కేసీ వేణుగోపాల్‌తో పాటు పలువురు పార్టీ పెద్దలను కలవనున్నారు. ఈ భేటీలో టీపీసీసీ కార్యవర్గ కూర్పుతో పాటు కేబినెట్ విస్తరణ, కార్పొరేషన్ పదవుల నియా మకంపై ప్రధానంగా చర్చించే అవకాశం ఉందని తెలుస్తోంది. కాగా, కొద్దిసేపటిక్రితం కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీతో రేవంత్ భేటి అయ్యారు.. ఈ సందర్భంగా ఇరువురు నేతలు పలు అంశాలపై చర్చించారు.కేబినెట్ విస్తరణపై వివరణ..స్థానిక సంస్థల్లో బీసీలకు 42శాతం రిజర్వేషన్లు కల్పించేలా త్వరలో రూపొందించనున్న చట్టం గురించి సీఎం రేవంత్ పార్టీ హైకమాండ్‌కు నివేదించే అవకాశం ఉంది. కుల గణనలో పాల్గొనని వారి కోసం మరోసారి సర్వే చేయించనున్న విషయం తెలపనున్నారు. వీటితో పాటు పీసీసీ కార్యవర్గ విస్తరణ, కేబినెట్ విస్తరణ, స్థానిక సంస్థల ఎన్నికల వాయిదా, ఇతర అంశాలపై కూడా చర్చించే చాన్స్ ఉంది.

## చికెన్ గిరాకీ లేక

### దుకాణాలు వెలవెలబోతున్నాయి



**హైదరాబాద్:** చికెన్ గిరాకీ లేక దుకాణాలు వెలవెలబోతున్నాయి. గత 15 రోజుల నుంచి కస్టమర్లు తగ్గడంతో దుకాణదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇటీవల బర్డ్‌ఫ్లూ వ్యాధిపై వస్తున్న వదంతుల నేపథ్యంలో వినియో గదారులు చికెన్ కొనడం తగ్గించారు. దీంతో యజమానులు తీవ్ర నష్టాలలో కూరుకుపోయే ప్రమాదం ఉంది. శేరిలింగంపల్లి నియోజ కవర్గంలో రోజువారీగా వందల కిలోల చికెన్ అమ్ముడుపోయేది. ప్రస్తుతం పదుల సంఖ్యలో కూడా వినియోగం లేకపోవడంతో దుకాణదారులు ఇబ్బందులు పడుతున్నారు. అసలు బర్డ్‌ఫ్లూ కోళ్లకు తాకిందా లేదా అనే విషయం నిర్ధారణ లేదు. కానీ వివిధ మాంధ్యమాలలో వస్తున్న వదంతులతో చికెన్ వాడకం తగ్గింది.ప్రతి రోజు దుకాణాలు తెరిచి ఉంచడమే కానీ గిరాకీ సరిగా ఉండడం లేదు. ఇలా అయితే దుకాణాలు నడుపడం కష్టమేనని పలువురు అంటున్నారు.

## తెలంగాణను ఆర్థిక సంక్షోభంలోకి నెట్టేస్తున్నారు..

### రేవంత్ ప్రభుత్వంపై కిషన్‌రెడ్డి విసుర్లు



**నల్గొండ:** కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో తెలంగాణకు ప్రాధాన్యం ఇచ్చిందని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి తెలిపారు. తెలంగాణకు ఇచ్చిన నిధులపై బహిరంగ చర్చకు సిద్ధమా అని రేవంత్ ప్రభుత్వానికి కిషన్ రెడ్డి సవాల్ విసిరారు. తెలంగాణలో జాతీయ రహదారుల కోసం లక్షా 20వేల కోట్ల రూపాయలు ఖర్చు చేశామని అన్నారు. రూ. 80వేల కోట్ల పనులు నిర్మాణంలో ఉన్నాయని వివరించారు. కేంద్రం నుంచి రీజనల్ రింగ్ రోడ్, మెగా టెక్స్ టైల్ పార్క్, రైల్వే కోచ్ తెచ్చామని ఉద్ఘాటించారు. ఇవాళ(శనివారం) నల్గొండలో కిషన్ రెడ్డి పర్యటించారు.ఈ సందర్భంగా కిషన్ రెడ్డి మీడియాతో మాట్లాడారు. ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో పులి సరోత్తమ్ రెడ్డిని గెలిపించాలని కోరారు. మూడు ఎన్నికల్లోనూ పోటీ చేస్తున్న ఏకైక పార్టీ బీజేపీ మాత్రమే అని తెలిపారు. తెలంగాణ ఉద్యమకారుల అకాంక్షల కోసం బీజేపీ పనిచేస్తుందని అన్నారు. రూ. 7వేల కోట్లతో రామగుండంలో యూరియా ఉత్పత్తి చేసే పరిశ్రమ ఏర్పాటుకు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ భూమి పూజ చేశారని కిషన్ రెడ్డి గుర్తుచేశారు.ఎరువులకు సబ్సిడీ ఇస్తూ రైతులను బీజేపీ ఆదుకుంటుందని చెప్పుకొచ్చారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలకు కేంద్రం ఏం ఇచ్చిందని అడగడం ఫ్యాషన్‌గా మారిందని విమర్శించారు. 2014 మిగులు బడ్జెట్‌గా ఉన్న తెలంగాణను పూర్తిగా బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలే దివాలా తీయించామని ఆరోపించారు. 11 ఏళ్లలో రూ.10 లక్షల కోట్లు రెండు పార్టీలు కలిసి అప్పులు చేశాయని ఆరోపించారు. తెలంగాణ రాష్ట్రాన్ని ఆర్థిక సంక్షోభంలోకి నెట్టేస్తున్నారని మండిపడ్డారు. అద్భుతమైన తెలంగాణ రాష్ట్రాన్ని అధోగతి పాలు చేశారని కిషన్‌రెడ్డి విమర్శించారు.

న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

# మంత్రి లోకేష్ ను కలిసిన పశు వైద్య విద్యార్థులు



**న్యూస్ 9 పల్నాడు జిల్లా ప్రతినిధి:-**ఉపకార వేతనం పెంపును కోరుతూ సమ్మె చేస్తున్న శ్రీవెంకటేశ్వర వెటర్నరీ వర్సిటీ విద్యార్థులు గన్నవరం ఎయిర్ పోర్టు వెలుపల రాష్ట్ర విద్య, ఐటీ ఎలక్ట్రానిక్ శాఖల మంత్రి నారా లోకేష్ ను కలిశారు. ఈ సందర్భంగా విద్యార్థులు తమ సమస్యలను తెలియ జేస్తూ గత 13 సంవత్సరాలుగా మేము విశ్వవిద్యాలయ అధికారులు, రాష్ట్ర ప్రభుత్వ అధికారులకు అనేక మార్లు మా సమస్యలపై విన్నవించినా పరిష్కారం కాలేదు. వెటర్నరీ యుజి ఇంటర్న్‌లు, పిజి స్కాలర్‌లు, పిహెచ్‌డి పరిశోధకులకు వైద్య కోర్సులతో సమానంగా స్టైఫండ్ ను ఇవ్వాలని కోరారు. పెరుగుతున్న ఖర్చులకు అనుగుణంగా ప్రతి సంవత్సరం 15% చొప్పున స్టైఫండ్‌ను పెంచాలని విజ్ఞప్తి చేశారు. పశు సంవర్ధక మంత్రి అచ్చెన్నాయుడితో మాట్లాడి పశు వైద్య విద్యార్థుల సమస్యలను పరిష్కారానికి కృషి చేస్తానని లోకేష్ హామీ ఇచ్చారు.

# మాజీ ఎమ్మెల్యే పిన్నెల్లికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన మండల వైసీపీ నాయకులు బొగ్గవరపు నాగరాజు



**న్యూస్ 9 పల్నాడు జిల్లా ప్రతినిధి:-**
పల్నాడు జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మాచర్ల మాజీ ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి నీ శనివారం హైదరాబాదులో మండల వైసీపీ నాయకులు బొగ్గవరపు నాగరాజు కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు ఈ కార్యక్రమంలో చింతపల్లి వైసీపీ నాయకులు అలుగునూరి అమరయ్య వేపకంపల్లి కృష్ణ చింతపల్లి బాజీ తదితరులు పాల్గొన్నారు.

# ప్రతిష్ట కార్యక్రమంలో పాల్గొన్న జీవి



**న్యూస్ 9 పల్నాడు జిల్లా ప్రతినిధి:-**వినుకొండ పట్టణం శ్రీనివాస్ నగర్ లో నూతనంగా నిర్మించిన శ్రీ పరివార దేవతాసహిత గంగా, గౌరీ,సమేత కైలా సేశ్వర స్వామి జీవ ధ్వజ స్థిర ప్రతిష్ట కార్యక్రమంలో ప్రభుత్వ చీఫ్ విప్ శ్రీ జీవీ ఆంజనేయులు మరియు మాజీ శాసనసభ్యులు మక్కెన మల్లికార్జున రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన ప్రత్యేక పూజలు నిర్వహించి, తీర్థప్రసాదాలు స్వీకరించారు. అనంతరం మాట్లాడుతూ, ఆలయ నిర్మాణం చాలా అద్భుతంగా ఉందని, భక్తులకు ఇది ఒక మంచి ఆధ్యాత్మిక కేంద్రంగా ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజలు, నాయకులు పాల్గొన్నారు.

# ఏపీలో వేసవి ముందే.. భగభగలు!



**న్యూస్ 9 పల్నాడు జిల్లా ప్రతినిది:-**
ఏపీ రాష్ట్రంలో మధ్యాహ్నం అయ్యేసరికి ఎండ, వేడి గాలుల తీవ్రత మరింత ఎక్కువ అవుతున్నాయి. ఉదయం 11గంటల నుంచే ఎండ తీవ్రత అధికం అవుతోంది. ప్రజలు బయటకెళ్లాలంటే భయపడాల్సి వస్తోంది. ట్రాఫిక్ సిగ్నల్స్ వద్ద వాహనదారులు ఎండ వేడికి అల్లాడుతున్నారు. గత మూడు రోజులుగా భానుడి భగభగలు జిల్లాలో పెరుగుతూనే ఉన్నాయి. రానున్న రోజుల్లో ఉష్ణోగ్రతలు మరింత పెరిగే వీలుందని వాతావరణ నిపుణులు చెబుతున్నారు.

# ఎన్టీఆర్ ట్రస్ట్ అంటే పేదవారి ముఖంలో చిరునవ్వు!

## ప్రజాసేవే పరమావధిగా ఎన్టీఆర్ ట్రస్ట్ సేవా కార్యక్రమాలు
## విస్తృతమైన సేవలతో ప్రజల మనసులను గెలిచిన ట్రస్ట్
## అనాధలు, ఆపన్నులకు ఉచిత వసతితో కూడిన విద్య
## ట్రస్ట్ ఆధ్వర్యంలో త్వరలోనే బ్లడ్ రీసెర్చ్ సెంటర్ ఏర్పాటు
## యుఫోరియా మ్యూజికల్ నైట్ లో మంత్రి నారా లోకేష్



**న్యూస్ 9 విజయవాడ:** ఎన్టీఆర్ ట్రస్ట్ అంటే పేదవారి ముఖంలో చిరునవ్వు, ఎన్టీఆర్ ట్రస్ట్ అంటే భరోసా, ఎన్టీఆర్ ట్రస్ట్ అంటే నమ్మకం. విశ్వ విఖ్యాత నటసార్వభౌమ స్వర్గీయ శ్రీ ఎన్టీఆర్ గారి స్ఫూర్తి, చంద్రబాబు గారి ఆలోచన, భువనేశ్వరి గారి ఆచరణే ఎన్టీఆర్ ట్రస్ట్ అని రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ అన్నారు. ఎన్టీఆర్ ట్రస్ట్ 28వవార్షికోత్సవం సందర్భంగా తలసేమియా బాధితుల కోసం విజయవాడ ఇందిరాగాంధీ స్టేడియంలో నిర్వహించిన యుఫోరియా మ్యూజికల్ నైట్ లో మంత్రి నారా లోకేష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి లోకేష్ మాట్లాడుతూ... తలసీమియా బాధితులకు సహాయం చెయ్యడానికి ముందుకు వచ్చిన అందరికీ శిరస్సు వంచి నమస్కరిస్తున్నాను. మీరు ఇచ్చిన ప్రతి రూపాయి ఒక ప్రాణాన్ని కాపాడుతుంది. 1997 లో ఒక్క అడుగుతో ఎన్టీఆర్ ట్రస్ట్ ప్రయాణం ప్రారంభమైంది. 28 ఏళ్ల ప్రస్థానంలో రెండు తెలుగు రాష్ట్రాల్లో అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించింది ఎన్టీఆర్ ట్రస్ట్. విద్య, వైద్యం, స్వయం ఉపాధి, సురక్షిత త్రాగునీరు ఇలా అనేక సేవా కార్యక్రమాలు చేస్తూ తెలుగు ప్రజల మనస్సు గెలుచుకుంది ఎన్టీఆర్ ట్రస్ట్. ప్రకృతి వైపరీత్యాలు వస్తే ప్రజల్ని అందరి కంటే ముందు పలకరించేది, సాయం అందించేది ఎన్టీఆర్ ట్రస్ట్. స్త్రీ శక్తి తో మహిళలు సొంత కాళ్ళ పై నిలబడే శక్తిని ఇచ్చింది ఎన్టీఆర్ ట్రస్ట్.


**ఫ్యాక్షన్ బాధిత కుటుంబాలకు అండగా...**
ఫ్యాక్షన్ హింసకు గురైన అనేక కుటుంబాలకు ఎన్టీఆర్ ట్రస్ట్ ఆశాజ్యోతిగా నిలిచింది, వారికి విద్య, ఆర్థిక మద్దతును అందిస్తోంది. నా పాదయాత్రలో, ట్రస్ట్ చాలా మంది చిన్న పిల్లల జీవితాలను ట్రస్ట్ ఎలా మార్చేసిందో నేను ప్రత్యక్షంగా చూశాను. అనంతపురానికి చెందిన శ్రావణి అనే యువతి నన్ను కలిసింది. వీరి తండ్రి తగరకుంట ప్రభాకర్ ఫ్యాక్షన్ హింసలో మృతి చెందారు. శ్రావణి, ఆమె ఐదుగురు తోబుట్టువులు ఎన్టీఆర్ మోడల్ స్కూల్ నుండి విద్యను అభ్యసించారు, వారిలో నలుగురు సాఫ్ట్‌వేర్ ఇంజనీర్లు అయ్యారు. చిన్నవారైన శ్రావణి ఇప్పుడు బెంగుళూరులో పని చేస్తోంది, ఇది ట్రస్ట్ యొక్క సానుకూల ప్రభావానికి నిదర్శనం. మౌనిక అనే యువతి నన్ను అనంతపురంలో కలిసింది. ఫ్యాక్షన్ హింసలో ఆమె తండ్రి శ్రీనివాస్ గౌడ్ చనిపోయారు. మౌనిక, ఆమె సోదరి, నాగమణి, ఎన్టీఆర్ మోడల్ స్కూల్‌లో చదువుకున్నారు, నాగమణి హైదరాబాద్‌లో సాఫ్ట్‌వేర్ ఇంజనీర్‌గా మారింది. మౌనిక వ్యవసాయ శాస్త్రంలో ఎంఎస్సీ పూర్తి చేసింది. అధికారంతో సంబంధం లేకుండా ఎన్టీఆర్ ట్రస్ట్ చేపడుతున్న కార్యక్రమాలు ప్రశంసనీయం.

**వరదబాధితులకు ఆపన్నహస్తం**
2013 ఉత్తరాఖండ్ వరదల్లో 510 మంది తెలుగు ప్రజలు అక్కడ చిక్కుకుపోయారు. ఆ సమయంలో విదేశీ పర్యటనకు వెళ్లి తిరిగి వచ్చిన చంద్రబాబునాయుడు జెట్ లాగ్ లో ఉన్నప్పటికీ వేగంగా స్పందించారు. ఉత్తరాఖండ్ లో చిక్కుకుపోయిన తెలుగు ప్రజలను రక్షించి స్వదేశానికి తీసుకురావడానికి ప్రత్యేక విమానాన్ని ఏర్పాటు చేశారు. వరద బాధితులను విమానాశ్రయం నుండి వారి వారి గ్రామాలకు చేర్చడానికి ప్రత్యేక బస్సులను కూడా ఏర్పాటు చేశారు. ప్రకృతి వైపరీత్యాల సమయంలో స్పందించడంలో ఎన్టీఆర్ ట్రస్ట్ చురుకైన పాత్ర పోషిస్తోంది. ఉత్తరాఖండ్ వరదలు, హుద్ హుద్ తుఫాన్, తిత్లీ, గత ఏడాది విజయవాడ వరదలు, కర్నూలు వరదలు, గోదావరి వరదల సమయంలో బాధితులకు అండగా నిలచింది. అన్నమయ్య డ్యామ్ కొట్టుకపోయిన సమయంలో 48 బాధిత కుటుంబాలకు 48 కుటుంబాలకు లక్ష చొప్పున ఆర్థిక సాయం అందించారు. ఆపన్నులకు అండగా నిలుస్తూ సహాయక చర్యల్లో ఎన్టీఆర్ ట్రస్ట్ ఎల్లప్పుడూ ముందుంటుంది. అవసరమైన వారికి సకాలంలో సమర్థవంతమైన సేవలను అందిస్తోంది.

**ఆరోగ్యసేవల్లో మేటి ఎన్టీఆర్ ట్రస్ట్**
ప్రపంచాన్ని వణికించిన కోవిడ్-19 మహమ్మారి బాధితులను ఆదుకోవడాన్ని ఎన్టీఆర్ ట్రస్ట్ సవాలుగా స్వీకరించింది. క్లిష్టమైన సమయంలో అవసరమైన వారికి అండగా నిలచింది. మాస్క్‌లు, మందులు, ఆక్సిజన్‌ను పంపిణీ చేశాం. కోవిడ్ బాధితుల ప్రాణాలను రక్షించడానికి ట్రస్ట్ కార్యకర్తలు అహరాహం శ్రమించారు. మా ప్రయత్నాలు అక్కడితో ఆగలేదు. కోవిడ్-19 కారణంగా ప్రాణాలు కోల్పోయిన వారి అంత్యక్రియల కోసం కూడా మేము సాయం అందించాం. దానాలన్నింటిలో కీలకమైన రక్తదానంలో ఎన్టీఆర్ ట్రస్ట్ కీలకపాత్ర వహిస్తోంది. ఇప్పటివరకు 8.70 లక్షల మంది రోగులకు రక్తాన్ని అందించడం ద్వారా ట్రస్ట్ లక్షలాది బాధితల ప్రాణాలను కాపాడింది. తలసేమియా, జన్యుపరమైన రుగ్మతతో బాధపడుతున్న 200 మంది పిల్లలు ట్రస్ట్ నుండి రక్తాన్ని పొందుతున్నారు. ఎన్టీఆర్ ట్రస్ట్ ఆరోగ్య శిబిరాలు నిర్వహిస్తూ మందులను కూడా అందిస్తోంది. ఇప్పటివరకు 13వేల ఆరోగ్య శిబిరాలు, రూ.23 కోట్ల విలువైన మందులను పంపిణీ చేసింది. ట్రస్ట్ ఆధ్వర్యాన సంజీవని ఆరోగ్య క్లినిక్‌లు, నాలుగు మొబైల్ బస్సులను నడుపుతున్నాం. అవసరమైన వారికి ఆరోగ్య సంరక్షణ సేవలను అందిస్తున్నాం. 2,020 మంది అనాథలు పూర్తిగా ఉచిత వసతి, విద్యను ఎన్టీఆర్ ట్రస్ట్ అందిస్తోంది. స్త్రీ శక్తి కార్యక్రమం కింద టైలరింగ్ శిక్షణ ద్వారా 7,531 మంది మహిళలు ప్రయోజనం పొందారు. త్వరలోనే మరిన్ని బ్లడ్ బ్యాంకులు, బ్లడ్ రీసెర్చ్ సెంటర్ కూడా ఏర్పాటు చేస్తాం. నిరంతరం ప్రజాసేవే లక్ష్యంగా పనిచేస్తున్న ఎన్టీఆర్ మెమోరియల్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ భువనేశ్వరిగారు, ట్రస్ట్ టీమ్, సంగీత దర్శకుడు తమన్, హాజరైన వారందరికీ మంత్రి లోకేష్ ధన్యవాదాలు తెలిపారు.

# గిరిజనుల్లో పేదరికాన్ని రూపుమాపుతాం... గిరిజన చట్టాలను కాపాడతాం


## రాజకీయ అవకాశాలు కల్పించి ఆర్థికంగా పైకి తెచ్చింది టీడీపీనే.
## సమైక్యాంధ్రలో 500 జనాభా ఉన్న తాండాలను పంచాయతీలుగా చేసి అధికారాలు ఇచ్చాం.
## సీఎం చంద్రబాబు నాయుడు



**న్యూస్ 9 పల్నాడు జిల్లా ప్రతినిధి:-** సేవాలాల్ జయంతి కార్యక్రమంలో పాల్గొని నివాళులర్పించిన సీఎం. సమగ్ర ప్రణాళికతో గిరిజనుల్లో పేదరికాన్ని నిర్మూలిస్తామని, గిరిజన చట్టాలను కాపాడతామని సీఎం చంద్రబాబు నాయుడు అన్నారు. గిరిజనులను ఆర్థికంగా ఆదుకునేందుకు ఎన్టీఆర్ అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేశారని, ఆయన స్ఫూర్తితో గిరిజనులకు రాజకీయ అవకాశాలు కల్పించి అండగా నిలిచామని తెలిపారు. బంజారాల ఆరాధ్య దైవం శ్రీ సంత్ సేవాలాల్ మహరాజ్ జయంతి సందర్భంగా ఉండవల్లిలోని తన నివాసంలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ముఖ్యమంత్రి నివాళులర్పించారు. తన బోధనలు, రచనలతో సమాజాన్ని చైతన్య పరిచిన సేవాలాల్ జయంతిని అధికారిక కార్యక్రమంగా నిర్వహిస్తున్నామని సీఎం చంద్రబాబు తెలిపారు. సంత్ సేవాలాల్ స్ఫూర్తిని భావితరాలకు అందిస్తాంనేడు పవిత్రమైన రోజు. శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ 288వ జయంతిని మనం ఘనంగా జరుపుకుంటున్నాం. 288 ఏళ్ల క్రితం పుట్టిన భారతీయ సామాజిక మత సంస్కర్త, బంజారాల ఆధ్యాత్మిక గురువు సేవాలాల్ తన బోధనలతో ఈ ప్రపంచానికి దశ దిశా నిర్దేశించారు. బంజారా గ్రామాల్లో ప్రజలు ఆయన్ను నిత్యం గుర్తుచేసుకుని పూజిస్తారు. మనది పుణ్యభూమి. ఎందరో మహానుభావులు ఈ తెలుగునేలపై పుట్టారు. 1739, ఫిబ్రవరి 15న వెనుకబడిన అనంతపురం జిల్లా గుత్తి మండలం రామ్ జీ నాయక్ తాండాలో భీమా నాయక్ , ధర్మణి మాత దంపతులకు సేవాలాల్ జన్మించారు. పేద కుటుంబంలో పుట్టిన వ్యక్తి ప్రజలను ఎంతలా ప్రభావితం చేస్తారు, వారు అవలంభించిన సిద్ధాంతాలు ప్రజల గుండెల్లో శాశ్వతంగా ఎలా నిలిచిపోతాయి అనే దానికి సేవాలాల్ నిదర్శనం. ఆ మహనీయుని స్ఫూర్తిని భావితరాలకు అందించాలనే ఉద్దేశంతోనే ఆయన జయంతిని రాష్ట్ర కార్యక్రమంగా నిర్వహిస్తున్నాం. ఆయన పుట్టిన గ్రామంలో ఘనంగా కార్యక్రమాలు నిర్వహించేందుకు రూ. 50 లక్షలు విడుదల చేయాల్సిందిగా ఆదేశించాము. అమ్మ భవానిని తన గురువు, మార్గదర్శకురాలిగా స్వీకరించి, అన్ని విద్యలు నేర్చుకుని ప్రజలకు ఎనలేని సేవలు అందించారు సేవాలాల్. 300 ఏళ్లకంటే ముందే మూఢ నమ్మకాలను రూపు మాపేందుకు ఎంతో కృషి చేశారు. సాక్షాత్తు అమ్మవారిని పూజించాలని ఫలితం ఆశించవద్దని బంజారాలకు చెప్పారు. హింస మహా పాపమని అహింసా మార్గానికి కట్టుబడి ఉండాలని సేవాలాల్ సిద్ధాంతాలు చెబుతున్నాయి. మహాత్ముని కంటే ముందే సేవాలాల్ అహింసా మార్గాన్ని బోధించారు. వాటిని గాంధీజీ సహా ఎందరో మహానుభావులు ఆచరించి దేశానికి విముక్తి కలిగించారు. బ్రిటీష్ వారు, అన్యమత పాలకులు బంజారాలను మతమార్పిడిపై ఒత్తిడి తెచ్చినా సేవాలాల్ తలవంచలేదు. ప్రజల కోసం అనేక ఉద్యోమాలు చేశారు. వీటిలో పేరీ ఫర్ ఒకటి. మత మార్పిడులు అరికట్టడం, ధర్మ ప్రచారం, ఆర్థిక సంస్కరణలు, క్షేత్ర ధర్మాన్ని రక్షించడం సేవాలాల్ సిద్ధాంతాలు. సేవాలాల్ ఒక్క ఏపీకే కాకుండా దేశమంతా తిరిగి విద్య, వైద్యంపై ప్రజలను చైతన్య పరిచారు. పేదలకు సేవ చేయడం, సామాన్యుడిగా జీవించడం నేర్పించారు. గిరిజన చట్టాలను కాపాడతాం సేవాలాల్ వంటి మహనీయుల స్ఫూర్తితో అందరి మనోభావాలు కాపాడుతూనే సమాజహితం కోసం పనిచేస్తున్నాము. ఎన్టీఆర్ పేదలకు ముఖ్యంగా గిరిజనులకు సేవ చేసి చూపించారు. ఆయన స్ఫూర్తితో కొండప్రాంతాల్లో ఉండే గిరిజనులతో పాటు, మైదానంలో ఉండే యానాదులు, బంజారాలు, చెంచులకు సంక్షేమం అందిస్తున్నాము. గిరిజన చట్టాలను కాపాడతాం. గిరిజన, మైదాన ప్రాంతాల్లో జీరో ప్రావర్టీ ప్రణాళిక పెట్టుకున్నాం. పేదలు ఎక్కువ ఉండే ప్రాంతాల్లో ప్రత్యేక కార్యక్రమాల ద్వారా సేవలు అందిస్తాము. ఉగాది నుంచి పీ4 కార్యక్రమానికి శ్రీకారం చుడతాం. ఆర్థికంగా అగ్రస్థానంలో ఉన్న 10 శాతం మంది... అట్టడుగున ఉన్న 20 శాతం మందికి చేయూతను ఇవ్వడం ద్వారా మంచి ఫలితాలు సాధించవచ్చు. పబ్లిక్-ప్రైవేట్-పీపుల్స్-పార్టనర్ షిప్ విధానం అమలు ద్వారా పేదరిక నిర్మూలనకు అడుగులు వేస్తాం. సంపద సృష్టించి పేదలకు అందిస్తాము. ప్రజలే మనకు ఆస్తి. దృఢ సంకల్పం, దూరదృష్టితో పనిచేసిన దైవ సమానుడైన సేవాలాల్ ఆశయాలను నెరవేర్చుతాం. వెల్తీ, హెల్తీ, హ్యాపీ మా నినాదం. ఈ మూడు సిద్ధాంతాల ఆధారంగా స్వర్ణాంధ్ర విజన్ 2047 రూపొందించాము. దాని కోసం 24 గంటలూ పనిచేస్తాం. సమాజంలో ప్రతి పేదవారికి అండగా పనిచేస్తాం. శ్రీ సేవాలాల్ ఆశయాలను చిత్తశుద్ధితో అమలుచేసి గిరిజనులను అన్నివిధాలా పైకి తీసుకొస్తాం. సమైక్యాంధ్రలో 500 జనాభా ఉన్న గిరిజన తండాల్లో అగ్రవర్ణాల వారే పెత్తనం చేసేవారు. దీంతో ఆ తాండాలను పంచాయతీలుగా మార్చాం. ఆర్థికంగా అండగా నిలిచాం. గిరిజనులను ఎమ్మెల్యేలు, మంత్రులను చేశాం. ఉమ్మడి రాష్ట్రంలో వరంగల్ కు చెందిన చందూలాల్ ను మొదటిసారిగా మంత్రిని చేశాం. బంజారాలు ఆర్థికంగా, రాజకీయంగా ఎదగాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నానని, అందుకు తగిన సహాయ, సహకారాలు అందిస్తామని సీఎం చంద్రబాబు తెలిపారు.

# తుళ్లూరులో క్యాన్సర్ ఆసుపత్రికి హీరో బాలకృష్ణ గ్రీన్ సిగ్నల్

**న్యూస్ 9 పల్నాడు జిల్లా ప్రతినిధి:-**అమరావతి రాజధాని పనుల్ని కూటమి ప్రభుత్వం తిరిగి ప్రారంభించేందుకు సిద్ధమవుతున్న వేళ తన వంతుగా సీఎం చంద్రబాబు కు మాట ఇచ్చేసారు. తెలుగుదేశంనేత బాలకృష్ణ, బసవతారకం ఇండో- అమెరికన్ క్యాన్సర్ ఆస్పత్రిని మరింత విస్తరిం చనున్నామని,ఆస్పత్రి ఛైర్మన్ నందమూరి బాలకృష్ణ తెలిపారు. శనివారం హైదరాబాద్‌లోని క్యాన్సర్ ఆస్పత్రిలో ఆంకాలజీ యూనిట్‌ను ప్రారంభించిన అనంతరం బాలకృష్ణ మాట్లాడారు. ఇవాళ పీడియాట్రిక్ వార్డు, పీడియాట్రిక్ ఐసీయూను ప్రారంభించడం సంతోషంగా ఉందన్నారు.క్యాన్సర్ బాధితులు మనోధైర్యంతో ఉంటే కచ్చితంగా కోలుకుంటారని పేర్కొన్నారు. విస్తరణలో భాగంగా ఆంధ్రప్రదేశ్‌లోని తుళ్లూరులో మరో 8 నెలల్లో ఆస్పత్రిని ప్రారంభిస్తామని బాలకృష్ణ తెలిపారు. పీడియాట్రిక్ వార్డు, ఐసీ యూను ప్రారంభించడం సంతోషంగా ఉందని బాలకృష్ణ ఆనందం వ్యక్తం చేశారు. క్యాన్సర్‌తో ఎంతో మంది బాధపడుతున్నారు. ఇప్పటివరకు 200 మంది చిన్నారులకు బోన్ మార్పిడి చేశామని, ఆర్థిక స్థోమతలేని వారికి వైద్యం అందించడమే మా బసవ







తారకం ఆస్పత్రి లక్ష్యమని, బాలకృష్ణ తెలిపారు.

# పల్నాడు జిల్లా పోలీస్ అధికారులతో నేర సమీక్షా సమావేశం నిర్వహించిన పల్నాడు జిల్లా ఎస్పీ కంచి శ్రీనివాస రావు ఐపిఎస్

**ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పెండింగ్ కేసులను హేతుబద్దంగా విశ్లేషించి తగ్గించాలని సూచించారు**





**న్యూస్ 9 పల్నాడు జిల్లా ప్రతినిధి:-**పోలీస్ స్టేషన్ లను ఆశ్రయించే బాధితులతో మర్యాదపూర్వకంగా వ్యవహరించి,సున్నితమైన భాషతో మాట్లాడాలని, వారితో మమేకమై సమస్యలను ఓపికగా విని, ఫలితంగా బాధితులకు న్యాయం జరుగుతుందనే నమ్మకం కలిగించాలని పోలీస్ అధికారులకు సూచించారు. మహిళలు, బాలికలు, చిన్నారుల పిర్యాదులు అందిన వెంటనే స్పందించి తగు చర్యలు తీసుకోవాలని, వారికి సంబంధించిన కేసుల విచారణ సమయంలో తప్పనిసరిగా మహిళా పోలీస్ అధికారి గాని, సిబ్బంది గాని ఉండేటట్లుగా చూసుకోవాలని సూచించారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక" కార్యక్రమం ద్వారా వచ్చే ఫిర్యాదులను నిర్దిష్ట సమయంలోగా చర్యలు చేపట్టి, పోర్టల్ లో డాక్యుమెంట్లను అప్లోడ్ చేయాలన్నారు.పోక్సో కేసులు, మహిళల పై జరిగే నేరాలు, రోడ్డు ప్రమాదాలు, ప్రాపర్టీ కేసులు, మిస్సింగ్ కేసులు మొదలైన కేసుల దర్యాప్తు త్వరితగతిన పూర్తి చేయాలని మరియు సదరు నేరాలు అరికట్టే విధంగా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పోలీస్ అధికారులకు ఆదేశాలు జారీ చేసారు. జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రత్యేక దృష్టి సారించి తగు చర్యలు తీసుకోవాలని, ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కలిగి ఉండే విధంగా అవగాహన సదస్సు ఏర్పాటు చేయాలని, వేగ నియంత్రకాలు ట్రాఫిక్ సూచనలను తెలిపే సైన్ బోర్డులను అవసరమైన చోట స్టాఫ్ బోర్డ్స్ ను ఆయా పోలీస్ స్టేషన్ పరిధిలో ఏర్పాటు చేయాలని సూచించారు.పాత నేరస్తుల కదలికలపై నిఘా ఉంచాలి. బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవించే వారి పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి. జిల్లాలోని ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవించే వారిపై ప్రతిరోజు రైడ్ లు నిర్వహించాలన్నారు.బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవించే వారిని పూర్తిస్థాయిలో కట్టడి చేస్తే నేరాలు కూడా తగ్గే అవకాశం ఉంటుందన్నారు. ఈ నేర సమీక్షా సమావేశంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక పిటిషన్లు, పోక్సో కేసులు, గ్రేవ్ కేసులు, ప్రాపర్టీ కేసులు, చీటింగ్ కేసులు, 174 Cr.PC కేసులు, మిస్సింగ్ కేసులు, , గంజాయి, నాటుసారా ల కట్టడికి తీసుకోవలసిన చర్యల గురించి సమీక్షించారు.అదేవిధంగా ఈ నెలలో 26 వ తేదీన పల్నాడు జిల్లా నందు జరగనున్న మహా శివరాత్రి సందర్భంగా ముఖ్యంగా కోటప్పకొండ, అమరావతి, సత్రసాల, దైద శివాలయాల వద్ద ఏర్పాటు చేసుకోవలసిన బందోబస్తుల గురించి మరియు ఎక్కడ ఎటువంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా తీసుకోవలసిన జాగ్రత్తల గురించి సమీక్షించడం జరిగింది.జిల్లా ఎస్పీ అధికారులతో మాట్లాడుతూ 112 ఎమర్జెన్సీ నెంబర్ల నుండి వచ్చు కాల్స్ కు అధిక ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. వాటి పట్ల నిర్లక్ష్యం వహించకుండా వెనువెంటనే స్పందించి సంఘటన స్థలానికి చేరుకుని సమస్యను పరిష్కరించాలన్నారు. కాల్ వచ్చిన సమయం మరియు సంఘటన స్థలానికి చేరుకున్న సమయాన్ని పరిగణలోకి తీసుకొని నిర్లక్ష్యంగా స్పందించిన వారిపై శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ గారు అధికారులను హెచ్చరించారు.రౌడీలు, సస్పెక్ట్ లు, పాత నేరస్తుల కదలికలపై నిఘా ఉంచాలన్నారు. వారి ప్రవర్తన ఎలా ఉంది, వారు కొత్త వ్యక్తులను ఎవరినైనా కలుస్తున్నారా, ఏదైనా నేరానికి పాల్పడే అవకాశం ఉంటుందా వంటి సమాచారాన్ని సేకరించుకోవాలన్నారు గంజాయి అక్రమ రవాణా, క్రయ విక్రయాల పై కఠినంగా వ్యవహరించాలన్నారు జిల్లాలో గాంజాను నిర్మూలించడానికి కొన్ని ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి వాటిని అరికట్టే దిశలో ఉన్నట్లు తెలిపారు. విచారణ దశలో వున్న కేసులను సాంకేతిక పరిజ్ఞాన్ని, వృత్తి నైపుణ్యాన్ని ఉపయోగించి వేగవంతంగా దర్యాప్తుచేసి సంబంధిత కోర్టులో ఛార్జ్ షీట్ వేయాలన్నారు. కోర్టులో ట్రైల్ సక్రమంగా జరిగే విధంగా సంబంధిత డిఎస్పీ, సిఐ, పోలీస్ స్టేషన్ ఎస్.హెచ్.ఓ లు స్వయంగా పర్యవేక్షించుకోవాలన్నారు.సాక్షులు సరైన రీతిలో నిర్భయంగా న్యాయమూర్తి ఎదుట సాక్ష్యం చెప్పేవిధంగా తర్ఫీదు ఇవ్వాలన్నారు. నిందితుడికి కోర్టు శిక్ష విధించినప్పుడే మనం బాధితులకు సరైన న్యాయం చేసినట్లు అవుతుందన్నారు.ఈ సమావేశంలోఎస్పీ తో పాటు అదనపు ఎస్పి అడ్మిన్ జె.వి.సంతోష్ ,నరసరావుపేట డిఎస్పి కె.నాగేశ్వరరావు, సత్తెనపల్లి డిఎస్పి ఎం.హనుమంతరావు, గురజాల డిఎస్పీ జగదీష్, నరసరావుపేట మహిళా పోలీస్ స్టేషన్ డిఎస్పి వెంకటరమణ ఎస్ బి – 1 సిఐ బి.సురేష్ బాబు ఎస్ బి– 2 సిఐ పి.శరత్ బాబు ఆర్ ఐ లు, సీఐలు, ఎస్సైలు పాల్గొన్నారు.

# పరిషత్ కార్యాలయము చుట్టు శుభ్రం చేసిన ఎంపిడిఓ గంటా శ్రీనివాస్ రెడ్డి



**న్యూస్ 9 పల్నాడు జిల్లా ప్రతినిధి:-**కారంపూడి మండల పరిషత్ కార్యాలయం, చుట్టూ ఉన్న పరిసరాలను, నెలలో మూడవ శనివారం స్వచ్ఛ్ ఆంధ్ర దివస్, స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర లో భాగంగా శనివారం ఆఫీసు పరిసరాలను శుభ్రం చేసిన ఎంపిడిఓ గంటా శ్రీనివాస్ రెడ్డి. ఈ కార్యక్రమంలో మండల తాసిల్దారు వేంకటేశ్వర్లు నాయక్,ఈవో పి ఆర్ డి కసిన్యా నాయక్, ఆర్ ఐ శ్రీనివాసరావు, స్వచ్ఛభారత్ మండల కోఆర్డినేటర్ కే సుబ్బారావు, తాసిల్దార్ కార్యాలయ సిబ్బంది, మండల పరిషత్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# శ్రీ సంతు సేవాలాల్ మహారాజ్ మహిమలు చూపిన మహానుభావుడు

**కేశంపేట మండలం దేవుని గుడి తండాలో శ్రీ సంతోష్ సేవాలాల్ జయంతి వేడుకలు**
**జయంతి వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్సీ నాగర్ కుంట నవీన్ రెడ్డి**



**(షాద్ నగర్ న్యూస్ 9) ఫిబ్రవరి 15:** బంజారాల ఆరాధ్య దైవం శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ మహిమాన్విత పురుషుడని, అనేకమైన మహిమలు చూపి ఆదర్శప్రాయుడయ్యాడని, ఉత్తమమైన బోధనల ద్వారా బంజారాల ఆరాధ్య దైవం అయ్యాడని ఎమ్మెల్సీ నాగర్ కుంట నవీన్ రెడ్డి అన్నారు. కేశంపేట మండలం దేవుని గుడి తండాలో శ్రీ సంతోష్ సేవాలాల్ మహారాజ్ 286వ జయంతిని పురస్కరించుకొని బంజారా లు సేవాలాల్ జయంతి వేడుకలు జరిపారు. శివ లాల్ మహారాజ్ జయంతి వేడుకలకు ముఖ్య అతిథిగా ఎమ్మెల్సీ నగర్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా గిరిజన నాయకులు సాదరంగా ఆహ్వానించగా సేవాలాల్ జయంతి సందర్భంగా జరిగిన ప్రత్యేక పూజల్లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ నగర్ కుంట నవీన్ రెడ్డి మాట్లాడుతూ శ్రీ సంతోష్ సేవాలాల్ మహారాజ్ యొక్క బోధనలు, ఆయన చూపిన ఆదర్శం, ఆయన చూపెట్టిన సన్మార్గం కేవలం బంజారా జాతికి మాత్రమే కాకుండా మానవమాత్రులందరూ పాటించాల్సినవేనని ఈ సందర్భంగా అన్నారు. ఈ కార్యక్రమంలో పాపిరెడ్డి గూడ మాజీ సర్పంచ్ తాంద్ర విష్ణువర్ధన్ రెడ్డి, పోమాల్ పల్లి మాజీ సర్పంచ్ భూపాల్ రెడ్డి, ఇప్పలపల్లి మాజీ సర్పంచ్ ఆంజనేయులు, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు శేఖర్ పంతులు, నాగిళ్ళ వెంకటేష్, దేవునిగుడి తండా వాసులు బద్రు నాయక్, శ్రీరామ్, కిషన్,వి శ్రీరామ్, హన్మంత్, బాలు నాయక్, లక్ష్మణ్, బుజ్జి, మోత్య, ఉమ్లా, శంకర్ నాయక్, రవి, శివా చారి తదితరులు పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా జరిగిన 100 సంవత్సరాల కు పైగా చరిత్ర కలిగిన ఫరూక్నగర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల వార్షికోత్సవం..

**హాజరైన పుర ప్రముఖులు, పూర్వ విద్యార్థులు, రాజకీయ నాయకులు, సంఘసంస్కర్తలు..**
**మెరిసిన దాతల దాతృత్వం**
**లక్ష రూపాయల విరాళం ప్రకటించినవిశ్వహిందూ పరిషత్ రాష్ట్ర నాయకులు, ప్రముఖ వ్యాపారవేత్త బండారి రమేష్..**
**51, వేల రూపాయల విరాళం ప్రకటించిన నాగిళ్ల భవాని ప్రసాద్..**
**డయాస్ పై షెడ్డు వేయిస్తానని హామీ ఇచ్చిన అబ్దుల్ రబ్బాని.**
**ఆర్వో వాటర్ ప్యూరిఫైయర్ ఇస్తానని మంచినీటి ట్యాంక్ కట్టిస్తానని హామీ ఇచ్చిన రసమల్ల గూడెం మాజీ సర్పంచ్ రంగయ్య..**
**టెన్త్ క్లాస్ లో స్కూల్ ఫస్ట్ వచ్చిన బాలికలలో ఒకరికి, బాలురలో ఒకరికి ఐదేసి వేలు బహుమతి ఇస్తానని హామీ ఇచ్చిన ప్రముఖ న్యాయవాది చెంది మహేందర్ రెడ్డి...**
**ముఖ్యఅతిథిగా హాజరైన మండల విద్యాధికారి మనోహర్**
**విశిష్ట అతిథిగా హాజరైన ప్రముఖ సామాజికవేత్త డాక్టర్ కొమ్ము వెంకన్న బాబు..**

**(షాద్ నగర్ న్యూస్ 9) ఫిబ్రవరి 15 :** 100 సంవత్సరాలకు పైగా చరిత్ర కలిగిన ఫరూక్నగర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల వార్షికోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమానికి పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పిఎస్ శైలజ అధ్యక్షత వహించగా, మండల విద్యాధికారి మనోహర్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. పాఠశాల పూర్వ విద్యార్థి, తెలంగాణ మలిదశ ఉద్యమంలో పాల్గొన్న సీనియర్ నేత నాగిళ్ల గోపాల్ గుప్త మాట్లాడుతూ.. ఏ కార్యక్రమం చేపట్టినా స్థానికులను కలుపుకొని చేసినట్లయితే పాఠశాలకు ఆర్థిక వనరులు చేకూరుతాయని అధ్యాపక బృందానికి సూచన ఇచ్చారు. కార్యక్రమంలో గౌరవ అతిథులుగా పాల్గొన్న విశ్వహిందూ పరిషత్ రాష్ట్ర నాయకులు బండారి రమేష్ మాట్లాడుతూ.. నేను చదువుకున్న ఈ పాఠశాల అభివృద్ధి కోసం నేను ఆర్థికంగా ఆదుకుంటానని హామీ ఇస్తూ.. ఒక లక్ష రూపాయల విరాళాన్ని ప్రకటించారు. అలాగే పూర్వ విద్యార్థులు...నాగిళ్ల భవాని ప్రసాద్ 51 వేలు, రాసుమల్ల గూడెం మాజీ సర్పంచ్ రంగయ్య విద్యార్థుల కోసం ఆర్వో వాటర్ ప్యూరిఫైయర్ ఇస్తానని హామీ ఇచ్చారు. ప్రముఖ న్యాయవాది చెంది మహేందర్ రెడ్డి టెన్త్ లో స్కూల్ ఫస్ట్ వచ్చినటువంటి బాలికలలో ఒకరికి బాలురలో ఒకరికి 5000 చొప్పున గిఫ్ట్ ఇస్తానని హామీ ఇచ్చారు. అబ్దుల్ రబ్బాని మాట్లాడుతూ.. స్టేజ్ పైన షెడ్డును నిర్మిస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో విశిష్ట అతిథిగా పాల్గొన్న సామాజికవేత్త డాక్టర్ కొమ్ము వెంకన్న బాబు మాట్లాడుతూ .. తాము చదువుకున్న పాఠశాల అభివృద్ధి కోసం ఇదోదికంగా విరాళాలు ప్రకటించడం హర్షనీయమని దాతలను కొనియాడారు. ఇలాంటి పెద్దలను.. విద్యార్థినీ, విద్యార్థులు ఆదర్శంగా తీసుకుని బాగా చదువుకొని ఉన్నత స్థాయికి ఎదగాలని, విద్యార్థులు విద్యతో పాటు ఉత్తమ క్రమశిక్షణ, సామాజిక బాధ్యత, దేశభక్తిని అలవర్చుకోవాలని, తల్లిదండ్రులు గురువుల పట్ల కృతజ్ఞతగా ఉండాలని వెంకన్న బాబు మాటలతో పాటలతో విద్యార్థులకు క్షుణ్ణంగా వివరించారు. ఇంకా ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ కొందూటి నరేందర్, ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ సాయి ప్రసాద్ రెడ్డి, పాఠశాల అధ్యాపక బృందం, పిల్లల తల్లిదండ్రులు, విద్యార్థినీ విద్యార్థులు, పుర ప్రముఖులు తదితరులు పాల్గొన్న వార్షికోత్సవ కార్యక్రమం కన్నుల పండుగగా జరిగింది. విద్యార్థినీ విద్యార్థులు ప్రదర్శించిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు సభికులను అలరించాయి. వివిధ క్రీడలలో, సాంస్కృతిక కార్యక్రమాలలో పాల్గొని, గెలుపొందిన విజేతలకు అతిధుల ద్వారా బహుమతి ప్రధానం చేయించారు. మహమ్మద్ ఇబ్రహీం విజేతలకు బహుమతులను స్పాన్సర్ చేశారు. కార్యక్రమానికి సౌండ్ సిస్టంను పూర్వ విద్యార్థి అయిన అశోక్ చక్రవర్తి ఏర్పాటు చేశారు. అత్యంత వైభవోపేతంగా జరిగిన ఫరూఖ్ నగర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల వార్షికోత్సవ కార్యక్రమానికి విచ్చేసిన అతిధులకు, ఆహ్వానితులకు ఫిజిక్స్ ఉపాధ్యాయుడు రాజశేఖర్ రెడ్డి వందన సమర్పణ గావించారు.



# మహావీర్ సద్గురు శ్రీ సేవాలాల్ మహారాజ్ 286వ,జయంతి సందర్భంగా....

**మిర్యాలగూడ స్థానిక శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి**
**నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం**
**తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల శామ్యూల్ పాల్గొనడం జరిగింది.**



**మిర్యాలగూడ 15 ఫిబ్రవరి,( న్యూస్ 9 ) :** నల్లగొండ జిల్లా మిర్యాలగూడ పట్టణంలోని ఎంపీడీవో కార్యాలయం నుంచి గిరిజనులతో నిర్వహించిన భారీ ర్యాలీలో మిర్యాలగూడ స్థానిక శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశంతో పాటుగా తుంగతుర్తి శాసనసభ్యులు మందుల శామ్యూల్ మరియు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ముఖ్య శ్రేణి నాయకులు భారీ ర్యాలీగా బంజారా భవన్ వరకు చేరుకొని మహా భోగ్ బండార్ కార్యక్రమంను ఘనంగా నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మిర్యాలగూడ నియోజకవర్గంలో మొట్ట మొదటిసారిగా పార్టీలకు అతీతంగా గిరిజన సోదరులు అందరూ కలసి ఘనంగా సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకలను నిర్వహించుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు.సేవాలాల్ మహారాజ్ ఆశీస్సులతో ప్రతీ ఒక్కరూ పాడి పంటలతో సుఖ సంతోషాలతో ఉండాలని అన్నారు. అనంతరం కార్యక్రమానికి విచ్చేసిన గిరిజన సోదరులకు అన్న ప్రసాద్ వితరణ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో గిరిజన నాయకులు,గిరిజన ఉద్యోగ సంఘాలు తదితరులు పాల్గొనడం జరిగింది.

# మిర్యాలగూడ బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో శ్రీ సంత్ సేవాలాల్ 286వ,జయంతి ఉత్సవాలు

**మాజీ శాసనసభ్యులు నల్లమోతు భాస్కర్ రావు ఆధ్వర్యములో ఘనంగా నిర్వహణ.**





**మిర్యాలగూడ 15 ఫిబ్రవరి,( న్యూస్ 9 ) :**నల్గొండ జిల్లా మిర్యాలగూడ పట్టణ బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మిర్యాలగూడ మాజీ శాసనసభ్యులు నల్లమోతు భాస్కర్ రావు ఆధ్వర్యములో శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ 286వ,జయంతి ఉత్సవాలను గిరిజనులతో కలిసి ఘనంగా నిర్వహించడ్డం జరిగింది.నియోజకవర్గ గిరిజన బిఆర్ఎస్ నేతలతో కలిసి మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్ రావు చిత్రపటానికి పూలువేసి నివాళులు అర్పించి,అనంతరం వారు మాట్లాడుతూ బంజారా జాతి సంస్కృతి,హక్కులు,అభ్యున్నతి కోసం తన జీవితాన్ని అంకితం చేసిన మహానీయుడని ఆయన చూపిన మార్గం,బోధనలు మనకు నూతన స్ఫూర్తిని అందించాలని అలాగే సమాజ అభివృద్ధికి,విద్య,ఆర్థిక స్వావలంబన కోసం నిరంతరం కృషి చేయాలని తెలియజేస్తూ ఆయన ఆశయాలు మనకు మార్గదర్శనం చేస్తున్నాయని ఈ సందర్భంగా గుర్తు చేశారు.అలాగే మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రభుత్వ హాయంలో సబ్బండ కులాల వర్గాలకు చెందిన ప్రజల అభివృద్ధి జరిగిందని అలాగే మన నియోజకవర్గము నడి బొడ్డున అత్యంత విలువైన స్థలములో ఒక కోటి రూపాయలతో సంత్ సేవాలాల్ మహారాజ్ కమ్యూనిటీ హాల్ నిర్మించామని ఈ సందర్భంగా గుర్తుచేశారు.ప్రస్తుత ప్రభుత్వం ఏర్పాటయ్యాక గిరిజనులకు చేసిందేమి లేదని విమర్శిస్తూ... కేసీఆర్ ఆనాడు ఎన్నికల మనిఫెస్టోలో పెట్టకపోయిన ఎవ్వరూ ఆడగకపోయినా అనేక తండాలను నూతన గ్రామ పంచాయతీలుగా చేసిన ఘనత ఆయనకే దక్కిందన్నారు.గతంలో "మా తండాలో– మా రాజ్యం" అనే పేరిట అనేక పోరాటాలు,ఉద్యమాలు మనం చూశామని... కానీ కేసీఆర్ గిరిజనుల 60 సంవత్సరాల కలను నిజం చేసి తండాలను మరియు గూడెం లను నూతన గ్రామపంచాయితీ లుగా ఏర్పాటు చేసి ప్రతి గ్రామ పంచాయతికి నూతన గ్రామ పంచాయతీ భవనంను నిర్మించారని ఈ సందర్భంగా గుర్తు చేశారు.ఇలాగే చెప్పుకుంటూ పోతే అనేక పథకాలు, సంక్షేమ కార్యక్రమాలు అమలు చేశారని ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారి నిర్దేశించి వివరించడం జరిగింది.అనంతరం గత టిఆర్ఎస్ ప్రభుత్వం తరపున ఏర్పాటు చేసిన శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి ఉత్సవ కార్యక్రమానికి గిరిజన నాయకుల తో కలిసి హాజరయ్యారు. కార్యక్రములో ఆయనతోపాటుగా బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు,ముఖ్య శ్రేణి నాయకులు,వివిధ గిరిజన సంఘాల నాయకులు, నియోజకవర్గంలోని పలు గ్రామాల నుండి వచ్చిన గిరిజనుల తోపాటుగా తదితరులు పాల్గొనడం జరిగింది.

# షాద్ నగర్ పురపాలక సంఘ కార్యాలయం - రంగారెడ్డి జిల్లా




**తేదీ :15.02.2025 (షాద్ నగర్ న్యూస్ 9) ఫిబ్రవరి 15 :**షాద్ నగర్ పట్టణ ప్రజలకు తెలియజేయునది ఏమనగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాది, రాజకీయ మరియు కులగణన సర్వే (సమగ్ర ఇంటింటి కుటుంబ) సర్వేలో పాల్గొనని వారికి తమ వివరాలు నమోదు చేసుకొనుటకు అవకాశం కల్పించినది. కావున సర్వేలో పాల్గొనని వారు పురపాలక సంఘ కార్యాలయము నందు ప్రజా పాలన సేవాకేంద్రంలో సర్వే ఫారం online https://seeepcsurvey.cgg.gov.in/w ఫారం పొందవచ్చును.అట్టి పారంలో వివరాలు పూరించిన తరువాత ప్రజాపాలన సేవాకేంద్రంలో తేది: 16.02.2025 నుండి 28.02.2025 వరకు సమర్పించగలరని తెలియజేయనైనది.

న్యూస్-9 సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

# వంశీకి ప్రాణహాని.. జైల్లో మెంటల్ టార్చర్ : భార్య పంకజశ్రీ షాకింగ్ కామెంట్స్



**విజయవాడ :**వైసీపీ మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీమో హన్ ఆరోగ్య పరిస్థితిపై ఆయన భార్య పంకజశ్రీ ఆందోళన వ్యక్తం చేశారు. విజ యవాడ జైల్లో రిమాండ్ ఖైదీగా ఉన్న వంశీని ములాఖత్ లో కలిసిన ఆమె అనంతరం పంకజశ్రీ మీడియాతో మాట్లా డారు. వంశీని మెంటల్ గా టార్చర్ చేస్తున్నారని, నిరాధార కేసులో అన్యా యంగా అరెస్టు చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. వైసీపీ అధినేత జగన్ తనకు ఫోన్ చేసి ధైర్యం చెప్పారని, త్వరలో జైలులో వంశీని కలుస్తానని చెప్పారని పంకజశ్రీ వెల్లడించారు.వంశీపై పోలీసులు తప్పుడు కేసును నమోదు చేశారని, ఆయనపై మోపిన అభియోగాలు అన్నీ అవాస్తవాలేనంటూ పంకజశ్రీ ఆవేదన వ్యక్తం చేశారు. విజయవాడ జైల్లో వంశీకి ప్రాణహాని ఉంది. ఆయనను అనేక రకాలుగా ఇబ్బందులకు గురిచేస్తున్నారు. వెన్ను నొప్పితో బాధపడుతున్న వంశీకి కనీసం బెడ్ కూడా ఇవ్వలేదు. మంచం ఇచ్చేలా జైలు అధికారులను ఆదేశించాలని కోర్టులో పిటిషన్ వేస్తామంటూ పంకజశ్రీ చెప్పారు. అనారోగ్యంతో బాధపడుతున్న తన భర్తకు జైలులో వైద్యం చేయించడం లేదని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు.వంశీకి వెన్నునొప్పితోపాటు శ్వాసకోస సమస్యలు ఉన్నాయి. నేలపై పడుకోవడం వల్ల మరింత ఇబ్బంది పడుతున్నారని ఆమె తెలిపారు.

జైలులో ఎవరినీ కలవకుండా చేస్తున్నారని, ఆయన ఉన్న బ్యారక్ లో 60 సీసీ కెమెరాలు పెట్టారని తెలిపారు. వంశీ ఆరోగ్యంపై డాక్టర్లు తప్పుడు నివేదికలు ఇస్తున్నారని ఆరోపించారు. ఈ వ్యవహారంపై కోర్టులో ఫిర్యాదు చేస్తామన్నారు. కాగా, వైసీపీ పార్టీ తరపున తమకు అన్ని సహాయ సహకారాలు అందుతున్నాయని పంకజశ్రీ తెలిపారు. పార్టీ నుంచి న్యాయ సహాయం అందిస్తామని అధినేత జగన్ తనకు చెప్పారన్నారు.

# మహారాష్ట్రలో జీబీఎస్ కలకలం... భారీగా పెరిగిన మృతులు, బాధితులు!



**మహారాష్ట్ర:**ప్రస్తుతం దేశంలో గులియన్ బారీ సిండ్రోమ్ (జీబీఎస్) పేరు ప్రముఖంగా వినిపిస్తున్న సంగతి తెలిసిందే. దీనికి సంబంధించిన తొలి కేసులు పూణెలో తొలిసారిగా వెలుగుచూసినట్లు కథనాలు రాగా ఇప్పుడు మహారాష్ట్రలో వీటి సంఖ్య వందలకు చేరిందని అంటున్నారు. ఈ సమయంలో తాజాగా మహారాష్ట్రలో దీని విజృంభణ వైరల్ గా మారిందని చెబుతున్నారు.అవును... మహారాష్ట్రలో గులియన్ బారీ సిండ్రోమ్ తీవ్ర కలలం రేపుతోంది! ఇందులో భాగంగా... ఈ వ్యాధి బారిన పడిన వారి సంఖ్య 207కు పెరిగిందని అంటున్నారు. అందుతున్న సమాచారం ప్రకారం.. మొత్తం రోగుల్లో 180 మందికి జీబీఎస్ నిర్ధారించబడగా.. మిగిలిన రోగులలో వ్యాధి లక్షణాలు ఉన్నాయని.. వారికి చికిత్స అందిస్తున్నారని తెలుస్తోంది.ఈ నేపథ్యంలోనే ఓ షాకింగ్ విషయం తెరపైకి వచ్చింది. ఇందులో భాగంగా.. ఈ వ్యాధి కారణంగా ఇప్పటివరకూ మొత్తం 9 మంది మరణించినట్లు చెబుతున్నారు. అయితే.. వారిలో నలుగురు పూర్తిగా జీబీఎస్ కారణంగానే మరణించినట్లు చెబుతుండగా.. మిగిలినవారు అనుమానిత జీబీఎస్ రోగులుగా మృత్యువాతపడ్డారని అంటున్నారు.వాస్తవానికి బుధవారం వరకూ ఈ జాబితాలో మొత్తం ఎనిమిది మరణాలు ఉండగా.. తొమ్మిదో మరణం ఫిబ్రవరి 13న కొల్హాపూర్ లో సంభవించిందని చెబుతున్నారు.కాగా... ఆంధ్రప్రదేశ్ లోనూ గులియన్ బ్యారీ సింద్రోమ్ (జీబీఎస్) కేసులు నమోదవుతుండటం తీవ్ర కలకలం రేపుతోన్న సంగతి తెలిసిందే. గుంటూరు జీజీహెచ్ లో ఏడుగురు బాధితులు ఈ సమస్యతో చేరగా.ఇద్దరు డిశ్చార్జ్ అయ్యారు. మిగి నవారు చికిత్స పొందుతున్నారు. ఈ క్రమంలో..

రాష్ట్ర వ్యప్తంగా ప్రస్తుతం 18 యాక్టివ్ కేస ఎలున్నట్లు వార్తలొస్తున్నాయి.ఇందులో భాగంగా... గుంటూరులో 5, విశాఖలో 6, కాకి నాడలో 4, విజయవాడ, అనంతపురం, విజయనగరంలో ఒక్కోటి చొప్పున యాక్టివ్ కేసులు ఉన్నట్లు చెబుతున్నారు!

# సునీతా విలియమ్స్ ఇంటర్వ్యూ... రిటన్ జర్నీపై క్లారిటీ!



**అమెరికా :**గత ఏడాది జూన్ 6న 8 రోజుల మిషన్ లో భాగంగా సునీత విలియమ్స్, బుచ్ విల్ మోర్.. బోయింగ్ స్టార్ లైనర్ క్యాప్సుల్ లో అంతరిక్ష కేంద్రానికి వెళ్లిన సంగతి తెలిసిందే. వాస్తవానికి వీరిద్దరూ అదే నెల 14న భూమికి తిరుగుపయనం కావాల్సి ఉంది. అయితే.. వ్యోమనౌకలో హీలియం లీకేజ్ కారణంగా టెక్నికల్ ప్రాబ్లమ్స్ ఎదురయ్యాయి.దీంతో 8 రోజుల మిషన్ కాస్తా 8 నెలలు దాటిన పరిస్థితి. దీంతో.. అప్పటి నుంచి వారు అక్కడే చిక్కుకుపోయిన పరిస్థితి. మూడోసారి రోదసిలోకి వెళ్లిన సునీతా విలియమ్స్ ఇలా అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రంలో నెలలు తరబడి చిక్కుకుపోవడంతో ఆమె ఆరోగ్యంపై రకరకాల కథనాలు తెరపైకి వచ్చాయి. ఈ నేపథ్యంలో ఆమె సీ.ఎన్.ఎన్. కు ఇంటర్వ్యూ ఇచ్చారు.వును... ఊహించని పరిస్థితుల్లో అంతరిక్ష కేంద్రంలో చిక్కుకుపోయిన భారత సంతతికి చెందిన నాసా వ్యోమగామి సునీతా విలియమ్స్, ఆమెతో పాటు అక్కడే ఉన్న బుచ్ విల్మోర్.. స్పేస్ నుంచి సీ.ఎన్.ఎన్.కు ఇచ్చిన ఇంటర్వ్యూలో కీలక విషయాలు వెల్లడించారు. ఇందులో భాగంగా.. వీరిద్దరూ త్వరలో భూమిపైకి చేరనున్నట్లు వెల్లడించారు.ఇందులో భాగంగా వీరి కోసం మార్చి 12న స్పేస్ ఎక్స్ కు చెందిన క్రూ-10 అంతరిక్ష నౌకను పంపనున్నారు. ఈ సమయంలో.. నౌకలో కొత్తగా ఐ.ఎస్.ఎస్.లోకి రానున్న వ్యోమగాములు వీరి బాధ్యతలు తీసుకోనున్నారు. తర్వాత మార్చి 19న ఆ నౌకలో తిరిగి భూమి మీదకు తామిద్దరమూ బయల్దేరతామని ఈ సందర్భంగా విల్మోర్ తెలిపారు.కాగా... అంతరిక్షంలో చిక్కుకుపోయిన వ్యోమగాములు సునీత, బుచ్ విల్ మోర్ లను తిరిగి తీసుకొచ్చేందుకు సహాయం చేయాలని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తనను కోరారని స్పేస్ ఎక్స్ అధినేత ఎలాన్ మస్క్ ఇటీవల పేర్కొన్న సంగతి తెలిసిందే. దీంతో... త్వరలో ట్రంప్ చెప్పిన ఆ పని పూర్తిచేస్తామని ఎలాన్ మస్క్ 'ఎక్స్' వేదికగా వెల్లడించారు.

# పెద్దగట్టు జాతర ప్రారంభం



**సూర్యాపేట జిల్లా:**యాదవుల ఆరాధ్య దైవంగా పిలుచుకునే.. రాష్ట్రంలోనే రెండో అతిపెద్ద జాతరగా పేరొందిన సూర్యాపేట జిల్లా దురాజ్ పల్లి లింగమంతుల స్వామి జాతరకు అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయి. పెద్దగట్టు జాతర ఈనెల 16 నుంచి 20వ తేదీ వరకు జరగనుంది. రెండేళ్లకు ఒకసారి జరిగే పెద్దగట్టు జాతరకు ఇప్పటికే సర్కార్ నిధులు విడుదల చేసింది. జాతర ఏర్పాట్ల కోసం రూ. 5 కోట్ల నిధులు మంజూరు చేసినట్లు పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఎక్స్ వేదికగా తెలిపారు. ఈమేరకు జిల్లా ప్రజల తరపున సీఎం రేవంత్ కు ఉత్తమ్ కుమార్ రెడ్డి కృతజ్ఞతలు తెలియజేశారు.60 ప్రత్యేక బస్సులు..పెద్దగట్టు లింగమంతుల స్వామి వారి జాతరకు భక్తుల సౌకర్యార్థం సూర్యాపేట డిపో నుండి 60 ప్రత్యేక బస్సులు నడుపనున్నట్లు టీజీఎస్ఆర్టీసీ నల్లగొండ రీజినల్ మేనేజర్ కె.జానిరెడ్డి ఓ ప్రకటనలో తెలిపారు. జాతరకు వివిధ రాష్ట్రాల నుంచి లక్షల సంఖ్యలో భక్తులు వస్తారన్నారు. భక్తులు, ప్రయాణికుల సౌకర్యార్థం ఈ జాతరకు సూర్యాపేట డిపో నుండి 60 ఏర్పాటు చేశామన్నారు.

# నా బిడ్డకు తండ్రి ఎలాన్ మస్క్ నెంబర్ 13?



**అమెరికా:**ఇంతకాలం కుబేరుడిగా ప్రపంచానికి పరిచయం అయిన ఎలాన్ మస్క్.. గత ఏడాది జరిగిన అమెరికా అధ్యక్ష ఎన్నికల అనంతరం తనలోని మరో కోణాన్ని ఆవిష్కరించారు.. ఇప్పుడు ట్రంప్ 2.0లో డొజ్ సారథిగా కీలక భూమిక పోషిస్తున్నారు. ఈ సమయంలో ఓ ఆసక్తికర విషయం తెరపైకి వచ్చింది. తన బిడ్డకు మస్క్ తండ్రి అని ఓ రచయిత్రి పోస్ట్ పెట్టారు.

అవును... ఎలాన్ మస్క్ కు సంబంధించి రచయిత్రి ఆష్లీ సెయింట్ క్లెయిర్ ఓ సంచలన పోస్ట్ పెట్టారు. ఇందులో భాగంగా తన బిడ్డకు తండ్రి ఎలాన్ మస్క్ అని సోషల్ మీడియా వేదికగా ఆమె వెల్లడించారు. తమ బిడ్డ గోప్యత, భద్రత దృష్ట్యా ఈ విషయాన్ని తాను ఇంతకుముందు బహిర్గతం చేయలేదని ఆమె తాజాగా పేర్కొన్నారు.ఈ సందర్భంగా స్పందించిన ఆమె.. తాను ఐదు నెలల క్రితం ఒక బిడ్డకు జన్మనిచ్చానని.. ఆ చిన్నారికి తండ్రి ఎలాన్ మస్క్ అని.. కొన్ని మీడియా సంస్థలు ఈ విషయాన్ని బయటపెట్టాలని ప్రయత్నించాయని.. అందుకే తానే ఈ విషయాన్ని వెల్లడిస్తున్నానని.. తమ సంతానం సురక్షిత వాతావరణంలో జీవించాలని తాను కోరుకుంటున్నానని ఆమె వెల్లడించారు.తమ బిడ్డ గోప్యత, భద్రత దృష్ట్యా ఇంతకముందు తాను ఈ విషయాన్ని బహిర్గతం చేయలేదని.. ఈ సందర్భంగా తమ గోప్యతకు ఎవరూ భంగం కలిగించొద్దని విజ్ఞప్తి చేస్తున్నట్లు ఆమె తన పోస్టులో కోరారు. అయితే... ఈ వ్యవహారంపై ఎలాన్ మస్క్ నుంచి ఇంకా ఎలాంటి స్పందనా రాలేదు!కాగా... ఎలాన్ మస్క్ కు ఇప్పటికే 12 మంది సంతానం అనే సంగతి తెలిసిందే. మస్క్ మొదటి భార్య జస్టిన్ కు జన్మించిన తొలిబిడ్డ అనారోగ్య కారణాలతో 10 వారాలకే మృతి చెందగా.. తర్వాత ఆ జంట ఐవీఎఫ్ విధానం ద్వారా ఐదుగురు పిల్లలకు జన్మనిచ్చింది. వీరిద్దరూ 2008లో విడిపోయారు.ఆ తర్వాత బ్రిటన్ నటి తాలులాహ్ రిలేను మస్క్ వివాహమాడారు. అయితే వారికి సంతానం లేదు! ఈ క్రమంలో.. కెనడియన్ గాయని గ్రిమ్స్ తో సంబంధం నడిపారు టెస్లా సీఈఓ! అయితే.. వారికి ముగ్గురు సంతానం కలిగారు. ఈ క్రమంలో... న్యూరాలింక్ లో పనిచేస్తోన్న ఎగ్జిక్యూటివ్ తోనూ మరో ముగ్గురు పిల్లలకు జన్మనిచ్చారు ఎలాన్ మస్క్!


# ఆప్ సర్కారు అక్రమాలపై వేట.. శీష్ మహల్ పై దర్యాప్తుతో షురూ



**ఢిల్లీ:**ఢిల్లీలో ఇంకా కొత్త ప్రభుత్వం ఏర్పడకముందే.. గత సర్కారు నిర్ణయాలపై దర్యాప్తు మొదలైంది. అది కూడా ఎన్నికల్లో ప్రధాన ప్రచార అంశంగా నిలిచిన అద్దాల మేడ (శీష్ మహల్) నుంచి షురూ అయింది.. కేజ్రీవాల్ సీఎంగా ఉన్న సమయంలో తీసుకున్న నిర్ణయాలను తిరగదోడడం ప్రారంభించారు. ఢిల్లీలో ఆప్ ప్రభుత్వం ఉన్న సమయంలో చేపట్టినదే శీష్ మహల్ పునరుద్ధరణ. ఈ క్రమంలో నిబంధనల ఉల్లంఘనలు జరిగాయనేది ప్రధాన ఆరోపణ. దీంతో విచారించి సమగ్ర నివేదిక తయారుచేయాలని కేంద్ర ప్రజాపనుల విభాగాన్ని కేంద్ర ప్రభుత్వం ఆదేశించింది.ఆప్ అధినేత కేజ్రీ సీఎంగా ఉన్న సమయంలో ఆయన అధికారిక నివాసమే శీష్ మహల్. కేంద్ర ప్రజాపనుల విభాగం (సీపీడబ్ల్యూడీ) వాస్తవ నివేదిక సమర్పించిన నేపథ్యంలో ఈ నెల 13నే విచారణకు కేంద్రం ఆదేశాలు జారీ చేసింది. 8 ఎకరాల విస్తీర్ణంలో 6 ఫ్లాగ్ స్టాఫ్ బంగ్లా పునరుద్ధరణలో ఆప్ ప్రభుత్వం నిబంధనలను ఉల్లంఘించింది అనే ఆరోపణల మీదవిచారించి సమగ్ర నివేదిక ఇవ్వాలని సీపీడబ్ల్యూడీకి కేంద్రం నిర్దేశించింది.సీఎం అధికారిక నివాసానికి చుట్టుపక్కల ఉన్న నాలుగు ప్రభుత్వ ఆస్తులను చట్టవిరుద్ధంగా విలీనం చేసి అత్యంత విలాసంగా శీష్ మహల్ ను విస్తరించారని ఢిల్లీ బీజేపీ చీఫ్ వీరేంద్ర సచ్ దేవా మూడు రోజుల కిందట ఆరోపించారు. ఆ ఆస్తుల విలీనాన్ని రద్దు చేయాలని కోరుతూ లెఫ్టినెంట్ గవర్నర్ వీకే సక్సేనాకు లేఖ కూడా రాశారు. తమ ప్రభుత్వ ఏర్పాటయ్యాక సీఎం శీష్ మహల్లో ఉండబోరని పేర్కొన్నారు.ఢిల్లీలోని 6 ఫ్లాగ్ స్టాఫ్ రోడ్ లో ఉన్న ప్రభుత్వ బంగ్లాను కేజ్రీ సీఎంగా ఉన్న సమయంలో అధికారిక నివాసంగా వినియోగించారు. అతి సాధారణ సీఎం అని చెప్పుకొనే కేజ్రీని ఉద్దేశించి ఎద్దేవా చేస్తూ దీనిని 'శీష్ మహల్ (అద్దాల మేడ)'గా బీజేపీ ఎత్తిపొడిచింది. ప్రజా ధనాన్ని దుర్వినియోగం చేసి సెవెన్ స్టార్ రిసార్ట్ గా మార్చుకున్నారని ఆరోపించింది.

10 ఏళ్ల పాలనలో 4 కోట్ల మందికి ఇళ్లు కట్టించిన తాను.. అద్దాల మేడ కట్టుకోలేదంటూ ప్రధాని మోదీ కూడా ఎన్నికల ప్రచారంలో దుయ్యబట్టారు.

# ఏకలవ్యుడి పేరు చెప్పి విద్యార్థిని వద్ద టీచర్ తప్పుడు ప్రతిపాదన!



**బీహార్ :**మహాభారతంలోని ఏకలవ్యుడి కథ గురించి దాదాపు అందరికీ తెలిసిందే! అక్కడ విలుకాడైన ఏకలవ్యుడు గురువు ద్రోణాచార్యుడిని సంతోషపెట్టడానికి తన బొటనవేలును త్యాగం చేశాడు. సరిగ్గా ఇదే ఉదాహరణ గుర్తు చేస్తూ, ఏకలవ్యుడి ప్రేరణతో ఓ విద్యార్థినిని తనకు గర్ల్ ఫ్రెండ్ గా ఉండమంటూ ప్రపోజ్ చేశాడు ఓ ఉపాధ్యాయుడు.అవును... వాలంటైన్స్ డే రోజున ఓ దారుణమైన విషయం తెరపైకి వచ్చింది. ఇందులో భాగంగా... హైస్కూల్ లోని ఓ ఉపాధ్యాయుడు మహాభారతంలోని ఏకలవ్యుడిని ప్రేరణగా చూపిస్తూ ఒక విద్యార్థిని తన స్నేహితురాలు కావాలని కోరినట్లు ఆరోపణలు వచ్చాయి. దీంతో.. ఈ వ్యవహారం తీవ్ర చర్చనీయాంశం అయ్యింది.. చర్యలకు డిమాండ్ చేస్తోంది!వివరాల్లోకి వెళ్తే... బీహార్ లోని కిషన్ గంజ్ జిల్లాలోని కిసాన్ హైస్కూల్ లో వికాస్ కుమార్ అనే ఉపాధ్యాయుడు వాలంటైన్స్ డే రోజు 12వ తరగతి చదువుతున్న విద్యార్థినికి.. ఏకలవ్యుడిని ఉదహరిస్తూ తనకు స్నేహితురాలిగా ఉండాలని కోరాడని చెబుతున్నారు. ఇతడు గతంలోనూ పలుమార్లు ఆమెకు ఫోన్ చేసి వేధించినట్లు చెబుతున్నారు.ఇదే సమయంలో.. సిలిగురికి వెళ్లాలని కూడా ఆమెకు పలుమార్లు ప్రతిపాదించాడని తెలుస్తోంది. ఈ సమయంలో.. ఆ విద్యార్థిని ఫిర్యాదు చేసినప్పటికీ ఎలాంటి పోలీస్ కేసు నమోదు కాలేదని చెబుతున్నారు. మరోపక్క ఈ విషయాన్ని విద్యాశాఖకు అప్పగించగా.. వారు వికాస్ నుంచి వివరణ మాత్రమే కోరారని అంటున్నారు.మరోపక్క... వికాస్ కుమార్ గతంలో ఓ మహిళా సహోద్యోగి పట్ల ఇలాంటి ప్రవర్తన చూపించాడని.. ఆ తర్వాత ఆమెనే వివాహం చేసుకున్నాడని చెబుతున్నారు. అతడు ఇప్పటికీ ఓ ప్రైవేటు స్కూల్ లో మెట్రిక్యులేషన్ పరీక్షకు ఇన్విజిలేటర్ గా పని చేస్తున్నాడని అంటున్నారు. ఇతడిపై చర్యలు తీసుకోవాలని గ్రామస్థులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.ఈ నేపథ్యంలో ఈ వ్యవహారం గురించి అడిగినప్పుడు...

దీన్ని తీవ్రంగా పరిగణి స్తు న్నట్లు జిల్లా మెజిస్ట్రేట్ చెప్పారని చెబుతున్నారు. విచారణ అనం తరం తగిన చర్యలు తీసుకుంటామని ఆయన అన్నారని అం టున్నారు. మరోపక్క.. అతడిపై చర్యలు ఇంకా తీసుకోకపో వడంతో గ్రామస్థులు స్కూలు ముందు ధర్నాకు దిగారని తెలుస్తోంది.

# వంశీనే కాదు.. మరో నలుగురు త్వరలో అరెస్టు

## : బుద్దా వెంకన్న సంచలన కామెంట్స్



**విజయవాడ :**టీడీపీ నేత, మాజీ ఎమ్మెల్సీ బుద్దా వెంకన్న సంచలన కామెంట్స్ చేశారు. వైసీపీ మాజీ ఎమ్మెల్యే వల్లభనేని అరెస్టు నేపథ్యంలో మరికొందరిని అరెస్టు చేస్తామని ప్రకటించారు. గత ప్రభుత్వంలో రెచ్చిపోయిన నేతలు అందరినీ అరెస్టు చేస్తామని బుద్దా వెల్లడించారు. వంశీ అరెస్టు నెక్స్ట్ ఎవరు అన్న? ప్రశ్నలు ఉదయిస్తున్న సమయంలో బుద్దా కామెంట్స్ పొలిటికల్ గా హీట్ పెంచుతున్నాయి.

ప్రతిపక్ష వైసీపీలో కీలక నేతలను టార్గెట్ చేసినట్లు టీడీపీ ప్రకటనలు ఉంటున్నాయి. ముఖ్యంగా గత ప్రభుత్వంలో నోటి దురుసుతో ఎన్నో విమర్శలు ఎదుర్కొన్న మాజీ ఎమ్మెల్యే వంశీ అనూహ్యంగా అరెస్టు అయ్యారు. గన్నవరం టీడీపీ కార్యాలయంపై దాడి కేసులో ఆయనపై ఆరోపణలు ఉండగా, ఆ కేసులో బాధితుడిని కిడ్నాప్ చేశారని అభియోగాలతో తాజాగా కేసు నమోదు చేసి వంశీని అరెస్టు చేసిన విషయం తెలిసిందే. దీంతో వంశీ తర్వాత ఎవరు? అన్న ప్రశ్న తలెత్తింది. గత ఏడాది జూన్ లో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక వరుస అరెస్టులు జరుగుతున్నాయి. అంతకుముందు ఐదేళ్లలో నమోదైన కేసులపై తాజాగా చర్యలు తీసుకుంటోంది.

వివిధ కేసులను ఎదుర్కొంటున్న నేతల్లో చాలా మందిపై అరెస్టు కత్తి వేలాడుతున్నట్లు ప్రచారం జరుగుతోంది. ఇప్పటికే మాజీ ఎంపీ నందిగాం సురేశ్, మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీ అరెస్టు అవ్వగా, మాజీ మంత్రి కొడాలి నాని, పేర్ని నాని వంటి వారిపై కేసులు నమోదయ్యాయి. అదేవిధంగా రాయలసీమకు చెందిన సీనియర్ నేత పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, ఆయన తనయుడు, ఎంపీ మిథున్ రెడ్డితో పాటు టీటీడీ లడ్డు తయారీలో కల్తీ నెయ్యి వాడారనే ఆరోపణలపై ఒకరిద్దరు వైసీపీ నేతలను అరెస్టు చేసే అవకాశాలు ఉన్నాయని ప్రచారం జరుగుతోంది. ఇలాంటి పరిస్థితుల్లో బుద్దా వెంకన్న చేసిన కామెంట్స్ హాట్ టాపిక్ అవుతున్నాయి.

వంశీనే కాదు కొడాలి నాని, పేర్ని నాని, వెలంపల్లి శ్రీనివాసరావు, అంబటి రాంబాబు సైతం అరెస్టు చేస్తామంటూ బుద్దా వెంకన్న వెల్లడించారు. కొడాలిపై నమోదైన కేసుల్లో ముందస్తు బెయిల్ మంజూరైంది. పేర్ని నాని కూడా బియ్యం అక్రమ తరలింపు కేసులో ముందస్తు బెయిల్ కి దరఖాస్తు చేసుకున్నారు. ఇక ప్రస్తుతానికి వెలంపల్లి, అంబటిపై ఎలాంటి తీవ్రమైన కేసులు లేవు. ఇప్పుడు బుద్దా వెంకన్న కామెంట్స్ తో వారిపైనా ఏదైనా కేసు నమోదు చేస్తారా? అనేది చర్చనీయాంశమవుతోంది.

# దశాబ్దం క్రితం బాబు చెప్పిన మాట తాజాగా షా నోట!

**ఢిల్లీ :**కొన్నిసార్లు కొందరు రాజకీయ పార్టీల అధినేతల నోటి నుంచి మాటలు విన్నప్పుడు కాస్తంత కొత్తగా ఉంటాయి. కొందరు కామెడీ చేసుకుంటారు. మరికొందరు ఈ మాటలేంది మహాప్రభూ అనుకుంటారు. ఇంకొందరు మాత్రం.. సదరు రాజకీయ అధినేత నోటి నుంచి వచ్చిన మాటల్ని తొందరపడి కామెంట్ చేయొద్దని.. ఆచితూచి అన్నట్లుగా వ్యవహరించాలన్న మాటను చెబుతుంటారు. ఈ కోవలోకే వస్తారు ఏపీ ముఖ్యమంత్రి.. టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడు. ఆయన నోటి నుంచి వచ్చే కొన్ని మాటల్ని చాలామంది కామెడీ చేస్తుంటారు. కాలక్రమంలోఆయన చెప్పిన మాటలు వాస్తవాలుగా మారుతుంటాయి. దశాబ్దం క్రితం.. మరికాస్త వివరంగా చెప్పలంటే దాదాపు పదకొండేళ్ల క్రితం ఏపీకి ముఖ్యమంత్రిగా వ్యవహరించిన చంద్రబాబు.. ఒలింపిక్స్ కలను చెబుతూ ఉండేవారు.భారత లో ఒలింపిక్స్ పోటీలు జరుగుతాయని.. వాటికి ఏపీ కూడా వేదికగా మారుతుందన్న మాటలు చెప్పినప్పుడు.. ఆయన మాటల్ని కామెడీ కామెడీ చేసుకున్న పరిస్థితి. కట్ చేస్తే.. ఇటీవల కాలంలో ఒలింపిక్స్ పోటీల నిర్వహణకు భారత్ రేసులోకి రావటమే కాదు.. తన ఆసక్తిని ఇప్పటికే అంతర్జాతీయ ఒలింపిక్స్ సంఘానికి లేఖ రూపంలో తెలియజేయటమే కాదు.. దానికి తగ్గట్లు తెర వెనుక



ప్రయత్నాలను షురూ చేసినట్లుగా చెబుతున్నారు.ఈ వాదనకు బలం చేకూరేలా కేంద్ర హోం మంత్రి అమిత్ షా నోటి నుంచి ఒలింపిక్స్ కు భారత్ సిద్ధంగా ఉందని.. 2036 పోటీల్ని నిర్వహించాలన్న ఆసక్తిని వ్యక్తం చేయటం ఆసక్తికరంగా మారింది. శుక్రవారం 38వ జాతీయ క్రీడల ముగింపు కార్యక్రమంలో పాల్గొన్న ఆయన.. క్రీడల్లో భారత్ కు ఉజ్వల భవిష్యత్తు ఉందని.. 2036 ఒలింపిక్స్ కు అతిథ్యం ఇవ్వటానికి సిద్ధంగా ఉన్నట్లు ప్రకటించారు.2014లో ప్రధానిగా నరేందర మోడీ బాద్యతలు స్వీకరించినప్పుడు క్రీడల బడ్జెట్ రూ.800 కోట్లు కాగా.. ఇప్పుడు రూ.3800 కోట్లకు చేరుకునన విషయాన్ని వెల్లడించారు. ఇక.. ఈ విశ్వక్రీడల్ని 2036లో భారత్ లో నిర్వహించాలని భావిస్తున్న కేంద్రం.. అందుకు వేదికగా అహ్మదాబాద్ లో చేపట్టాలన్న ఆలోచనలో ఉనన్నట్లు చెబుతున్నారు. ముఖ్యవేదిక అహ్మదాబాద్ గా ఉన్నప్పటికి.. దేశంలోని వివిధ రాష్ట్రాల్లోనూ ఈ పోటీల్ని నిర్వహిస్తారని చెబుతున్నారు. అయితే.. ఒలింపిక్స్ క్రీడా గ్రామంగా మాత్రం అహ్మదాబాద్ మారనున్నట్లుగా చెబుతున్నారు.ఒలింపిక్స్ నిర్వహణకు సమగ్ర ప్రణాళికను త్వరలోనే ఐసీసీకి సమర్పిస్తారని తెలుస్తోంది. 2028 ఒలింపిక్స్ ను లాస్ ఏంజిలెస్.. ఆ తర్వాత 2032 ఒలింపిక్స్ కు బ్రిస్బేన్ అతిథ్యమివ్వనున్న విషయం తెలిసిందే. 2036లో నిర్వహి ంచాల్సిన ఒలింపిక్ పోటీల నిర్వహణకు పలు దేశాలు పోటీలో ఉన్నాయి. భారత్ తో పాటు దక్షిణ కొరియా.. మెక్సికో.. ఇండోనేషియా.. తుర్కియే.. పోలెండ్.. ఈజిప్ట్ దేశాలు పోటీ పడుతున్నాయి. ఇందులో భారత్ విజేతగా నిలిచేందుకు చేస్తున్న ప్రయత్నాలు ఎంతవరకు సఫలమవు తాయన్నది తేలేందుకు మరికొంత కాలంలో తేలనుంది. ఏమైనా.. దశాబ్దం క్రితం చంద్రబాబు నోట పలికిన స్వప్నం.. ఈ రోజున వాస్తవరూపం దాల్చేందుకు వీలుగా గట్టిగా ప్రయత్నాలు జరగటం ఆసక్తికరంగా చెప్పాలి. అందుకేనేమో.. చంద్రబాబును తిట్టేవారు సైతం ఆయన్ను విజనరీగా ఒప్పుకునే విషయంలో సానుకూలంగా స్పందిస్తుంటారు.

# చింతమనేని స్పీడ్ తగ్గించు.. చంద్రబాబు అసహనం



**ఏలూరు :**దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ పై ముఖ్యమంత్రి చంద్రబాబు ఆగ్రహం వ్యక్తం చేశారు. అధికారంలో ఉన్నామనే విషయాన్ని మరచిపోవద్దని మంద లించారు. సహనంతో వ్యవహరించాలని హితబోధ చేశారు. ఇటీవల ఓ వివాహ వేడుకలో చింతమనేని కారుకు అడ్డంగా వైసీపీ మాజీ ఎమ్మెల్యే అబ్బయ్య చౌదరి కారు పెట్టడం.. అది తట్టుకోలేక చింతమనేని సహనం కోల్పోయి అబ్బయ్య చౌదరి కారు డ్రైవర్ పై దుర్భాషలాడిన వీడియో వైరల్ అయిన విషయం తెలిసిందే.. దీనిపై వివరణ ఇచ్చేందుకు మంగళగిరి పార్టీ కార్యాలయంలో ముఖ్యమంత్రి చంద్రబాబును ఎమ్మెల్యే చింతమనేని కలిశారు. దెందులూరులో జరిగిన సంఘటనపై ముఖ్యమంత్రికి వివరణ ఇచ్చేందుకు ప్రయత్నించగా, సీఎం చంద్రబాబు ఒకింత అసహనం వ్యక్తం చేశారని ప్రచారం జరుగుతోంది. నిరసన వ్యక్తం చేయడానికి అనేక మార్గాలు ఉన్నాయని.. అలా దుర్భా షలాడటం మంచి పద్ధతి కాదని చంద్రబాబు వ్యాఖ్యానించారు. సహనంతో వ్యవహరించాలని సూచించారు. మీలాంటి వ్యక్తులు ఇలా మాట్లాడితే ఎలా అంటూ అక్షింతలు వేశారు. భవిష్యత్తులో ఇలాంటివి జరగకుండా చూసుకోవాలని హెచ్చరించారు. దూ కుడు రాజకీయానికి చిరునామాగా చింతమనేనిని చెబుతు ంటారు. దెందులూరు నుంచి మూడు సార్లు ఎమ్మెల్యేగా గెలిచిన ఆయన టీడీపీలో ఫైర్ బ్రాండ్. ఆయన నోటి దురుసు వల్ల రాజకీయంగా హైలెట్ అవుతున్నా.. అంతకు మించి విమర్శలు మూటగట్టుకుంటున్నారు. ఎన్నికల సమయంలోనూ మిత్రపక్షాలతో దురుసుగా ప్రవర్తించారని ఆరోపణలు ఉన్నాయి. ఇక తాజా వివాదంలో ఆయన కారుకు మాజీ ఎమ్మెల్యే కారు అడ్డుగా పెట్టారని ఆగ్రహంతో అబ్బయ్య చౌదరి డ్రైవర్ పై చిందులు తొక్కారు. చింతమనేని దుర్భాషలాడటాన్ని చిత్రీకరించిన వైసీపీ నేతలు.. ఆ వీడియోను వైరల్ చేశారు. చింతమనేనిపై చర్యలు తీసుకోరా? అంటూ సోషల్ మీడియాలో నిలదీశారు. మాజీ సీఎం జగన్ కూడా ఈ సంఘటనను ఖండిస్తూ ట్వీట్ చేశారు. అయితే ఈ సంఘ టనలో తన తప్పు ఏం లేదని.. తనను కావాలనే రెచ్చగొట్టారని ఆరోపిస్తూ చింత మనేని తాజాగా ఓ వీడియో విడుదల చేశారు. తన కారుకు ఉన్న సీసీ టీవీ కెమెరా పుటేజ్ ను ప్రశ్నించారు.

# ఒక్క నిమ్మకాయ రూ.5.9లక్షలు.. ఎందుకంత విలువ అంటే?

**తమిళనాడు:**ఒక నిమ్మకాయ రేటు ఎంత ఉంటుంది? రూ.5 కాదంటే రూ.10. కానీ.. తమిళనాడులో ఒక నిమ్మకాయను సొంతం చేసుకోవటానికి పోటాపోటీ పడటమే కాదు చివరకు రూ.5.9లక్షల భారీ మొత్తాన్ని వెచ్చించి మరీ సొంతం చేసుకున్నారు. ఇంతకూ సదరు నిమ్మకాయ స్పెషాలిటీ ఏమిటి? దాని కోసం అంతలా పోటీ ఎందుకు పడ్డారు? లాంటి వివరాల్లోకి వెళితే.. ఆసక్తికర అంశాలు వెలుగు చూస్తాయి.తమిళనాడులోని పుదుకోట్టై జిల్లా తిరువరంగుళం వల్లనాట్టు చెట్టియార్ వర్గానికి ఒక ప్రత్యేకమైన సెంటిమెంట్ ఉంది. ఆ వర్గీయులు "తైపూస" ఉత్సవాల్ని ఘనంగా నిర్వహించుకుంటూ ఉంటారు. ఈ ఉత్సవాలు ముగిసిన తర్వాతి నుంచి మూడు రోజులపాటు పళనిలో బస చేయటం.. పలు కార్యక్రమాల్లో పాల్గొనటం ఆనవాయితీగా వస్తోంది. ఈ ఉత్సవం కోసం తమిళనాడు వ్యాప్తంగా ఉన్న చెట్టియార్ లలోని కొన్ని వర్గాల వారు పెద్ద ఎత్తున వచ్చి పాల్గొంటారు.ఈ ఏడాది 300 మందికి పైగా చెట్టియార్ వర్గీయులు పళనికి వెళ్లి తైపూసం ఉత్సవాన్ని ఘనంగా నిర్వమించారు. ఉదయం.. మధ్యాహ్నం.. రాత్రి అన్నదానం చేసే సమయంలో స్వామి దర్శన వేళలో ఒక్కో నిమ్మకాయను పెట్టి పూజలు చేస్తారు. ఆ నిమ్మకాయల్ని గురువారం పెరియనాయకి అంబాల్ ఆలయం వద్ద వేలం వేశారు. ఇక్కడో నిబంధన ఉంది. ఈ వేలంలో కేవలం చెట్టియార్ వర్గీయులు మాత్రమే పాల్గొనేందుకు అనుమతిస్తారు. అన్నదానం వేళలో పూజలో ఉంచిన ఒక్కో నిమ్మకాయ కనిష్ఠంగా రూ.16వేలు.. గరిష్ఠంగా రూ.40వేల వరకు పలికాయి.ఇక.. తైపైసం రోజున పళని మురుగన్ వద్ద పూజలో ఉంచిన అభిషేక నిమ్మకాయను సొంతం చేసుకోవటానికి పోటీ పడ్డారు. వారిలో ఒకరు పూజలో ఉంచిన నిమ్మకాయను రూ.5.9 లక్షలు వరకు పాడి సొంతం చేసుకున్నారు. దేవుడి వద్ద ఉంచిన



సదరు నిమ్మకాయ పవర్ ఫుల్ అని.. దానిని సొంతం చేసుకున్న వారికి శుభాలు చేకూరుతాయన్న సెంటిమెంట్ ఉంది. అందుకే.. అంత భారీ మొత్తానికి వేలంలో వెచ్చించి సొంతం చేసుకున్నారు. మంత్రాలకు చింతకాయలు రాలవన్న సామెత నిజమే..కానీ నమ్మకాలకు మాత్రం లక్షలాది రూపాయిలు పలుకుతాయని మాత్రం చెప్పక తప్పదు.

# ఏపీలో జీబీఎస్ కలకలం మంత్రి కీలక సూచనలు!



**గుంటూరు :**ఆంధ్రప్రదేశ్ లో గులియన్ బ్యారీ సిండ్రోమ్ (జీబీఎస్) కేసులు నమోదవుతుండటం తీవ్ర కలకలం రేపుతోంది. ఈ సమయంలో.. ప్రభుత్వ అప్రమత్తమైంది. ఇటీవల ఈ వ్యాధి కారణంగా శ్రీకాకుళం జిల్లాలో యువంత్ (10) అనే బాలుడు మృతి చెందినట్లు చెబుతున్నారు. మరోపక్క.. గుంటూరు జీజీహెచ్ లో ఏడుగురు బాధితులు ఈ సమస్యతో చేరగా.. ఇద్దరు డిశ్చార్జ్ అయ్యారు.మిగిలినవారిలో గుంటూరు జిల్లాకు చెందిన కమలమ్మ (40) వెంటిలేటర్ పై ఉండగా.. ఆశీర్వాదం (50), షేక్ గౌర్జాన్ (50), డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాకు చెందిన నాగవేణి (20), పల్నాడు జిల్లా నరసరావుపేటకు చెందిన రమీజాన్ (44) లకు న్యూరాలజీ, జనరల్ మెడిసిన్ విభాగంలో చికిత్స అందిస్తున్నట్లు చెబుతున్నారు.ఇలా గుంటూరులో ఏడుగురు ఈ వ్యాధి బారిన పడటంతో రాష్ట్ర వైద్య ఆరోగ్య సాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి కృష్ణబాబు స్వయంగా జీజీహెచ్ కు వచ్చి పరిస్థితిని ఆరా తీశారు. మొత్తంగా... రాష్ట్ర వ్యాప్తంగా... గుంటూరులో 5, విశాఖలో 6, కాకినాడలో 4, విజయవాడ, అనంతపురం, విజయనగరంలో ఒక్కోటి చొప్పున యాక్టివ్ కేసులు ఉన్నట్లు చెబుతున్నారు!ఈ సందర్భంగా స్పందించిన రాష్ట్ర వైద్యారోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్... జీబీఎస్ బాధితులు ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని తెలిపారు. వీటికి సంబంధించిన ఇంజెక్షన్లు తీసుకోకుండానే 80 శాతం మంది రికవరీ అయ్యారని వెల్లడించారు. ఇదే సమయంలో.. వీటికి సంబంధించి రాష్ట్రవ్యాప్తంగా 8వేల వ్యాక్సిన్లను అందుబాటులో ఉంచినట్లు అధికారులు తెలిపారు. జీబీ ఎస్ లక్షణాలు!:ప్రధానంగా కాలి నరాలు ప్రభావితమై కాళ్లు చచ్చుబడిపోయినట్లు అనిపిస్తుందని.. క్రమంగా వీపు భాగం, మెడకండరాలు, చేతులు పూర్తిగా అచేతనమవుతుందని చెబు తున్నారు. ఈ సందర్భంగా.. గొంతు కండరాలు అచే తనమైతే రోగి మాట్లాడటం, ఆహారం మింగడం కష్టమవుతుందని.. ము ఖంలో కండరాలు అచేతనమైతే చెబుతున్నారు.

# భారత్ కు రాణా అప్పగించబడితే కసబ్ ని గుర్తు చేసిన ఫడ్నవీస్!



**ముంబై :**అమెరికా పర్యటనలో భాగంగా ప్రెసిడెంట్ డొనాల్డ్ ట్రంప్ తో భారత ప్రధాని మోడీ భేటీ అయిన వేళ ఓ ఆసక్తికర పరిణామం చోటు చేసుకున్న సంగతి తెలిసిందే. ఇందులో భాగంగా... 2008 నాటి ముంబై ఉగ్రదాడి కేసు నిందితుడు తహవ్వూర్ రాణాను భారత్ కు వెంటనే అప్పగించాలని తన కార్యవర్గం పచ్చ జెండా ఊపిందని డొనాల్డ్ ట్రంప్ స్పష్టం చేశారు.దీంతో... ప్రస్తుతం లాస్ ఏంజెల్స్ లోని మెట్రోపాలిటన్ నిర్బంధ కేంద్రంలో ఉన్న పాకిస్థాన్ సంతతికి చెందిన కెనడా జాతీయుడైన రాణా భారత ప్రభుత్వానికి అప్పగించబడటం త్వరలో జరగనుంది. ఈ నేపథ్యంలో పాకిస్థాన్ కు చెందిన ఓ కీలక విషయం తెరపైకి వచ్చే అవకాశం ఉందని నిపుణులు పేర్కొంటున్నారు. ఇదే సమయంలో ముంబై సీఎం ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు.అవును... ముంబై ఉగ్రదాడి కేసులో నిందితుడు తహవ్వూర్ రాణాను భారత్ కు అప్పగించాలని అమెరికా నిర్ణయించిన సంగతి తెలిసిందే. అనుకున్నది అనుకున్నట్లుగా అదే జరిగితే.. 166 మందిని పొట్టనబెట్టుకున్న ఈ ఘోరమైన దాడి వెనకున్న పాకిస్థాన్ కు చెందిన వ్యక్తుల ప్రమేయాన్ని భారత దర్యాప్తు సంస్థలు బహిర్గతం చేసేందుకు వీలువుందని నిపుణులు పేర్కొంటున్నారు.వాస్తవానికి.. 26/11 దాడుల ప్రధాన కుట్రదారుల్లో ఒకరైన పాకిస్థానీ-అమెరికన్ ఉగ్రవాది డేవిడ్ కోల్ మన్ హెడ్లీతో పాటు అతడి అనుచరుడైన తహవ్వూర్ రాణాల అప్పగింత విషయమై జాతీయ దర్యాప్తు సంస్థ అమెరికాకు అధికారిక విజ్ఞప్తి పంపింది. ఇదే సమయంలో దర్యాప్తుకు సహకరించాలని పాక్ కు వినతి పంపింది.. అయినా ఆ దేశం నుంచి ఎలాంటి సమాధానం లేదు!అయితే.. 2008 నాటి ముంబై ఉగ్రదాడి కేసు నిందితుడు తహవ్వూర్ రాణాను భారత్ కు వెంటనే అప్పగించాలని తన కార్యవర్గం పచ్చ జెండా ఊపిందని డొనాల్డ్ ట్రంప్ స్వయంగా ప్రకటించిన వేళ.. కచ్చితంగా ఈ ఘటన్లో పాక్ పాత్రపైనా స్పష్టత వచ్చే అవకాశం ఉందని అంటున్నారు.మరోపక్క.. తహవ్వూరు రాణా భారత్ లో కచ్చితంగా విచారణ ఎదుర్కోవాల్సిదేనని.. అతడిని ఖైదు చేసేందుకు మహారాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందని సీఎం దేవేంద్ర ఫడ్నవీస్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా... తాము పాకిస్థానీ ఉగ్రవాది కసబ్ ను బంధించామని.. ఇక్కడ అంతకంటే పెద్ద విషయం ఏముటుందని.. తాము రాణాను కచ్చితంగా బంధిస్తామని తెలిపారు.ఇక.. ఈ కేసు ముంబలోనిదని చెప్పిన ఫడ్నవీస్.. అతడిని ముంబై తీసుకురవాలని.. ముంబై ఉగ్రవాదుల కేసులో తుది తెలిపారు.

# ఆరెస్సెస్ తో ఆరంభం... మమత కోట బద్ధలవుతుందా ?

**పశ్చిమ బెంగాల్:**పశ్చిమ బెంగాల్ లో మూడు సార్లు వరసగా ముఖ్యమంత్రిగా చేసి బెంగాల్ లేడీ టైగర్ గా తృణమూల్ కాంగ్రెస్ అధినేత్రి మమతా బెనర్జీ పేరు తెచ్చుకున్నారు. ఆమె 2011 నుంచి అప్రతిహతంగా అధికారాన్ని కొనసాగిస్తున్నారు. పశ్చిమ బెంగాల్ చరిత్రలో దాదాపుగా రెండున్నర దశాబ్దాల పాటు ఏలిన ఘనత జ్యోతిబసుకు ఉంది. ఆయన తరువాత ఎక్కువ కాలం పాలించిన వారు బుద్ధదేవ్ భట్టాచార్య. కమ్యూనిస్టులను గద్దె దించిన మమతా బెనర్జీ ఇప్పటికి పద్నాలుగేళ్ళుగా సీఎం గా ఉన్నారు. వచ్చే ఏడాది మే నెలతో ఆమె పదవీ కాలం 15 ఏళ్ళకు పూర్తి అవుతుంది. ఆ నెలలోనే ఎన్నికలు ఉన్నాయి.ఢిల్లీని స్వాధీనం చేసుకున్న బీజేపీ కదనోత్సాహంతో ఉంది. ఈసారి టార్గెట్ పశ్చిమ బెంగాల్ అనే అంటోంది. బెంగాల్ ని నిజానికి 2021లోనే గెలవాలని బీజేపీ తనదైన ప్రయత్నాలను ఎన్నో చేసింది. కానీ చిక్కలేదు అయినా సరే ఏకంగా 77 సీట్లు సాధించి బలమైన విపక్షంగా మారింది. అంతకు ముందు 2016లో



జరిగిన ఎన్నికల్లో కేవలం 3 సీట్లు 10.16 శాతం ఓటు షేర్ తెచ్చుకున్న బీజేపీ 2021 లో అదనంగా 74 సీట్లను గెలుచుకుంది. ఆ పార్టీ ఓటు షేర్ అయితే 38.15 శాతానికి ఎగబాకింది.తృణమూల్ కాంగ్రెస్ కి ఈ పెరుగుదల వల్ల వచ్చిన నష్టం అయితే ఏమీ లేదు. ఆ పార్టీ కూడా 2016లో తెచ్చుకున్న 211 సీట్ల కంటే మరో నాలుగు అదనంగా దక్కించుకుని 215కి ఎగబాకింది. అంతే కాదు. 2016లో వచ్చిన 44.91 శాతం ఓటు షేర్ ని 2021 నాటికి 48.02 గా పెంచుకుంది. అంటే అదనంగా 3.11 శాతం దక్కించుకుంది అన్న మాట. మొత్తం 294 మంది సభ్యులు కలిగిన బెంగాల్ అసెంబ్లీలో ఈ రెండు పార్టీలే ఓట్లూ సీట్లూ తీసుకుంటే 2016లో 26 సీట్లు సాధించిన వామపక్షాలు కానీ 44 సీట్లు ఉన్న కాంగ్రెస్ కానీ జీరో నంబర్ కి పడిపోయాయి.అయితే ఈసారి ఎన్నికల్లోనూ ఒంటరిగానే పోటీ చేస్తామని ఇప్పటికే మమతా బెనర్జీ ప్రకటించారు. దాంతో వామపక్షాలు కాంగ్రెస్ కలసి పోటీ చేయవచ్చు. బీజేపీ ఈసారి బెంగాల్ కోటను బద్దలు కొట్టి దీదీని మాజీ సీఎం చేస్తామని కంకణం కట్టుకుంది. అరవింద్ కేజ్రీవాల్ తో పాటుగా మమతా బెనర్జీ కూడా ఎక్కువగా మోడీని కేంద్రాన్ని విమర్శిస్తూ వస్తున్నారు. ఇండియా కూటమికి తామే సారథులుగా వారధులుగా చెప్పుకుంటున్నారు. అందువల్ల సొంత రాష్ట్రంలోనే ఓడించినట్లు అయితే కచ్చితంగా మమత ఇమేజ్ తో పాటు ఇండియా కూటమి కూడా వీక్ అవుతుందని బీజేపీ భావిస్తోంది. ఈ నేపథ్యంతో అన్ని అస్త్రశస్త్రాలను సిద్ధం చేసుకుని బీజేపీ రంగంలోకి దిగుతోంది. పొరుగున ఉన్న బంగ్లాదేశ్ లో హిందువుల పట్ల అక్కడి ప్రభుత్వం అనుసరిస్తున్న మారణ కాండ కూడా పశ్చిమ బెంగాల్ ఎన్నికల్లో కీలకం కాబోతున్నాయని హిందువుల ఓట్లను ఏకీకృతం చేస్తాయని భావిస్తున్నారు. హిందువులకు రక్షణ కల్పించేది బీజేపీయే అన్నది జనంలోకి బాగా తీసుకుని వెళ్ళడానికి ఆరెస్సెస్ కూడా రంగంలోకి దిగుతోంది.ఈ నేపథ్యంలో కోల్కతాలో ఈ నెల 16న భారీ బహిరంగ సభను నిర్వహించేందుకు ఆరెస్సెస్ సిద్ధపడుతోంది. దానికి అక్కడి రాష్ట్ర ప్రభుత్వం అనుమతి ఇవ్వకపోవడంతో కోర్టుకు వెళ్ళి అనుమతిని ఆరెస్సెస్ నేతలు తెచ్చుకున్నారు. ఆరెస్సెస్ సభలో ఆ సంస్థ అధిపతి మోహన్ భగవత్ పాల్గొని ప్రసంగిస్తారు.

# తమిళనాడుకు జయలలిత ఖజానా.. తెరపైకి కళ్లు చెదిరే లెక్కలు!



**చెన్నై :** దివంగత తమిళనాడు ముఖ్యమంత్రి జయలలిత ఆస్తుల విషయం మరోసారి తెరపైకి వచ్చిన సంగతి తెలిసిందే. ఇం దులో భాగంగా... ఆమె ఆస్తిని తమిళనాడు ప్రభుత్వానికి అప్పగించేందుకు బెంగళూరులోని ప్రత్యేక న్యాయస్థానం చర్యలు చేపట్టింది. ఫిబ్రవరి 14, 15 తేదీల్లో వాటిని అప్పగించాలని న్యాయమూర్తి హెచ్.ఎ. మోహన్ అధికారులను ఆదేశించారు.ఈ నేపథ్యంలో జయలలితకు చెందిన ఆస్తులు, పత్రాలను ఆ రాష్ట్ర ప్రభుత్వానికి బెంగళూరులోని కోర్టు అధికరులు తాజాగా అప్పగించారు. బెంగళూరు పరప్పన అగ్రహార కారగారంలో ఇప్పటివరకూ జయలలిత ఆస్తులు, పత్రాలను భద్రపరచగా.. తాజాగా న్యాయమూర్తి హెచ్.ఎ.మోహన్ సమక్షంలో వాటిని తమిళనాడు అధికారులకు అప్పగి ంచారు.అవును... దివంగత ముఖ్యమంత్రి జయలలిత ఆస్తిని తమిళనాడు ప్రభుత్వానికి అప్పగి ంచేందుకు బెంగళూరులోని ప్రత్యేక న్యాయస్థానం చర్యలు చేపట్టిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో ఆ ఆస్తులు, పత్రాలను న్యాయమూర్తి సమక్షంలో తమిళనాడు అధికారులకు అప్పగించారు. ఈ సందర్భంగా.. తెరపైకి వచ్చిన ఆస్తులు కళ్లు చెదిరేలా ఉన్నాయని అంటున్నారు.ఇందులో భాగంగా... 27 కిలోల బంగారం, వజ్రాభరణాలు, రత్నాలు.. 601 కిలోల వెండి.. 10,000 చీరలు.. 750 జతల పాదరక్షలు.. 1,672 ఎకరాల వ్యవసాయ భూముల పత్రాలు.. నివాసాలకు సంబంధించిన దస్తావేజులు తదితరాలు ఉండగా... వాటిని భారీ భద్రత నడుమ తీసుకెళ్లేందుకు అధికారులు ఆరు ట్రంకు పెట్టేలు తీసుకొచ్చారట.కాగా... జయలలిత అక్రమార్జనకు సంబంధించిన కేసు 2004లో తమిళనాడు నుంచి కర్ణాటక రాష్ట్రానికి బదిలీ అయిన సంగతి తెలిసిందే. దీంతో.. నాడు తమిళనాడులో జప్తు చేసిన ఆస్తులు, పత్రాలకు కర్ణాటకకు తీసుకొచ్చి భద్రపరిచారు. ఈ సమయంలో.. తాము జయలలిత వారసులమని జే దీపక్, జే దీప అనే వ్యక్తులు పిటిషన్ వేశారు.దీంతో.. ఆ ఆస్తులను తమకే అప్పగించాలని వారిరువురూ వేసుకున్న పిటిషన్ ను కర్ణాటక హైకోర్టు కొట్టివేసింది.

న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

# అమెరికా వలస విమానాలు గుజరాత్ కు ఎందుకు వెళ్లడం లేదు?



**అమెరికా :**అమెరికా అధ్యక్ష బాధ్యతలు చేపట్టినప్పటి నుంచీ అక్రమ వలసదారులపై డొనాల్డ్ ట్రంప్ ఉక్కుపాదం మోపుతోన్న సంగతి తెలి సిందే. ఈ క్రమంలో కొలంబియా, మెక్సికో మొదలైన దేశాలతోపాటు భారత్ కు చెందినవారిని సంకెళ్లు వేసి మరీ పంపిం చేశారు. ఈ సమయంలో అమెరికా వలస విమానాలు అమృత్ సర్ కే ఎందుకు వస్తు న్నాయనే చర్చ తెరపైకి వచ్చింది.అవును... ట్రంప్ 2.0లో ప్రధానంగా అక్రమ వలసదారులపై ఉక్కుపాదం మోపుతోన్న సంగతి తెలిసిందే. ఇందులో భాగంగా... తమ దేశంలో గుర్తించిన అక్రమ వలసదారులను మిటలరీ విమానాల్లో వారి వారి స్వదేశాలకు పంపించేస్తున్నారు. ఈ సమయంలో గత వారం అమెరికా నుంచి 104 మంది వలసదారులతో కూడిన విమానం అమృత్ సర్ లో ల్యాండ్ అయ్యింది.ఈ క్రమంలో మరో విమానం వలసదారులతో మళ్లీ పంజాబ్ లోని అమృత్ సర్ లోనే దిగబోతోందని అంటున్నారు. దీంతో... ఇప్పుడు ఈ విషయం వివాదాస్పదమవుతోంది. ఈ సమయంలో అమెరికా నుంచి అక్రమ వలసదారులతో భారత్ వస్తోన్న విమానాలు అమృత్ సర్ కే ఎందుకు వస్తున్నాయనే ప్రశ్నలు మొదలయ్యాయని అంటున్నారు.వాస్తవానికి అమెరికాలో అక్రమంగా ఉన్న వలసదారుల్లో అత్యధిక మంది గుజరాత్, హర్యానా మొదలైన రాష్ట్రాలకు చెందినవారు ఉన్నారని అంటున్నారు. అలాంటప్పుడు వారిని పంజాబ్ రాష్ట్రానికి రప్పించి.. అక్కడ నుంచి రోడ్డు మార్గాల్లో వారి వారి స్వస్థలాలకు పంపడం ఎందుకనే చర్చ మొదలైంది. దానికి కారణం పంజాబ్ లో ఉన్నది ఆప్ ప్రభుత్వం కావడమే అని అంటున్నారు!ఇందులో భాగంగా.. అమృత్ సర్ ను బద్నాం చేయడం కోసమే మోడీ సర్కార్ ఈ స్థాయిలో దిగి ఆలోచిస్తోందని చెబుతున్నారు. ఈ వ్యవహారంపై స్పందించిన పంజాబ్ ఆర్థిక మంత్రి హర్పాల్ సింగ్... అమెరికా విమానాలు అమృత్ సర్ ఎయిర్ పోర్టుకే వచ్చేలా కేంద్రం ఫిక్స్ చేయడాన్ని తీవ్రంగా తప్పుపడుతున్నారు! దీని వెనుక రాజకీయ వ్యూహాలు పుష్కలంగా ఉన్నాయని చెబుతున్నారు.అమెరికాలో ఎక్కువగా అక్రమ వలసదారులుగా ఉన్న బీజేపీ పాలిత రాష్ట్రాలైనా గుజరాత్, హర్యానాలను వదిలి పెట్టి.. పంజాబ్ లో అమెరికా విమానాలను దింపడం ద్వారా తమ రాష్ట్రం పరువు తీస్తున్నారని కేంద్ర ప్రభుత్వంపై విమర్శలు గుప్పిస్తున్నారు. అందువల్లే అక్రమ వలసదారులను తీసుకొస్తున్న అమెరికా విమానాలు గుజరాత్ లో చెబుతున్నారు!

# ప్రభుత్వ ఉద్యోగులకు అమల్లోకి కొత్త పెన్షన్ విధానం..

ఉద్యోగులకు పెన్షన్ విధానంలో మార్పులు తెస్తూ కేంద్రం నిర్ణయం తీసుకుంది. కేంద్ర ప్రభుత్వం పదవీ విరమణ చేసిన ఉద్యోగులకు ఇక నుంచి ఏకీకృత పెన్షన్ స్కీం అమలు చేయనుంది. ఈ క్రమంలో రాష్ట్రాలు సైతం ఇదే విధానం అమలు చేసే అవకాశం కనిపిస్తోంది. కొత్త విధానం అమల్లోకి తెస్తూనే కేంద్రం ఉద్యోగులకు వెసులుబాటు కల్పించారు. ప్రస్తుత కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులు ఎన్పీఎస్ కింద యూపీఎస్ ను ఎంపికను ఎంచుకోనే అవకాశం ఇస్తూనే.. అదే సమయంలో యూపీఎస్ ఎంపిక లేకుండా ఎన్పీఎస్ తో కొనసాగేలా ఆప్షన్ ను ఉద్యోగులకే ఇచ్చారు.కొత్త పెన్షన్ విధానంకేంద్రం ఏప్రిల్ 1వ తేదీ నుంచి కొత్త పెన్షన్ విధానం అమలుకు కసరత్తు పూర్తి చేసింది. కేంద్ర ప్రభుత్వం ఆమోదంతో ఇక పదవీ విరమణ చేసిన ఉద్యోగులకు యూపీఎస్ పథకం అమలు కానుంది. ఈ పథకం ఇప్ప టికే ఎన్పీఎస్ లో ఉన్న ఉద్యోగులకూ వర్తిస్తుంది. ఇది పాత పెన్షన్ పథకం జాతీయ పెన్షన్ వ్యవస్థ రెండింటి ప్రయోజనాలను కలిపి యూపీఎస్ గా రూపకల్పన చేసారు. ఇప్పుడు ఉద్యోగులు దీని నుంచి పెన్షన్ పొందుతున్నారు. యూపీఎస్ అనేది ప్రభుత్వ కొత్త పథకం. జనవరి 24న ప్రభుత్వం యూపీఎస్ ను అధికారికంగా నోటిఫై చేసింది. ఎన్పీఎస్ కిందకు వచ్చే కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు ఈ యూపీఎస్ పథకం వర్తిస్తుందని అధికారులు స్పష్టం చేసారు.వాజ్‌పేయి హయాంలో కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు ఎన్‌పీఎస్‌ను ప్రవేశపెట్టారు. ఈ క్రమంలో పాత పెన్షన్ పథకం, ఎన్పీఎస్ ప్రయో




జనాలను కలిపి తాజాగా యూపీఎస్ గా రూపొందించారు. ఈ పథకంలో భాగంగా ప్రభుత్వ ఉద్యోగులు చివరిగా వారు తీసుకున్న జీతంలో 50% పెన్షన్‌గా అందిస్తుంది. అదే విధంగా కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు కరువు భత్యం, కుటుంబ పెన్షన్, ఏకమొత్తం చెల్లింపు వంటి ప్రయోజనాలు అందుతా యి. ఎన్పీఎస్ కింద ఉన్న ఉద్యోగులకు సైతం యూపీఎస్ ఎంచుకునే అవకాశం ఉంటుంది. పదవీ విరమణ చేసిన ఉద్యోగులకు కూడా యూపీఎస్ కింద ప్రయోజనాలను అందిస్తారు. యూపీఎస్ కింద ఉద్యోగి మరణించిన తర్వాత, పెన్షన్‌లో 60% అతని కుటుంబానికి కుటుంబ పెన్షన్‌గా ఇస్తారు.ప్రయోజనాలుజిఇక, పదవీ విరమణ సమయంలో.. గ్రాట్యుటీతో ఒకేసారి చెల్లింపు కూడా లభిస్తుంది. ఒక ఉద్యోగి కేంద్ర ప్రభు త్వంలో కనీసం 10 సంవత్సరాలు పనిచేస్తే, అతనికి నెలకు కనీసం రూ. 10,000 పెన్షన్ లభిస్తుంది. యూపీఎస్ ని ఎంచుకునే ఉద్యోగుల పదవీ విరమణ నిధి రెండు భాగాలుగా విభజించారు. ఒకటి వ్యక్తిగత నిధి, మరొకటి పూల్ నిధి. వ్యక్తిగత నిధికి ఉద్యోగి, ప్రభుత్వం నుంచి సమాన సహకారం ఉంటుంది. పూల్ ఫండ్‌లో ప్రభుత్వం నుంచి అదనపు సహకారం ఉంటుంది. ఈ నోటిఫికేషన్ ద్వారా 23 లక్షల మంది ప్రభు త్వ ఉద్యోగులకు యూపీఎస్ - ఎన్పీఎస్ మధ్య ఎంచుకునే అవకాశాన్ని కల్పిస్తుంది. రాష్ట్ర ప్రభుత్వాలకు కూడా యూపీఎస్ ని ఎంచుకునే ఛాన్స్ ఇస్తుంది. దీని ద్వారా 25 సంవత్సరాలు లేదా అంతకంటే ఎక్కువ కాలం పనిచేస్తున్న ఉద్యోగులు పూర్తి పెన్షన్ ప్రయోజనాన్ని పొందుతారు. పదవీ విరమణ తర్వాత, అతనికి గత 12 నెలల సగటు జీతంలో సగం అంటే 50% ప్రతి నెలా పెన్షన్‌గా అందుతుంది.

# మద్యం ప్రియులకు శుభవార్త



**ఢిల్లీ :**రాష్ట్రంలో మద్యం అమ్మకాల జోరు ఊపం దుకుంది. రోజురోజుకూ ఎండలు మండిపోతున్నాయి. మరోవైపు పెళ్లిళ్లు, శుభకార్యాల సీజన్.. దీంతో రాష్ట్రంలో బీర్ల అమ్మకాలు పెరిగినట్లు ఎక్సైజ్ శాఖ వర్గాలు చెబుతున్నాయి. ఈమేరకు డిమాండ్ కు తగ్గట్లు బీర్ల కంపెనీలు ఉత్పత్తిని పెంచేశాయి. డిమాండ్ కు తగ్గట్లు సరఫరా చేసేందుకు ఏర్పాట్లు చేస్తున్నాయి. రాష్ట్రంలో మొత్తం 13 సంస్థలు బీర్లను తయారు చేస్తుండగా.. నాలుగు కంపెనీల్లో మూడు షిఫ్టుల్లోనూ తయారీని వేగవంతం చేశారు. ఒక్కో కంపెనీ రోజుకు 2 లక్షల బీర్లను తయారు చేసి డిపోలకు సరఫరా చేసేలా ప్రణాళికలు వేసుకున్నాయి.ప్రభుత్వం నుంచి అనుమతి..ప్రస్తుతం రాష్ట్రంలో ఎక్కువశాతం బీర్లు తయారు చేసే కంపెనీ యునైటెడ్ బ్రూవరీస్ లిమిటెడ్. అయితే ఈ కంపెనీ సహా మొత్తం 13 కంపెనీలు రోజుకు సగటున 1.5 లక్షల నుంచి 2 లక్షల కాటన్ల బీర్లను డిపోలకు సప్లయ్ చేసే విధంగా ఏర్పాట్లు చేసుకుంటున్నాయి. ఈ మేరకు రాష్ట్ర ఎక్సైజ్ శాఖ నుంచి అనుమతులు తీసుకున్నాయి. సంబంధిత రుసుములు కూడా చెల్లించాయి. సాధారణ రోజుల్లో రోజుకు రెండు షిఫ్టుల్లో మాత్రమే బీర్లను తయారీ చేస్తుంటారు. అయితే ప్రస్తుతం డిమాండ్ పెరిగింది. దీంతో మూడు షిఫ్టుల్లో పనులు నిర్వహిస్తున్నాయి. వీటిలో కింగ్‌ఫిషర్ సహా వివిధ బ్రాండ్లకు చెందిన బీర్లు సప్లయ్ అవుతున్నాయి. ఇలా ఆయా కంపెనీల నుంచి ప్రతి రోజు సగటున లక్షన్నర కాటన్ల బీర్లు 19 డిపోలకు చేరుతున్నాయి.మరోవైపు ఇటీవల బీర్ల ధరలను 15 నుంచి 20శాతానికి పెంచుతూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది.

# ఆస్తి కోసం 4 రోజులుగా కొడుకు ఇంటి ముందే శవం

**జనగామ జిల్లా:**ఆస్తి కోసం ఎంతకైనా తెగించే వారసులు అప్పుడప్పుడు కనిపిస్తుంటారు. ఈ కోవలోకే చెందుతుంది తాజా ఉదంతం. విన్నంతనే.. ఓర్నీ.. అన్నట్లుగా ఉండే ఈ ఉదంతం తెలంగాణలోని జనగామ జిల్లాలో చోటు చేసుకుంది. ఆస్తి పంపకాల్లో తనకు అన్యాయం జరిగిందన్న కారణంగా తండ్రి శవానికి అంత్యక్రియలు జరగకుండా చూడటమే కాదు.. దాన్ని కదిలిచ్చే ప్రసక్తే లేదన్న కొడుకు నిర్వాకం హాట్ టాపిక్ గా మారింది. చివరకు పోలీసులు.. రెవెన్యూ అధికారులు.. గ్రామ పెద్దల పంచాయితీతో ఒక కొలిక్కి తీసుకొచ్చారు. తండ్రి శవానికి అంత్యక్రియలు చేసేందుకు తనకు ఆస్తిలో వాటా కావాలని గొడవ పడి మరీ పంతం నెగ్గించుకున్న వైనం చూసినప్పుడు బంధాల కంటే కూడా డబ్బులకు మాత్రమే ప్రాధాన్యతను ఇవ్వటమా? అని అనుకోకుండా ఉండలేం. అసలేం జరిగిం దంటే..జనగామ జిల్లాలోని కొడకండ్ల మండలం ఏడునూతల గ్రామానికి చెందిన యాదగిరికి ఇద్దరు భార్యలు. మొదటి భార్య రేణుకకు రమేశ్.. రెండో భార్య పద్మకు ఉపేందర్.. శోభలు సంతానం. యాదగిరికి 15 ఎకరాల భూమి ఉంది. దీన్ని ఐదు ఎకరాల చొప్పున ఇద్దరు కొడుకులు రమేశ్.. ఉపేందర్ పేరుతో రిజిస్ట్రేషన్ చేశారు. మిగిలిన ఐదు ఎకరాల్ని కుమార్తె శోభకు 3



ఎకరాలు ఇచ్చి పెళ్లి చేశారు. అందరికి పంచగా మిగిలిన 2 ఎకరాల్ని రెండో భార్య పద్మ పేరుతో పట్టా చేశారు.గడిచిన కొద్ది రోజులుగా అనారోగ్యంతో బాధ పడుతున్న యాదగిరి ఫిబ్రవరి 10న కన్నుమూశారు. హైదరాబాద్ లో చనిపోయిన యాదగిరి మృతదేహాన్ని అంత్యక్రియల కోసం ఊరికి తీసుకొచ్చారు. రెండో భార్య పద్మ.. కూతురు శోభతో కలిసి మొదటి భార్య కొడుకైన రమేశ్ ఇంటికి తీసుకొచ్చారు. ఇక్కడే కొత్త పంచాయితీ మొదలైంది. యాదగిరి చనిపోయిన నాటి నుంచి ఆస్తి మొత్తం తన పేరు మీదే రాయాలంటూ మొదటి భర్త కొడుకు బలవంతం చేయటం మొదలు పెట్టాడు.

అందుకు కాదన్నందుకు యాదగిరి శవానికి అంత్యక్రియలు జరగకుండా అడ్డుకున్నారు. తన పేరు మీద ఉన్న రెండు ఎకరాల భూమిని ఇచ్చేస్తే.. తాను బతికేది ఎలా? అన్నది రెండో భార్య ఆవేదన. తన పేరు మీద ఉన్న భూమిని రిజిస్ట్రేషన్ చేయాలంటూ బలవంతంగా ఎమ్మార్వో ఆఫీసుకు తీసుకొచ్చినట్లుగా యాదగిరి రెండో భార్య పద్మ పేర్కొన్నారు. మరోవైపు పద్మ పేరు మీద ఉన్న రెండు ఎకరాల భూమిని ఇస్తే తప్పించి.. అంత్యక్రియలు చేసేది లేదని రమేశ్ పట్టుబట్టారు. వీరిపంచాయితీ తేలకపోవటంతో ఇంటి ముందే డెడ్ బాడీని ఉంచేశారు.దీంతో పోలీసులు.. రెవెన్యూ అధికారులు రంగంలోకి దిగారు. రెండు కుటుంబాల వారితో దఫదఫాలుగా మాట్లాడిన వారు చివరకు పద్మ పేరుతో ఉన్న 2 ఎకరాల భూమిలో ఎకరం 10 గుంటల భూమిని రమేశ్ కు బదలాయించేందుకు ఒప్పుకోవటంతో పాటు.. దీనికి సంబంధించిన పాస్ పుస్తకం ఎమ్మార్వో ఆఫీసులో అప్పజెప్పిన తర్వాతే.. తండ్రి అంత్యక్రియలకు కొడుకు ఓకే అనటం గమనార్హం. ఈ వ్యవహారం స్థానికంగానే కాదు.. చుట్టుపక్కల ఊళ్లలోనూ హాట్ టాపిక్ గా మారింది.

# ట్రాన్స్ జెండర్స్ పై మొదలుపెట్టిన ట్రంప్




**అమెరికా :**ట్రాన్స్ జెండర్స్ విషయంలో ట్రంప్ ఒక బలమైన వైఖరి కలిగి ఉన్నారని చెబుతుంటారు. ఎన్నికల ప్రచార సమయంలోనూ ఈ విషయంపై తన అభిప్రాయాన్ని బలంగా నొక్కి చెప్పారు. వాస్తవానికి ట్రంప్ తొలిసారి ప్రెసిడెంట్ అయినప్పుడే.. ట్రాన్స్ జెండర్లు సాయుధ దళాల్లో చేరకుండా ఉత్తర్వులు ఇచ్చారు. అయితే.. అప్పటికే మిలటరీలో పనిచేస్తున్నవారిని కంటిన్యూ చేశారు.ఇక ఇటీవల ప్రమాణస్వీకారానికి ముందు నిర్వహించిన ర్యాలీలో.. మహిళల క్రీడల్లో ట్రాన్స్ జెండర్స్ పాల్గొనకుండా నిలువరిస్తానని డొనాల్డ్ ట్రంప్ పేర్కొన్నారు. ఈ మేరకు ఇటీవల ఎగ్జిక్యూటివ్ ఆర్డర్ పై సంతకాలు చేశారు. ఈ క్రమంలో తాజాగా మరో నిర్ణయం తీసుకున్నారు. ఇందులో భాగంగా... ఆ దేశ మిలటరీ విభాగంలో ట్రాన్స్ జెండర్స్ నియామకాన్ని నిషేధించారు.అవును... మహిళల క్రీడా పోటీల్లో ట్రాన్స్ జెండర్స్ పాల్గొనడాన్ని ఇప్పటికే నిషేధించిన ట్రంప్.. తాజాగా మిలటరీ విభాగంలోనూ ట్రాన్స్ జెండర్ నియామకాన్ని నిషేధించారు. ఈ మేరకు యూఎస్ సైన్యం ఎక్స్ వేదికగా ఓ పోస్ట్ చేసింది. ఇదే సమయంలో... సర్వీసుల్లో ఉండగా లింగ మార్పిడి విధానాలను అనుమతించబోమని స్పష్టం చేసింది.ఈ సందర్భంగా... అమెరికాకు సేవ చేయాలనుకునే జెండర్ డిస్ఫోరియా వ్యక్తులను తాము గౌరవిస్తామని.. అయితే, తమను తాము ట్రాన్స్ జెండర్ గా భావించే వారి నియామకాలను ఆపేస్తున్నామని.. ఇప్పటికే సర్వీసుల్లో ఉన్నవారు లింగమార్పిడి చేయించుకొవడానికి సంబంధించిన వైద్య ప్రక్రియలను నిలిపేస్తున్నామని.. ఇది తక్షణమే అమల్లోకి వస్తుందని తెలిపింది.కాగా... కొన్ని నెలల క్రితం ఒలింపిక్స్ వేదికగా అల్జీరియాకు చెందిన ఇమానె ఖెలిఫ్ కు సంబంధించిన విషయంలో లింగ వివాదం తీవ్రంగా నడిచిన సంగతి తెలిసిందే. నాడు ఆ వ్యవహారంపై స్పందించిన నాడు మాజీ ప్రెసిడెంట్ గా ఉన్న డొనాల్డ్ ట్రంప్.. మహిళల ఆటలో పురుషులు లేకుండా చేస్తానని వ్యాఖ్యానించారు. ఆ విషయం అప్పట్లో సంచలనంగా మారింది.మరోపక్క ఇటీవల జరిగిన ఎన్నికల్లో గెలిచిన డెమొక్రటిక్ సభ్యురాలు, ట్రాన్స్ జెండర్ సారా మెక్ బ్రైడ్ ను మహిళల బాత్ రూమ్ లోకి అనుమతించబోమని రిపబ్లికన్లు ప్రత్యేక తీర్మానం తీసుకొచ్చిన సంగతి తెలిసిందే. ఈ స్థాయిలో ట్రాన్స్ జెండర్ల హక్కులపై కలిగి ఉంటారని అంటారు!

# జస్ట్ 8 రోజుల్లో రూ.25 లక్షల కోట్లు ఆవిరి

**ఢిల్లీ :**ఆ మధ్య వరకు మహా దూకుడు ప్రదర్శించిన స్టాక్ మార్కెట్.. గడిచిన కొద్దిరోజులుగా చోటుచేసుకుంటున్న వరుస పరిణామాలతో బేర్ మంటున్న పరిస్థితి. దీంతో.. అటు సెన్సెక్స్.. ఇటు నిఫ్టీలు నేలచూపులు చూస్తున్న పరిస్థితి. వరుస పెట్టి ఎనిమిది రోజులుగా పడిపోతున్న సూచీల పుణ్యమా అని భారీ నష్టాలు మూటకట్టుకుంటున్న పరిస్థితి. వరుసగా ఎనిమిది రోజులుగా నమోదవుతున్న నష్టాలతో.. దగ్గర దగ్గర రూ.25 లక్షల కోట్ల మార్కెట్ సంపద ఆవిరైన పరిస్థితి. దీంతో.. మదుపరులు గగ్గోలు పెట్టేస్తున్నారు.శుక్రవారం ట్రేడింగ్ ముగిసే నాటికి సెన్సెక్స్ 76వేల పాయింట్ల దిగువకు చేరగా.. నిఫ్టీ కీలకమైన 23 వేల పాయింట్ల స్థాయిని కోల్పోవటం గమనార్హం. చిన్న.. మధ్యస్థాయి షేర్లకు అమ్మకాలు పోటెత్తటంతో సూచీలు నేలచూపులు చూడటమే తప్పించి.. పైకెత్తి చేసే పరిస్థితి ఏ సందర్భంలోనూ లేకుండా పోయింది. బీఎస్ఈలో నమోదిత సంస్థల మొత్తం మార్కెట్ విలువ శుక్రవారం ఒక్కరోజే దాదాపు రూ.7లక్షల కోట్లు ఆవిరైంది. గడిచిన ఎనిమిది రోజుల ట్రేడింగ్ పుణ్యమా అని రూ.25.31 లక్షల కోట్లకు తగ్గి రూ.400.19




లక్షల కోట్లకు చేరింది.గడిచిన 8 రోజుల్లో సెన్సెక్స్ 2644 పాయింట్లు కోల్పోతే.. నిఫ్టీ 810 పాయింట్లు నష్టపోయింది. 2024 సెప్టెంబరు 27నాటికి బీఎస్ఈ కంపెనీల మొత్తం నమో దిత విలువ రూ.477.93 లక్షల కోట్లు కాగా.. ఆ విలువలో ఇప్పుడు రూ.77.74 లక్షల వరకు తగ్గటం గమ నార్హం. శు క్రవారం ఉదయం సెన్సెక్స్ లాభాల్లోదూసుకెళ్లింది. అంతకు ముందు రోజు క్లోజింగ్ తో పోలిస్తే 250 పాయింట్లతో ప్రారం భమైంది. ఒక దశలో గరిష్ఠాన్ని తాకిన సూచీ.. అనంతరం నష్టాల్లో జారుకుంది. ఒకదశలో 699 పాయింట్ల వరకు క్షీణించినప్పటికి.. ఆఖర్లో కాస్తంత కోలుకొని 199.7 పాయింట్ల నష్టంతో ట్రేడింగ్ ముగిసింది. అదే సమయంలో నిఫ్టీ 102.1పాయింట్లు తగ్గి 22,929.25 దగ్గర స్థిరపడింది. సెన్సెక్స్ సూచీలో 21 షేర్లు నష్టాలు చవిచూశాయి. రెండు శాతం కంటే ఎక్కువగా నష్టపోయిన షేర్లలోఅదానీ పోర్ట్స్ 4.20శాతం - అల్ట్రాటెక్ 2.47 శాతం- సన్ ఫార్మా 2.40 శాతం- ఇండస్ ఇండ్ బ్యాంక్ 2.19 శాతం- ఎన్ టీపీసీ 2.18 శాతం నష్టపోయాయి.ఇక.. ఒకశాతం కంటే ఎక్కువగానష్టపోయిన షేర్ల జాబితాలో టాటా స్టీల్.. ఎం అండ్ ఎం.. యాక్సిక్ బ్యాంక్.. టెక్ మహీంద్రా సంస్థలు ఉన్నాయి. రంగాల వారీగా సూచీల్లో సేవలు షేర్లు 3.16 శాతం.. పరిశ్రమలు 3.03 శాతం..యంత్ర పరికరాలు 2.76 శాతం.. విద్యుత్ 2.65 శాతం.. యుటిలిటీస్ 2.52 శాతం.. మన్నికైన వినిమయ వస్తువులు 2.39 శాతం.. కమొడిటీస్ 2.25 శాతం.

# కాంగ్రెస్ నుంచి వైసీపీలోకి చేరికలు ఆగాయా ?

**అనంతపురం :** వైసీపీలోకి పెద్ద ఎత్తున కాంగ్రెస్ చేరికలు ఉంటాయని ప్రచారం ఇటీవల కాలంలో సాగింది. వరసబెట్టి బడా నాయకులు ఫ్యాన్ నీడకు చేరుకుంటారని కూడా చెప్పుకున్నారు. ప్రథమంగా మాజీ పీసీసీ చీఫ్ సాకే శైలజానాథ్ గత వారం జగన్ సమక్షంలో వైసీపీ తీర్థం పుచ్చుకున్నారు. దాంతో గత తొమ్మిది నెలలుగా పోయేవారే తప్ప వచ్చే వారు లేక వైసీపీ తీవ్ర నిరాశలో ఉన్న వేళ ఈ చేరిక అయితే పార్టీలో ఎంతో ఊపుని ఇచ్చింది.ఇక ఇదే క్రమంలో మరింత మంది వస్తారని కూడా సోషల్ మీడియాలో ప్రచారం మొదలైపోయింది. అందులో మాజీ ఎంపీ ఉండవల్లి అరుణ్ కుమార్, కేంద్ర మాజీ మంత్రి పల్లం రాజు, మాజీ పీసీసీ చీఫ్ రఘువీరారెడ్డి వంటి వారి పేర్లు వినిపించాయి. అయితే ఆ దిశగా అడుగులు అయితే పడడం లేదు. ఈ మధ్యలో శైలజానాథ్ అనంతపురంలో పార్టీ కార్యాలయంలో మాట్లాడుతూ కొన్ని సంచలన వ్యాఖ్యలు చేశారు. వైఎస్సార్ అంటే ఆరాధనా భావం తమకు ఉందని అన్నారు. వైఎస్సార్ కుటుంబం అంతా ఒక్కటిగా ఉండాలని కోరుకున్నారు.అంతవరకూ బాగానే ఉన్నా వైఎస్ విజయమ్మను వైసీపీ అధ్యక్షురాలిగా చేయాలని ఆయన సూచించడంతో అది పార్టీలో చర్చగా మారింది. జగన్ అధినేతగా ఉండగా ఆయన చేత మెడలో కండువా కప్పించుకుని ఆయన కాదు ఆమె



ప్రెసిడెంట్ అని ఆ వెంటనే అనడం ద్వారా అందరినీ ఆశ్చర్యచకితులను చేశారు సాకె శైలజానాథ్. కానీ అదే సమయంలో వైసీపీ ప్రాంతీయ పార్టీ అన్న సంగతిని ఆయన కాంగ్రెస్ లో దశాబ్దాల పాటు పనిచేసిన అనుభవంలో మరచినట్లున్నారు అన్న కామెంట్స్ వచ్చాయి.

అయితే దాని మీద వైసీపీ అధినాయకత్వం తక్షణం ఏమీ అనకపోవచ్చు కానీ శైలజానాథ్ విషయంలో కొంత ఆలోచనలో పడుతుందని కూడా అంటున్నారు బహుశా కాంగ్రెస్ నుంచి వచ్చిన సీనియర్లతో వైసీపీకి ఇది ఒక అనుభవం గా కూడా ఉంటుందని అంటున్నారు. మరి దీనిని చూసిన మీదట కాంగ్రెస్ నుంచి ఇతర నేతలకు ఆహ్వానం పలకడానికి వైసీపీ తానుగా సిద్ధంగా లేదా అన్నది కూడా చర్చకు వస్తోంది. ఒకవేళ వైసీపీ పిలిచినా వెళ్ళేందుకు వీరంతా సిద్ధంగా లేరా అన్నది మరో చర్చ.ఎందుకంటే ఎంత కాదనుకున్నా కాంగ్రెస్ పార్టీ లెక్క వేరు. అక్కడ హాయిగా ఏమైనా ఎంతైనా మాట్లాడవచ్చు. అదే వైసీపీ లాంటి చోట కుదరదు. పైగా వైసీపీ అధినాయకత్వం వైఖరితో తమకు సరిపడదని భావించే వారూ ఉన్నారని అంటున్నారు. మరి ఏది ఏమైనా కాంగ్రెస్ నుంచి వైసీపీలోకి చేరికలు ఉంటాయా లేక ఆగాయా అన్నది చర్చ అయితే నడుస్తోంది.ఇవన్నీ పక్కన పెడితే వైసీపీ సమర్థులైన నాయకులను నవతరం నేతలను తానుగా తయారు చేసుకుంటే మంచిదన్న చర్చ కూడా సాగుతోంది. వైసీపీ అధినాయకత్వం ఈ విధంగా కొత్త వారికి యువకులకు పెద్ద పీట వేయాలని కోరుతున్నారు. పార్టీ మరింతకాలం జనంలో ఉండాలంటే కొత్త నీరు రావాలని అంటున్నారు సీనియర్లను తెచ్చినా వారు సలహాలు మాత్రమే ఇస్తారని దాని వల్ల పార్టీ జనంలోకి ఎంతవరకూ పోతుందని కూడా అంటున్నారు. పనిచేసే వారు ప్రభుత్వం మీద అయితే ఉంది.

# ఫిబ్రవరి 17 నుంచి కొత్త ఫాస్ట్ ట్యాగ్ రూల్స్.. ఇవి పాటించకుంటే ఫైన్



ఫాస్ట్ ట్యాగ్ వినియోగదారులకు అలర్ట్. ఎందుకంటే ఫిబ్రవరి 17 నుంచి కొత్త ఫాస్ట్ ట్యాగ్ రూల్స్ అమలు కాబోతున్నాయి. వీటి గురించి మీరు తెలుసుకోకుంటే అధిక ఛార్జీలను భరించాల్సి వస్తుంది. ఆ విశేషాలను ఇక్కడ చూద్దాం.దేశంలో ఇప్పటికే అనేక మంది వారి వాహనాలపై ఫాస్ట్ ట్యాగ్‌లను ఏర్పాటు చేసుకున్నారు. ఈ క్రమంలో మీరు కూడా ఫాస్ట్ ట్యాగ్‌ను ఇన్‌స్టాల్ చేసుకుంటే, ఈ తాజా మార్పులను మాత్రం తప్పక తెలుసుకోవాలి. ఎందుకంటే ఫిబ్రవరి 17, 2025 నుంచి నేషనల్ పేమెంట్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా కొత్త ఫాస్ట్ ట్యాగ్ రూల్స్ అమలు చేయనుంది. ఈ నియమాల ప్రకారం మీరు కొత్త చెల్లింపు విధానాలను పాటించకపోతే, అదనంగా మీరు ఫైన్ చెల్లించాల్సి రావచ్చు. అయితే కొత్తగా అమలు చేయనున్న రూల్స్ ఏంటనేది ఇక్కడ చూద్దాం.ఫాస్ట్ ట్యాగ్ ప్రాసెస్..మీరు హైవేపై ప్రయాణిస్తూ ఒక జిల్లా నుంచి మరొక జిల్లా లేదా రాష్ట్రం నుంచి మరో రాష్ట్రం మారేటప్పుడు టోల్ ప్లాజా వద్ద రోడ్డు పన్ను చెల్లించడం తప్పనిసరి. కానీ ఫిబ్రవరి 17 నుంచి కొత్త ఫాస్ట్ ట్యాగ్ బ్యాలెన్స్ ధ్రువీకరణ విధానం అమల్లోకి రానుంది. ఈ కొత్త నియమాలు మీ జేబులపై ప్రభావం చూపిస్తాయి.కొత్త ఫాస్ట్ ట్యాగ్ నియమాలు..నేషనల్ పేమెంట్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా 2025 జనవరి 28న కొత్త నియమాలను జారీ చేసింది. ఈ నిబంధనల ప్రకారం ఫిబ్రవరి 17, 2025 నుంచి మీరు టోల్ ప్లాజాకు చేరుకున్న తర్వాత 60 నిమిషాల కంటే ఎక్కువ సమయం తీసుకుంటే, ఫాస్ట్ ట్యాగ్ బ్లాక్ అవుతుంది. ఆ సమయంలో చెల్లింపులు జరగవు. అదేవిధంగా ట్యాగ్‌ను టోల్ ప్లాజా వద్ద చూపించిన తర్వాత కనీసం 10 నిమిషాలకు బ్లాక్‌లిస్ట్ చేయబడితే కూడా చెల్లింపులు జరగవు. ఈ కొత్త నియమాల ప్రకారం వినియోగదారులకు 70 నిమిషాల సమయం లభిస్తుంది. దీని ద్వారా వారు తమ ఫాస్ట్ ట్యాగ్ స్థితిని అప్‌డేట్ చేసుకోవచ్చు.వినియోగదారులపై ప్రభావం.ఈ క్రమంలో ఫాస్ట్ ట్యాగ్ నియమాల మార్పు వినియోగదారులపై ఎలా ప్రభావం చూపుతుందనేది ఆసక్తిగా మారింది. మీరు టోల్ ప్లాజాకు చేరుకుని, చివరి క్షణంలో ఫాస్ట్ ట్యాగ్ రీఛార్జ్ చేస్తే, అది మీకు ప్రయోజనం చేకూర్చదు. మీ ట్యాగ్ ముందే బ్లాక్‌లిస్ట్ చేయబడితే, టోల్ ప్లాజా వద్ద రీఛార్జ్ చేసినా, చెల్లింపులు జరగవు. దీని కారణంగా మీరు రెట్టింపు టోల్ ఛార్జీలు చెల్లించాల్సి వస్తుంది.రెట్టింపు ఛార్జీల తగ్గింపుఫాస్ట్ ట్యాగ్ బ్లాక్ లిస్ట్‌లో ఉన్నప్పుడు మీరు టోల్ ప్లాజాను దాటినపుడు రెట్టింపు ఛార్జీలు వసూలు చేస్తారు. ఈ సమయంలో మీరు 10 నిమిషాల ముందు ట్యాగ్ రీఛార్జ్ చేస్తే, మీరు పెనాల్టీ వాపసు పొందవచ్చు. దీనివల్ల మీరు అదనపు ఛార్జీలు చెల్లించకుండా ఉండవచ్చు.ఫాస్ట్ ట్యాగ్ బ్యాలెన్స్ నిర్వహణ..ఈ క్రమంలో కొత్త నియ మాలకు అనుగుణంగా మీరు మీ ఫాస్ట్ ట్యాగ్ బ్యాలెన్స్‌ను మానిటర్ చేసుకోవడం కూడా చాలా ముఖ్యం. మీరు ఇళ్ల నుంచి బయటకు వెళ్లేట ప్పుడు, మీ ఫాస్ట్ ట్యాగ్ బ్యాలెన్స్‌ను చూసుకుని, అవసరమైతే ముందుగానే రీఛార్జ్ చేసుకోవాలి. అలా చేయడం వల్ల కొత్త మార్పులు అమల్లోకి వచ్చినప్పుడు, మీరు రెట్టింపు ఛార్జీల నుంచి తప్పిం చుకోవచ్చు.బ్లాక్ లిస్ట్ స్థితి ఎలా తెలుసుకోవాలి?మీ ఫాస్ట్ ట్యాగ్ బ్లాక్ లిస్ట్ స్థితి తెలుసుకోవడం చాలా అవసరం. దీని కోసం మీరు రవాణా శాఖ అధికారిక వెబ్‌సైట్‌ను సందర్శించవచ్చు. ఆ వెబ్‌సైట్‌లో "ఇ-చలాన్ స్థితిని తనిఖీ చేయండి" లేదా మరో ఆప్షన్‌ను ఎంచుకుని, మీ వాహన రిజిస్ట్రేషన్ నంబర్‌ను నమోదు చేయండి. ఇలా చేసినప్పుడు, మీరు మీ వాహనం బ్లాక్ లిస్ట్‌లో ఉందో లేదో తెలుసుకోగలుగుతారు. కొత్త ఫాస్ట్ ట్యాగ్ నియమాలు అమలు కాకుండా ఉండాలంటే, పైన చెప్పిన నియమాలు పాటించడం తప్పనిసరి. మీరు మీ ఫాస్ట్ ట్యాగ్‌ను గమనించి, ఫ్లైట్స్ లేదా టోల్ స్టేషన్ల వద్ద ప్రయాణించే ముందు 70 నిమిషాల వ్యవధిలో బ్యాలెన్స్ సరిచేసుకోవాలి.

# చౌక రీఛార్జ్ ప్లాన్.. రూ. 108కే 60 రోజుల ప్రయోజనం



దేశంలో ప్రస్తుతం (భారత ప్రభుత్వ టెలికాం సంస్థ) ట్రెండ్ మొదలైందని చెప్పవచ్చు. ఎందుకంటే ఇటీవల మళ్లీ 17 ఏళ్ల తర్వాత ఈ సంస్థ లాభాల్లోకి వచ్చింది. ఈ క్రమంలోనే వినియోగదారులకు తక్కువ ధరల్లో రీఛార్జ్ ప్లాన్‌లను అందిస్తూ తన ప్రత్యేకతను చాటుకుంటోంది. ప్రభుత్వ యాజమాన్యంలో ఉన్న ఈ టెలికాం సంస్థ నిరంతరం వినియోగదారుల అవసరాల మేరకు ప్రత్యేకమైన సేవలను అందిస్తోంది. దేశవ్యాప్తంగా గ్రామీణ ప్రాంతాల్లో కూడా తన సేవలను విస్తరించి, విశ్వసనీయమైన నెట్‌వర్క్ కనెక్షన్లు అందిస్తోంది.60 రోజుల ప్రయోజనం..ప్రస్తుతం %దీూచీూ% ఇటీవల లాంచ్ చేసిన 108 రూపాయల రీఛార్జ్ ప్లాన్ చర్చనీయాంశంగా మారింది. ఈ ప్లాన్ వినియోగదారులకు 60 రోజుల పాటు అద్భుతమైన ప్రయోజనాలను అందిస్తుంది. 108 రూపాయల ప్లాన్ ద్వారా వినియోగదారులు రోజుకు డేటాను పొందుతారు. ఇది 60 రోజుల పాటు లభిస్తుంది. అంటే మొత్తం 60 డేటా వస్తుంది. ఇది ఇంటర్నెట్ సేవలను తరచుగా ఉపయోగించే వారికి మంచి ఆప్షన్ అని చెప్పవచ్చు.అపరిమిత కాల్స్‌తోపాటు..మీరు ఈ ప్లాన్ ద్వారా అపరిమిత వాయిస్ కాల్స్ కూడా పొందుతారు. అంటే మీరు మీ కుటుంబ సభ్యులు, స్నేహితులతో ఎంత కాలం మాట్లాడినా అదనంగా ఛార్జీలు ఉండవు. దీంతోపాటు మీరు 500 కూడా పొందవచ్చు. ఇవి 60 రోజుల పాటు అందుబాటులో ఉంటాయి. మీరు డేటా పూర్తి చేశాక కూడా మీరు ఎలాంటి అధిక ఛార్జీలు ఉండవు. ఈ ప్లాన్‌లో డేటా ఛార్జీలు ప్రతి మీకు సగటున రూ. 0.25 మాత్రమే పడుతాయి.ఇతర కంపెనీలతో పోల్చితేగ్రామీణ ప్రాంతాల్లో నెట్ వర్క్ విస్తరణ ఎక్కువ, కాబట్టి ఈ ప్లాన్ గ్రామీణ ప్రాంతాల వారికి ఎంతో ఉపయోగకరంగా ఉం టుంది. ఇతర ప్రైవేట్ టెలికాం కంపెనీలతో పోలి్చతే ఈ ప్లాన్ చాలా బెటర్ అని చెప్పవచ్చు. ఇతర కంపెనీలు ఈ ధరల్లో ఒక్క ప్లాన్ కూడా అమలు చేయడం లేదు. దీంతో అనేక మంది యూజర్లు ఈ ప్లాన్ పట్ల ఆసక్తి చూపిస్తున్నారు. మీకు మరిన్ని ప్లాన్స్ గురించి వివ రాలు తెలియాలంటే మాత్రం బీఎస్ఎన్ఎల్ తెలుసుకోవచ్చు.

# ఉద్యోగులకు గుడ్ న్యూస్.. ఏప్రిల్ 1 నుంచి కొత్త పెన్షన్ స్కీం అమలు



ఏకీకృత పెన్షన్ స్కీం విషయంలో కేంద్రం గుడ్ న్యూస్ తెలిపింది. ఈ క్రమంలో కేంద్ర ప్రభుత్వం ఏకీకృత పెన్షన్ పథకానికి శనివారం పీఎం నరేంద్ర మోదీ నేతృత్వంలోని మంత్రివర్గం ఆమోదం తెలిపింది. ఈ క్రమంలో కేంద్ర ప్రభుత్వం తన ప్రభుత్వ ఉద్యోగులకు జాతీయ పెన్షన్ పథకం ) కింద ఏకీకృత పెన్షన్ పథకం ఎంపికను అందించింది. ఈ క్రమంలో రాష్ట్రాలకు కూడా అవకాశం ఇస్తున్నట్లు తెలిపారు. ప్రస్తుత కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులు కింద ఎంపికను ఎంచుకోవచ్చు లేదా ఎంపిక లేకుండా ఉద్యోగులకు..అంటే కొత్త పెన్షన్ పథకం ఇప్పటికే ఉన్న ఉద్యోగుల కోసం వర్తిస్తుంది. ఇది పాత పెన్షన్ పథకంజాతీయ పెన్షన్ వ్యవస్థ రెండింటి ప్రయోజనాలను కలిపి తయారుచేశారు. ఇప్పుడు ఉద్యోగులు దీని నుంచి పెన్షన్ పొందుతున్నారు. యూపీఎస్ అనేది ప్రభుత్వ కొత్త పథకం. ఇది ప్రభుత్వ ఉద్యో గులకు కింద ఒక ఎంపికగా అందుబాటులో ఉంటుందని ప్రభు త్వం ప్రకటించింది. జనవరి 24న ప్రభుత్వం నోటిఫై చేసింది. కిందకు వచ్చే కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు వర్తిస్తుందని తెలి పింది.అటల్ బిహారీ వాజ్‌పేయి ప్రభుత్వం ఎన్‌పీఎస్‌ను ప్రవే శపెట్టింది. ఈ క్రమంలో పాత పెన్షన్ పథకం, ప్రయోజనాలను కలిపి తాజాగా రూపొందించారు. ఇది ప్రభుత్వ ఉద్యోగులకు చివరిగా వారు తీసుకున్న జీతంలో 50% పెన్షన్‌గా అందిస్తుంది. ఈ క్రమంలో ఉద్యోగులకు కరువు భత్యం, కుటుంబ పెన్షన్, ఏకమొత్తం చెల్లింపు వంటి ప్రయోజనాలు లభిస్తాయి. కింద వచ్చే ఉద్యోగులకు ఎంచుకునే అవకాశం ఉంటుంది. పదవీ విరమణ చేసిన ఉద్యోగులకు కూడా కింద ప్రయోజనాలను అంది స్తారు.యూపీఎస్ పాత పెన్షన్ పథకానికి చాలా వరకు పోలి ఉంటుంది. ఈ పథకం కింద ఉద్యోగి మరణించిన తర్వాత, పెన్షన్‌లో 60% అతని కుటుంబానికి కుటుంబ పెన్షన్‌గా ఇవ్వబడుతుంది. పదవీ విరమణ సమయంలో, గ్రాట్యుటీతో పాటు, ఉద్యోగులకు ఒకేసారి చెల్లింపు కూడా లభిస్తుంది. ఒక ఉద్యోగి కేంద్ర ప్రభుత్వంలో కనీసం 10 సంవత్సరాలు పనిచేస్తే, అతనికి నెలకు కనీసం రూ. 10,000 పెన్షన్ లభిస్తుంది. ఎం చుకునే ఉద్యోగులు భవిష్యత్తులో పదవీ విరమణ చేసే ఉద్యోగు లతో సమానమైన పాలసీ రాయితీలు, విధాన మార్పులు, ఆర్థిక ప్రయోజనాలు లేదా ఏ విధమైన ప్రయోజనాలను పొం దలేరని నోటిఫికేషన్ స్పష్టం చేసింది.ఎంత మందికి..ఎంచుకునే ఉద్యో గుల పదవీ విరమణ నిధి రెండు భాగాలను కలిగి ఉంటుంది. ఒకటి వ్యక్తిగత నిధి, మరొకటి పూల్ నిధి. వ్యక్తిగత నిధికి ఉద్యోగి, ప్రభుత్వం నుంచి సమాన సహకారం ఉంటుంది. పూల్ ఫండ్‌లో ప్రభుత్వం నుంచి అదనపు సహకారం ఉంటుంది. ఈ నోటిఫికేషన్ ద్వారా 23 లక్షల మంది ప్రభుత్వ ఉద్యోగులకు మ ధ్య ఎంచుకునే అవకాశాన్ని కల్పిస్తుంది. రాష్ట్ర ప్రభుత్వాలకు కూడా ఎంచుకునే ఛాన్స్ ఇస్తుంది. రాష్ట్ర ప్రభుత్వాలు యూపీ ఎస్‌ను ఎంచుకుంటే, లబ్ధిదారుల సంఖ్య దాదాపు 90 లక్షలు కానుంది. యూపీఎస్ ఏప్రిల్ 1,చేయబడుతుంది.

# ఎస్‌బీఐ రిటైల్ లోన్ వినియోగదారులకు గుడ్ న్యూస్.. వడ్డీ రేట్లల్లో కోత!

లోన్ తీసుకున్న వారికి స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా గుడ్ న్యూస్ చెప్పింది. రిజర్వ్ బ్యాంకు రెపో రేటును తగ్గించిన నేపథ్యంలో ఎస్బీఐ కూడా ఎక్స్‌టర్నల్ బెంచ్ మార్క్ ఆధారిత లెండింగ్ రేటును (ఈబీఎల్‌ఆర్), రెపో రేటు ఆధారిత లెండింగ్ రేట్లల్లో(ఆర్‌ఎల్‌ఎల్‌ఆర్) కోత పెట్టింది.ఇంటర్నెట్ డెస్క్: లోన్ తీసుకున్న వారికి స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా గుడ్ న్యూస్ చెప్పింది. రిజర్వ్ బ్యాంకు రెపో రేటును తగ్గించిన నేపథ్యంలో ఎస్బీఐ కూడా ఎక్స్‌టర్నల్ బెంచ్ మార్క్ ఆధారిత లెండింగ్ రేటును (ఈబీఎల్‌ఆర్), రెపో రేటు ఆధారిత లెండింగ్ రేట్లల్లో(ఆర్‌ఎల్‌ఎల్‌ఆర్) కోత పెట్టింది. ఈబీఎల్‌ఆర్‌ను 9.15 శాతం నుంచి 8.90 శాతానికి తగ్గించింది. దీంతో, వినియోగదారులకు లోన్‌లపై వడ్డీ భారం మరింతగా తగ్గనుంది. ఇక సవరించిన వడ్డీ రేట్లు నేటి నుంచీ అమల్లోకి వచ్చాయని బ్యాంకు ఓ ప్రకటనలో తెలిపింది. ఇటీవల ఆర్‌బీఐ రెపో రేటును 6.50 శాతం నుంచి 6.25 శాతానికి తగ్గించిన విషయం తెలిసిందే రెపో రేటు తగ్గడంతో బ్యాంకులు ఈ మేరకు వడ్డీలో కొతను వినియో గదారులకు బదిలీ చేశాయి. అనేక బ్యాంకు తమ రెపో ఆధారిత రేట్లను 25 బేసిస్ పాయింట్ల మేర తగ్గించాయి. కెనరా బ్యాంకు ఆర్‌ఎల్‌ఎల్‌ఆర్‌ను 9.25 శాతం నుంచి 9.00కి తగ్గించింది. కొత్తగా తెరిచే లోన్ అకౌంట్లకు ఈ వడ్డీ రేటు వర్తిస్తుందని





వెల్లడించింది. మూడేళ్లు పూర్తి చేసుకున్న లోన్ అకౌంట్లకూ ఇది వర్తిస్తుందని సంస్థ వెబ్‌సైట్‌లోని ప్రకటనలో పేర్కొంది. బ్యాంక్ ఆఫ్ బరోడా కూడా సవరించిన 8.90 శాతం ఆర్‌ఎల్‌ఎల్‌ఆర్‌ను ఫిబ్రవరి 10 నుంచి అమల్లోకి వచ్చినట్టు పేర్కొంది. బ్యాంక్ ఆఫ్ ఇండియా కూడా ఈ వడ్డీ రేటును 9.35 శాతం నుంచి 9.10 శాతానికి తగ్గించింది. ఈ నెల 11 నుంచి ఇండియన్ ఓవర్సీస్ బ్యాంకు కూడా సవరించిన 9.10 శాతం వడ్డీ రేటును అమల్లోకి తెచ్చింది. ఎమ్‌సీఎల్‌ఆర్, ఆర్‌ఎల్‌ఎల్‌ఆర్ తదితర రేట్ల ఆధారంగా బ్యాంకులు వినియోగదారులకు ఇచ్చే లోన్ల వడ్డీ రేట్లను నిర్ణయిస్తాయన్న విషయం తెలిసిందే. వడ్డీ రేట్లను ఎక్స్‌టర్నల్ బెంచ్‌మార్కుకు అనుసంధానించాలన్న ఆర్బీఐ ఆదేశాల మేరకు 2019 నుంచి బ్యాంకులు ఈబీఎల్‌ఆర్ అమలు చేస్తున్నాయి. రిటైల్ కస్టమర్లకు, ఎమ్ఎస్ఎమ్ఈ సంస్థలకు ఇచ్చే లోన్ల వడ్డీ రేట్లను బ్యాంకులు ఎమ్‌సీఎల్‌ఆర్ ఆధారంగా నిర్ణయిస్తాయి. ఇక అధిక శాతం మంది తీసుకునే ఫ్లోటింగ్ రేట్ ఆధారిత లోన్లను ఆర్‌ఎల్‌ఎల్‌ఆర్ ప్రభావితం చేస్తుంది. ఇందులో హెచ్చుతగ్గుల ఆధారంగా చెల్లించాల్సిన వడ్డీలోనూ మార్పులు కనిపిస్తాయి. ఎమ్‌సీఎల్‌ఆర్‌తో పాటు ఆర్‌బీఐ బేస్ రేటు, ప్రైమ్ లెండింగ్ రేటు ఆధారంగా కనిష్ఠ వడ్డీ రేటును బ్యాంకులు నిర్ణయిస్తాయి.

# గుడ్ న్యూస్.. తగ్గనున్న వంట నూనెల ధరలు

వంట నూనె ధరలు తగ్గనున్నాయోచ్. అయితే వీటి ధరలు ఎప్పుడు తగ్గే అవకాశం ఉంది. ఏంటనే విషయాలను ఇక్కడ చూద్దాం. విదేశీ మార్కెట్లలో నూనె గింజల ధరలు పెరిగినప్పటికీ, దేశీయ మార్కెట్లో పలు రకాల నూనె గింజల ధరలు తగ్గిపోయాయి. శుక్రవారం, దేశీయ మార్కెట్లో దాదాపు అన్ని నూనె గింజల ధరలు పెరిగాయి. కానీ వీటి పంట ఉత్పత్తులు మాత్రం కనీస మద్దతు ధర కంటే తక్కువ ధరలకు అమ్ముడవుతున్నాయి. దిగుమతిదారులు దిగుమతి చేసుకున్న సోయాబీన్ డీగమ్ ఆయిల్‌ను దిగుమతి ఖర్చు కంటే 4-5 శాతం తక్కువ ధరకు అమ్ముతున్నారు. ఇది నిధుల సమస్యల కారణంగా జరుగుతుందని చెబుతున్నారు.సోయాబీన్ కనీస మద్దతు ధర క్వింటాలుకు రూ. 4,892గా ఉంది. కానీ స్పాట్ మార్కెట్‌లో ఈ ధర 15-18 శాతం తక్కువగా, అంటే క్వింటాలుకు దాదాపు రూ. 4,000కి సేల్ చేస్తున్నారు. మరోవైపు పొద్దుతిరుగుడు పంట కంటే 20 శాతం తక్కువ ధరకు అమ్ముడవుతోంది. వేరుశనగ పంట కూడా కంటే 22-23 శాతం తక్కువ ధరకు సేల్ చేస్తున్నారు. అయితే ఆవాల విషయంలో పరిస్థితి కొంత మెరుగ్గా ఉంది. మార్కెట్ డిమాండ్, సరఫరా నియమం ప్రకారం ఈ వ్యాపారం కొనసాగుతోందని అంటున్నారు.వీటి రేట్లు మాత్రం..మరోవైపు గత మూడు రోజుల్లో కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా పత్తి ధరను రూ. 225 పెంచింది. స్పాట్ ధరల్లో బలం ఉన్నప్పటికీ, పత్తి గింజల కేక్ ధరలు గురువారం ఫ్యూచర్స్ ట్రేడ్‌లో దాదాపు అర శాతం తగ్గాయి. నేడు దాదాపు ఒక శాతం తగ్గాయి. హర్యానా, పంజాబ్‌లలో పత్తి విత్తనాల ధరలు ఎక్కువగా ఉన్నందున వీటి ధరలు తగ్గలేదు. ఈ క్రమంలో ప్రస్తుతం దేశీయ మార్కెట్లో నూనె గింజల ధరలు పెరిగినా, పంట ఉత్పత్తులు కనీస మద్దతు ధర కంటే తక్కువ ధరలకు అమ్ముడవుతున్నట్లు కనిపిస్తుంది. ఇది రైతులు ఆర్థికంగా నష్టపోయే పరిస్థితి ఏర్పడుతుంది. ఇలాంటి పరిస్థితుల్లో వంట నూనె ధరలు తగ్గుతాయా లేదా అనే ప్రశ్న వస్తుంది.మరికొన్ని రోజుల్లోఅయితే నూనె గింజల ధరలు తగ్గడం వల్ల, మొదటి దశలో నూనె ఉత్పత్తుల ధరలు కూడా తగ్గుతాయని నిపుణులు చెబుతున్నారు. దీంతోపాటు మార్కెట్లో కొనుగోలు, అమ్మకాల డిమాండ్ ఆధారంగా ఈ ధరలపై ప్రభావం ఉంటుంది. దిగుమతుల ద్వారా వచ్చే నూనె సరఫరా, అంతర్జాతీయ మార్కెట్ పరిస్థితులు కూడా మార్కెట్లో ధరలపై ప్రభావం చూపుతాయని అంటున్నారు. అయితే మరికొన్ని రోజుల్లో మాత్రం వీటి సరఫరా పెరిగి, ధరలు తగ్గే అవకాశం ఉందని మార్కెట్ వర్గాలు చెబుతున్నాయి.



# నిధుల ఉపసంహారణపై ఆర్‌బీఐ ఆంక్షలు.. ఇబ్బంది పడుతున్న కస్టమర్లు



దేశంలోని బ్యాంకింగ్ రంగంలో కొన్ని సందర్భాల్లో అనూహ్య పరిణామాలు చోటు చేసుకుంటాయి. ఇవి సాధారణ ప్రజలకు ఆందోళన కలిగిస్తాయి. ఇప్పుడు కూడా అలాంటిదే జరిగింది. ఎందుకంటే ముంబైకి చెందిన న్యూ ఇండియా కో-ఆపరేటివ్ బ్యా ంక్ కస్టమర్లు కూడా ఇలాంటి సంక్షోభాన్ని ఎదుర్కొంటున్నారు. భారతీయ రిజర్వ్ బ్యాంక్‌ఈ బ్యాంకుపై అనేక కఠినమైన ఆంక్షలు విధించింది. దీంతో కస్టమర్లు తమ సొంత డబ్బును ఉపసంహరించుకోవడానికి అనుమతి లేదని ప్రకటించారు. అయితే ఈ ఆంక్షలు ఎందుకు విధించారు, ఎంటనే విషయాలను ఇక్కడ తెలుసుకుందాం.డిపాజిట్ ఇన్సూరెన్స్ పథకం..రూల్స్ ప్రకారం న్యూ ఇండియా కో-ఆపరేటివ్ బ్యాంక్ ఇకపై కొత్త రుణాలు ఇవ్వడం, పాత రుణాలను పునరుద్ధరించడం, కొత్త డిపాజిట్లను అంగీకరించడం వంటి కార్యకలాపాలను కొనసాగించలేరు. బ్యాంకు ఆర్థిక స్థితి, పర్యవేక్షణ సమస్యలను పరిగణనలోకి తీసుకుని ఈ చర్యలు తీసుకున్నారు. బ్యాంకు ద్రవ్యత పరిస్థితి సంతృప్తికరంగా లేకపోవడం వల్ల డిపాజిటర్ల డబ్బు ప్రమాదంలో పడినట్లు తెలిపింది.ఈ బ్యాంకులో డబ్బు డిపాజిట్ చేసిన కస్టమర్లు, డిపాజిట్ ఇన్సూరెన్స్ పథకం కింద గరిష్టంగా రూ. 5 లక్షల వరకు మాత్రమే క్లెయిమ్ చేసుకోవచ్చు. అయితే ఈ క్లెయిమ్‌లను బ్యాంకుకు సమర్పించాల్సి ఉంటుంది. మార్చి 2024 చివరి నాటికి బ్యాంకులో మొత్తం డిపాజిట్లు రూ. 2,436 కోట్లుగా ఉన్నాయిని వెల్లడించింది.

# బిరుదులన్నీ వ్యక్తి పూజలే!

ఏటా రిపబ్లిక్ దినానికి, 'పద్మ ఎవార్డు'ల పేరుతో, నాలుగు రకాల బిరుదుల్ని కేంద్ర ప్రభుత్వం ప్రకటిస్తుంది. భారత రత్న, పద్మ విభూషణ్, పద్మ భూషణ్, పద్మశ్రీ. ఈ నాలుగు బిరుదుల వరసా చూస్తే, ప్రాచీన కాలంలో ఉండిన నాలుగు వర్ణాల వ్యవస్థ గుర్తుకు వస్తుంది. కానీ, భారత పాలకవర్గాలు రాసుకున్న 1950 నాటి రాజ్యాంగంలో, ప్రభుత్వం బిరుదులు ఇవ్వకూడదనే ఉంది. కానీ, 1954లో, ఈ బిరుదుల్ని అప్పటి ప్రభుత్వం ప్రవేశపెట్టింది. ఈ బిరుదులు రాజ్యాంగంలో రాసుకున్నదానికి విరుద్ధమైనవి కాబట్టి, వీటిని రద్దు చెయ్యాలని అప్పట్లో కొందరు కొన్ని రాష్ట్రాల హైకోర్టులకి వెళ్ళారు. చివరికి, ఐదుగురు జడ్జీల సుప్రీం కోర్టు ధర్మాసనం, "అవి బిరుదులు కావు, 'గౌరవ పురస్కారాలు' ('ఆనరరీ ఎవార్డ్స్'). కాబట్టి అవి రాజ్యాంగానికి విరుద్ధమైనవి కావు" అని తేల్చింది. బిరుదులు కాకపోతే, ఈ ఎవార్డులను పొందినవారిని, "భారత రత్న, ఫలానా", "పద్మ విభూషణ్, ఫలానా", "పద్మశ్రీ, ఫలానా" అని సభల్లోనూ, పత్రికల్లోనూ, సంబోధించడం ఎందుకు? ఆ పురస్కారాలు పొందిన కొందరు తమ లెటర్ హెడ్స్ లోనూ, తమ జీవిత విశేషాల్లోనూ ('బయోడేటా') ఆ ఎవార్డుల్ని చెప్పుకోవడం ఎందుకు? ఇతరులు చెబుతూ ఉంటే ఆనందిస్తూ కూచోడం ఎందుకు? కాబట్టి, గౌరవ పురస్కారాలైనా, బిరుదులైనా, రెండూ సారాంశంలో ఒకటే. ఒక రకంగా అవి పర్యాయపదాలే!దేశంలో మనుషులందరూ సమానులే అని ఒక పక్క చెప్పుకుంటూనే, ఆ దేశంలోనే కొంతమందిని ఎక్కువ సమానులుగా బిరుదులు ఇవ్వడం ఏమిటి? ప్రభుత్వం ప్రకటించినా, తీసుకోవడం ఏమిటి? "అవును, మేము అందరితో సమానం కాము. మేము ప్రత్యేకం! మేము 'పద్మ' బిరుదాంకితులం! అల్లాటప్పాగాళ్ళం కాదు!" అని చెప్పుకోవడం కాదూ? ఏం? "ఎందుకీ గౌరవ పురస్కారాలూ? ఏముందీ? మాకు ఆయా రంగాల్లో పరిస్థితులూ, అవకాశాలూ కుదిరాయి. మాకు చేతనైన పనులు మేము చేశాము. అంతమాత్రాన, తోటి మనుషులనించీ, మమ్మల్ని విడగొట్టి గొప్ప చెయ్యడం ఏమిటి?" అనవద్దా? "నేను ఫలానా రంగంలో కృషి చేసినందుకు గుర్తింపుగా నాకు ఈ పురస్కారం లభించింది. ఇది నా రంగంలో కృషి చేస్తున్నవారందరికీ లభించిన పురస్కారంగా భావిస్తాను" అని ఒకరంటే, "ఇది నా జాతి (కులం) ప్రజలందరికీ దక్కిన గౌరవం" అని ఇంకొకరు అంటారు. అసలీ బిరుదులన్నీ, ఆ సమయానికి ఉన్న ప్రభుత్వానికి అనుకూలంగానో, వ్యతిరేకత లేకుండానో ఉండేవారికే వస్తాయి. పైగా ఆ బిరుదుల కోసం స్వయంగా గానీ, మిత్రుల ద్వారా గానీ, సిఫార్సులూ, పైరవీలూ జరుగుతాయని ఎన్నో వింటాం!



ప్రభుత్వాలు బిరుదులిచ్చినట్టే, కొన్ని ప్రైవేటు సంస్థలు కూడా, ఒక వ్యక్తిని గొప్ప చెయ్యడానికి, కొన్ని బిరుదులిస్తూ ఉంటాయి. ఉదాహరణకి, సినిమా హీరోల విషయంలో: నట సామ్రాట్, నట రత్న, విశ్వవిఖ్యాత నట సార్వభౌమ, మెగాస్టార్, పవర్ స్టార్, రెబెల్ స్టార్... ఇలా రకరకాల బిరుదులున్నాయి. అవన్నీ, ఆ హీరోలతో తీసిన సినిమాలను బాగా అమ్ముడయ్యే సరుకులుగా ప్రచారం చేసుకోవడానికి ఉపయోగించుకుంటారు. అలాగే, కవులకి కూడా కొన్ని రకాల బిరుదులున్నాయి. 'విశ్వ కవి', 'మహా కవి', 'ప్రజా కవి', 'కవి సామ్రాట్', 'కవి రత్న', 'కవి కోకిల', 'కవి రాజు' వగైరాలు. గతంలో అయితే, 'గండపెండేరాలు' తొడిగి, ఏనుగు మీద ఊరేగించడం కూడా చేసేవారు!ఈ బిరుదులూ, ప్రత్యేక గౌరవ పురస్కారాలూ, ఇవన్నీ మనుషుల మధ్య అసమానత్వానికి గుర్తులు. వీటిని ఇచ్చేవారూ, పులకించి పుచ్చుకునే వారూ, వారిని చూసి సమ్మోహితులయ్యేవారూ, 'మాకు రాలేదే' అని బెంగ పడేవారూ...

## కదంబం సింగిల్ మాల్ట్ విస్కీని విడుదల చేసిన అమృత్ డిస్టిలరీస్, మోనికా ఆల్కోబెవ్



**హైదరాబాద్ :** మోనికా ఆల్కోబెవ్ లిమిటెడ్ సహకారంతో అమృత్ డిస్టిలరీస్ జిఎంఆర్ హైదరాబాద్ డ్యూటీ ఫ్రీలో అమృత్ కదంబం విస్కీని అందుబాటులో ఉంచినట్లు వెల్లడించింది. ఈ ఆవిష్కరణ ప్రీమియం ఇండియన్ విస్కీ ప్రపంచంలో ఒక ముఖ్యమైన మైలురాయిని సూచిస్తుంది.ప్రయాణికులకు అమృత్ అత్యుత్తమ సృష్టిలలో ఒకదాన్ని ఆస్వాదించడానికి ఒక ప్రత్యేక అవకాశాన్ని అందిస్తుంది.ఈ సందర్భంగా అమృత్ డిస్టిలరీస్ మేనేజింగ్ డైరెక్టర్ రక్షిత్ ఎన్. జగ్దేల్ మాట్లాడుతూజిఎంఆర్ హైదరాబాద్ డ్యూటీ ఫ్రీలో అమృత్ కదంబం ప్రత్యేక ఆవిష్కరణ, ట్రావెల్ రిటైల్ రంగంలో ప్రత్యేకమైన ఆఫర్‌లను అందించడంలో తమ నిబద్ధతకు నిదర్శనమన్నారు. అమృత్‌ను నిర్వచించే పనితనం, ఆవిష్కరణలకు ఉదాహరణగా కదంబం నిలుస్తుందన్నారు. ప్రపంచ ప్రయాణికులకు చిరస్మరణీయ అనుభవంలో భాగంగా దీనిని పరిచయం చేయడానికి తాము సంతోషిస్తున్నామన్నారు.మోనికా అల్కోబెవ్ లిమిటెడ్ ఎండి అండ్ సీఈఓ కునాల్ పటేల్ మాట్లాడుతూ జిఎంఆర్ హైదరాబాద్ డ్యూటీ ఫ్రీలో అమృత్ కదంబం ఆవిష్కరణకు ప్రత్యేక పంపిణీ భాగస్వామిగా ఉండటం తమకు చాలా ఆనందంగా ఉందన్నారు. అమృత్ విస్కీలకు ప్రపంచవ్యాప్త గుర్తింపు పెరుగుతూనే ఉందన్నారు.
ఈ ప్రతిష్టాత్మక కార్య క్రమ ంలో భాగం కావడం తమకు మరింత సంతోషంగా ఉందన్నారు. అమృత్ కదంబం విభిన్న మిశ్రమం జిఎంఆర్ హైదరాబాద్ డ్యూటీ ఫ్రీ ప్రత్యేక ఆఫరింగ్స్ కు సరైన జోడింపుగా ఉం ద న్నారు. ప్రపంచవ్యాప్తంగా ఉన్న ప్రయాణికులతో దీనిని పంచుకోవడానికి తాము ఎదురు చూస్తున్నామన్నారు.

## బీఎస్ఎన్ఎల్‌కు గోల్డెన్ డేస్
### 17 ఏళ్ల తర్వాత లాభాలు..




భారతీయ టెలికాం మార్కెట్లో పెద్ద మార్పులకు ప్రభుత్వ యాజమాన్యంలోని బీఎస్ఎన్ఎల్ పునాది వేస్తోంది. భారత టెలికాం రంగంలో ప్రస్తుతం బీఎస్ఎన్ఎల్ పెద్ద ఆటగాడిగా తన ప్రయాణాన్ని చాపకింద నీరులాగా విస్తరిస్తోంది. వాస్తవానికి గత ఏడాది ముఖేష్ అంబానీ చిన్న కుమారుడు అనంత్-రాధికా మర్చంట్ వివాహం తర్వాత జియో నెట్‌వర్క్ విపరీతంగా పెంచిన టారిఫ్స్ యూజర్లలో పెద్ద విప్లవాన్ని తీసుకొచ్చాయి. ఇదే సమయంలో సోషల్ మీడియా ఫ్లాట్‌ఫామ్‌లో యూజర్లు ఘర్ వాపసీ అంటూ బీఎస్ఎన్ఎల్‌కి తిరిగి రావాలని పిలుపునిచ్చింది. ఇదే క్రమంలో బీఎస్ఎన్ఎల్ టాటా సహకారంతో దేశవ్యాప్తంగా 4జీ, 5జీ లాంచ్ కోసం అవసరమైన టవర్స్, టెక్నాలజీని నిర్మించుకోవటం యూజర్లలో నమ్మకాన్ని పెంచింది. పైగా తాము టారిఫ్స్ పెంచే ఉద్దేశ్యంలో లేమని కూడా కంపెనీ ప్రతినిధి వెల్లడించారు. జియో, ఎయిర్ టెల్ కంటే 50 శాతం టారిఫ్‌తోనే 4జీ సేవలను అందుబాటులోకి తేవడం కూడా కస్టమర్లను ఆకట్టుకుంటోంది.కేంద్రం చేయూతతో లాభాల బాటలోకి..కేంద్ర ప్రభుత్వం కూడా బీఎస్ఎన్ఎల్ 4జీ విస్తరణ కోసం మరో 6,000 కోట్లను కేటాయించింది. ఈ క్రమంలోనే కంపెనీ దాదాపు 17 సంవత్సరాల తర్వాత ప్రస్తుతం అక్టోబర్-డిసెంబర్‌తో ముగిసిన మూడో త్రైమాసికంలో 262 కోట్ల నికర లాభాన్ని నమోదు చేసినట్లు కేంద్ర కమ్యూనికేషన్ల మంత్రి జ్యోతిరాదిత్య సింధియా వెల్లడించారు. ఒకపక్క వొడఫోన్ ఐడియా భారీ నష్టాల్లో కొనసాగుతున్న వేళ బీఎస్ఎన్ఎల్ మాత్రం లాభాల బాట పట్టడం శుభపరిణామంగా యూజర్లు భావిస్తున్నారు. బీఎస్ఎన్ఎల్ లాభాలకు దారితీసిన పరిణామాలను గమనిస్తే నిరంతరం బీఎస్ఎన్ఎల్ తన సేవలను విస్తరిస్తూ, కస్టమర్ బేస్ పెంచుకునేందుకు చేస్తున్న ప్రయత్నాలు ఫలతవంతంగా మారాయి. సేవల్లో కొనసాగుతున్న మెరుగుదలను ఇది సూచిస్తోంది. డిసెంబర్‌లో కస్టమర్ల సంఖ్య కూడా దాదాపు 9 కోట్లకు పెరిగింది.వేగవంతమైన కనెక్టివిటీ..ఇదే క్రమంలో మొబైల్, ఫైబర్ టు ది హోమ్, లీజుకు ఇచ్చిన లైన్ సర్వీస్ ఆఫర్లలో 14-18 శాతం వృద్ధిని నమోదు చేయటం బీఎస్ఎన్ఎల్ బ్యాక్ టూ గెయిన్స్ కి దారితీసింది.

# నిరుపేదలకు అభయమేదీ?



**చెన్నై:**తమిళ సమాజంలో ఒక సామెత ఉంది: 'ఆకలి దహించివేస్తే మొత్తం పదీ ఎగిరిపోతాయి'. ఇవీ ఆ పది: గౌరవం, వంశం, విద్య, ఔదార్యం, జ్ఞానం, ఉదారత, తపస్సు, సాధన, ధైర్యం, ప్రార్థన.మన ఆధునిక ప్రజాస్వామ్య సమాజంలో ఈ పది మాత్రమే కాదు, ఇంకా ఎన్నో సుగుణాలూ హఠాత్తుగా మాయమైపోతాయి. ఇది సత్యం కాదూ? ఢిల్లీ ఎన్నికలు జరగనున్న తరుణంలోను, బిహార్ ఎన్నికలకు కొన్ని నెలల ముందు ప్రవేశపెట్టిన 202526 ఆర్థిక సంవత్సర కేంద్ర బడ్జెట్‌ను విలోకిస్తే ఆ సత్యం మీకు మరింతగా విశదమవుతుంది.అయితే ప్రభుత్వం ఒక సంవత్సర కాలంలో ఇవ్వగలిగినదంతా, ఎన్నికలలో పాలక పక్షం లబ్ధి పొందగలదనే ఆశాభావంతో, కేవలం కొద్ది మంది వ్యక్తులకు మాత్రమే ఇచ్చిన వార్షిక బడ్జెట్‌ను నేను చాలా చాలా అరుదుగా మాత్రమే చూశాను. గౌరవనీయ ఆర్థిక మంత్రి 202526 కేంద్ర బడ్జెట్‌ను కచ్చితంగా ఆ ఆశాభావంతోనే నివేదించారని నిక్కచ్చిగా చెప్పదలుచుకున్నాను.ప్రజలకు పంపిణీ చేసేందుకు రూ.1, 00,000 కోట్ల కాసుల కాణాచి తనకు అందుబాటులో ఉందని లేదా తాను కనుగొనవలసి ఉందని ఆర్థిక మంత్రి చెప్పారు. ఆమె ఆ భారీ ధనరాశిని 'కనుగొన్నారు'. ఆ సమస్త నిధులను (143 కోట్ల దేశ జనాభాలో) ఆదాయపు పన్ను చెల్లించే 3.2 కోట్ల మందికి ఇచ్చేందుకు ఆమె నిర్ణయించారు. మధ్యతరగతి కుటుంబీకులు, సంపన్నులు, మహా సంపన్నులు, కుబేర సమానులు ఆ 3.2 కోట్ల మందిలో ఉన్నారనేది ఒక అనావశ్యక వివరణ. తమిళ లోకోక్తిని పది సుగుణాలతో పాటు ఆధునిక పరిపాలనా విలువలు అయిన సమ దృష్టి, సామాజిక న్యాయం, సమంజసమైన పంపకం మొదలైన వాటిని కూడా పూర్తిగా గాలికి వదిలివేశారు.బడ్జెట్ రూపకల్పనలో ఉండగా ప్రభుత్వ వార్షికాదాయం తగ్గుదల ఆర్థిక మంత్రిని వేధించింది. కేంద్ర ప్రభుత్వ మొత్తం వసూళ్లకు సంబంధించి 202425 ఆర్థిక సంవత్సర బడ్జెట్ అంచనాల కంటే రూ.60,000 కోట్ల మేరకు తక్కువగా ఉంటాయని ఆర్థిక మంత్రిత్వ శాఖ లెక్కతేల్చింది. మరీ ముఖ్యంగా 2024%-%25 ఆర్థిక సంవత్సర ద్రవ్యలోటును 'మెరుగుపరచాలని' ఆర్థిక మంత్రి ఆశిస్తే, అందుకు ఆర్థిక మంత్రిత్వ శాఖ కనీసం రూ. 43,000 కోట్లను కనుగొనవలసి ఉన్నది. వసూళ్లలో తగ్గుదల భర్తీకి, ద్రవ్యలోటు 'మెరుగుదల'కు అవసరమైన నిధులకు మొత్తం రూ.1,00,000 కోట్లను సమకూర్చుకోవలసి ఉన్నది. ఇదిలావుండగా ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలు సమీపించాయి. ఓటర్లకు భారీ వితరణ చేయదలుచుకుంటే అందుకు అదనపు నిధులు అవసరమవుతాయి. ఆ 'వితరణ' ఆదాయపు పన్నులో కోత రూపేణా ఉండాలని ప్రభుత్వ అత్యున్నత స్థాయిలో నిర్ణయం తీసుకుని ఉంటారు. పన్ను చెల్లింపుదారులలో ఏ వర్గానికి ఆ లబ్ధి చేకూర్చాలి? డొనాల్డ్ ట్రంప్ మహాశయుడు చెప్పినట్టు ప్రతి ఆదాయపు పన్ను చెల్లింపుదారుడు తగ్గింపు లబ్ధి పొందాలి! ఇంకేం, వార్షికాదాయం రూ.7 లక్షల నుంచి రూ.12 లక్షల దాకా ఉన్న వారందరూ ఆదాయపు పన్ను చెల్లించనవసరం లేకుండా నిర్ణయం తీసుకున్నారు. దీనివల్ల ప్రభుత్వానికి రూ.1,00,000 కోట్ల ఆదాయం తగ్గి పోతుందని ఆర్థిక మంత్రి చెప్పారు.ఈ నిర్ణయాల పర్యవసానంగా 202425 ఆర్థిక సంవత్సర వ్యయాలలో కోత పెట్టడం, 202526లో ఇతర వర్గాల పౌరులకు అవసరమైన సహాయాన్ని సమకూర్చడాన్ని నిలిపివేయడం అనివార్యమయింది. దీంతో ఉపాధి హామీ లబ్ధిదారులు (పేదలలో నిరుపేదలు), దినసరి కూలీలు, ఆదాయపు పన్ను చెల్లించని వేతన ఉద్యోగులు, పారిశ్రామిక కార్మికులు, ఎమ్ఎస్ఎమ్ఈలు, గృహిణులు, పెన్షనర్లు, నిరుద్యోగ యువతను పూర్తిగా ఉపేక్షించారు. పెట్టుబడి వ్యయం, రాబడి వ్యయం రెండిటిలోను కోత విధించారు. ఈ నిర్ణయం ఫలితంగా విదేశీ వ్యవహారాలు, మానవ వనరుల అభివృద్ధి, సాంఘిక సంక్షేమం, పట్టణాభివృద్ధి మొదలైన మంత్రిత్వ శాఖలకు ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలోను, రాబోయే ఆర్థిక సంవత్సరాలలోను నిధుల కేటాయింపు గణనీయంగా తగ్గిపోనున్నది. 2025%-%26 ఆర్థిక సంవత్సరంలో కేంద్ర ప్రభుత్వ నికర పన్ను వసూళ్లు 202425లో వలే 11 శాతం చొప్పున పెరుగుతాయని ఆర్థిక మంత్రి విశ్వసిస్తున్నారు! వాస్తవమేమిటి? పీరియాడిక్ లేబర్ ఫోర్స్ సర్వే (పిఎల్ఎఫ్ఎస్) ప్రకారం యువతలో నిరుద్యోగిత 10.2 శాతంగా ఉన్నది. పట్టభద్రుల నిరుద్యోగిత 13 శాతంగా ఉన్నది. ఉపాధి కల్పన పథకాల అమలుకు చేసే వ్యయం ఎనిమిది విధాలుగా నిర్ణయించారు. ఉత్పాదకతతో ముడివడి ఉన్న పెట్టుబడి పథకాలు కూడా ఇందులో ఉన్నాయి. ఉపాధి కల్పన పథకాల అమలుకు అయ్యే వ్యయం రూ.23,318 కోట్లుగా 202425 బడ్జెట్‌లో అంచనా వేశారు. సవరించిన అంచనాల ప్రకారం ఆ వ్యయం కేవలం రూ.20,035 కోట్లు మాత్రమే. ఏతవాతా ఉపాధి కల్పనా కార్యక్రమాలు లక్ష్య పరిపూర్తిలో పూర్తిగా విఫలమయ్యాయని చెప్పక తప్పదు.పీరియాడిక్ లేబర్ ఫోర్స్ సర్వే ప్రకారం వేతన ఉద్యోగులలో పురుషుల నెలసరి వేతనం గత ఏడు సంవత్సరాలలో రూ.12,665 నుంచి రూ.11,858కి పడిపోయింది. అలాగే స్వయం ఉపాధి కార్మికులలో పురుషుల నెలసరి ఆదాయం కూడా గత ఏడు సంవత్సరాలలో రూ.9,554 నుంచి రూ.8,591కి పడిపోయింది. మహిళా ఉద్యోగుల, కార్మికుల ఆదాయాలు కూడా ఇదే విధంగా తగ్గి పోయాయి. కుటుంబ వినియోగంపై సర్వే ప్రకారం నెలసరి సగటు తలసరి వినియోగం గ్రామీణ ప్రాంతాలలో రూ.4,226 కాగా పట్టణ ప్రాంతాలలో రూ.6,996గా ఉన్నది. ఈ సగటు దేశ జనాభా మొత్తానికి వర్తిస్తుంది. కిందిస్థాయిలో ఉన్న 50 శాతం మంది నెలవారీ తలసరి వినియోగ వ్యయం తక్కువ స్థాయిలో ఉన్నది. జనాభాలో కింది స్థాయిలో ఉన్న 25 శాతం నెలవారీ తలసరి వినియోగం మరింత తక్కువగా ఉంటుందని ప్రత్యేకంగా చెప్పనవసరం లేదు.నెలవారీ తలసరి వినియోగం రూ.4,000 నుంచి రూ.7,000 దాకా మాత్రమే ఉంటే, నలుగురు సభ్యులు ఉన్న ఒక కుటుంబం సుఖప్రదంగా ఎలా జీవించగలుగుతుంది? ఈ తలసరి వినియోగ వ్యయంలోనే ఆహారం, విద్యుత్తు, విద్య, ఆరోగ్య భద్రత, అద్దె, రవాణా, అప్పుల చెల్లింపు, వినోద విహారాలు, సామాజిక బాధ్యతలు, అత్యవసర వ్యయాలు మొదలైనవి కూడా భాగంగా ఉన్నాయన్న వాస్తవాన్ని మనం విస్మరించ కూడదు.2030 సంవత్సరం దాకా ఏటా 78.5 లక్షల ఉద్యోగాలను వ్యవసాయేతర రంగాలలో సృష్టించవలసిన అవసరమున్నదని ఆర్థిక సర్వే స్పష్టం చేసింది. గత పదేళ్లుగా మన తయారీ రంగం స్థితిగతులు క్షీణించి పోతున్నాయి. ప్రపంచ బ్యాంకు గణాంకాల ప్రకారం స్థూల దేశీయోత్పత్తిలో మన తయారీరంగం వాటా 2014లో 15.07 శాతం నుంచి 2023లో 12.93 శాతానికి తగ్గి పోయింది. ప్రపంచ వస్తూత్పత్తుల వాణిజ్యంలో చైనా వాటా 28.8 శాతం కాగా, మన దేశం వాటా కేవలం 2.8 శాతం మాత్రమే! నిరుద్యోగ యువజనులు, దినసరి వేతనకార్మికులు, స్వయం ఉపాధి శ్రామికులు అందరికీ అవసరమైన ఉద్యోగాలను మన తయారీరంగం సృష్టించలేక పోతోంది. ప్రభుత్వం ఘనంగా చెప్పే 'మేడ్ ఇన్ ఇండియా' కూడా లక్ష్య పరిపూర్తిలో విఫలమయింది. భారతదేశ ఆర్థిక వ్యవస్థ తగినంత వృద్ధిరేటుతో అభివృద్ధి చెందడం లేదు. ప్రభుత్వ విధానాల (ఫిబ్రవరి 1న ఆర్థిక మంత్రి బడ్జెట్ ప్రసంగంలో ఇవి ప్రతి బింబించాయి) ఫలితంగా చాలా కొద్ది మంది సంపన్నులు, మధ్యతరగతి జనాలు (వీరు మహాఅయితే దేశ జనాభాలో 30 శాతంగా ఉంటారు) మాత్రమే జీవనోల్లాసంతో జీవించగలుగుతున్నారు. మిగతా వారి మాటేమిటి? ఆర్థికంగా కింది స్థాయిలో ఉన్న 50 శాతం మంది ప్రజలకు సంక్షేమాన్ని సమకూర్చవలసిన బాధ్యతను ప్రభుత్వం క్రూరంగా వదిలివేసింది. భారత ఆర్థిక వ్యవస్థ తగినంత వృద్ధిరేటుతో అభివృద్ధి చెందడం లేదు. ప్రభుత్వ విధానాల (ఫిబ్రవరి 1న ఆర్థిక మంత్రి బడ్జెట్ ప్రసంగంలో ఇవి ప్రతిబింబించాయి) ఫలితంగా చాలా కొద్ది మంది సంపన్నులు, మధ్యతరగతి జనాలు (వీరు మహా అయితే దేశ జనాభాలో 30 శాతంగా ఉంటారు) మాత్రమే జీవనోల్లాసంతో జీవించగలుగుతున్నారు.

# మలయాళీ బానిసల న్యాయ ఉద్ఘోష



**కేరళ :**కేరళకు చెందిన పోయ్‌కయిల్ యోహనన్ గొప్ప సంఘ సంస్కర్త. సామాజిక విప్లవకారుడిగా ఆయన అక్కడి బానిస జాతుల అభ్యున్నతి కోసం జీవితకాలం పోరాడాడు. వివిధ సంస్థలను స్థాపించి తన పాటలు, ప్రసంగాల ద్వారా దళిత జన ఐక్యతకు పాటుపడ్డాడు. ఆనాటి బానిస జాతుల వేదనలను తన పాటల ద్వారా వినిపించాడు. ఆయన రాసిన 'నా గురించి ఒక్క అక్షరమూ లేదు' అనే గీతం ఇప్పటికీ అక్కడి జనం గొంతెత్తి పాడుకుంటారు. "ఎన్నో జాతుల గురించి చరిత్రలున్నాయి/ మా గురించి ఎక్కడా ఓ అక్షరం లేదు/ నా జాతి చరిత్ర రాసేందుకు భూమ్మీద ఎవరూ లేరు/ నేల నుంచి ఆకాశం దాకా మమ్మల్ని ద్వేషించేవారే!" అనే పంక్తులు అప్పటి మలయాళీ బానిస జాతుల వేదనను స్పష్టం చేస్తాయి. దేశంలో నేటికీ మారని అణగారిన వర్గాల పరిస్థితులకు అవి అద్దం పడతాయి.బానిస వ్యవస్థ అంటే అమెరికాలో నీగ్రోలే గుర్తుకొస్తుంటారు. అయితే అదే పరిస్థితి కేరళలోని సంస్థానాల్లో ఎంతోకాలం కొనసాగింది. దళిత, గిరిజనులను దొరకబుచ్చుకొని వారిని బానిసలుగా అమ్ముకున్న చరిత్ర కేరళకు ఉంది. అయితే, బ్రిటిష్ పాలనా కాలంలో వివిధ సంస్థానాలు 185060 దశకాల్లో ఈ దురాచారాన్ని రద్దు చేశాయి. అయితే చట్టాలు సామాజిక ఆచరణలోకి ఊరికే రావు. వాటి కోసం సామాజిక ఉద్యమాలు కావాలి. దళితజాతులపై వివక్షను సమాజం లోంచి పెకిలించేందుకు పాటుపడిన కేరళ ఉద్యమకర్తల్లో పోయ్‌కయిల్ యోహనన్ ముందుంటారు. కేరళలోని ఎరవిపేరూరులో యోహనన్ 17 ఫిబ్రవరి 1879న జన్మించాడు. ఆయనది పరయ బానిస కుటుంబం. దళిత క్రైస్తవులపై వివక్షకు నిరసనగా 1909లో ఆయన ప్రత్యక్ష రక్ష దైవసభను స్థాపించాడు. ఈ సభ ద్వారా దిగువజాతులపై జరుగుతున్న మతపర వైపరీత్యాలను తీవ్రంగా వ్యతిరేకించాడు. మతాతీతంగా మనుషులందరిలో దేవుడున్నాడని, మనుషులందరి హితం కోరే మనిషి రూపంలోనే ఉద్భవిస్తాడని ఆయన అనుచరులకు బోధించాడు.సంస్కర్తగా యోహనన్ అణగారిన జాతుల క్షోభ అందరికీ చేరేందుకు కవిత్వాన్ని ఆయుధంగా వాడుకున్నాడు. ఆయన గేయాల్లో దళిత పేదల బాధలు కళ్ళకు కట్టినట్లుగా ఉంటాయి. సామాన్యులకు అర్థమయ్యే రీతిలో, జనభాషలో రాసిన ఆ పాటలు మౌఖికంగా వ్యాప్తి చెంది ఎంతో ప్రాచుర్యాన్ని పొందాయి. "నన్ను బానిస అంటే చర్చికి వెళ్ళాను/ అక్కడా అందరితో సమానంగా నన్ను చూడలేదు/ హిందుత్వపు నీడలో అస్తిత్వాన్ని వెదుకుతూ/ చివరి వరుసలో అనాథగా తిరుగుతున్నాను/ హిందువులు, క్రిస్టియన్లు మమ్మల్ని ఎవరూ తమవారిగా ఒప్పుకోరు/ నా జాతి గురించి చెప్పుకోవడానికి నేను సిగ్గు పడను/ గుండె నిండా వేదనతో నా గాథ ముందుంచుతాను/ జనంలోని క్రూరత్వాన్ని విప్పి చెబుతాను/ అందరి దృష్టిలో ఈ భూమ్మీద నేను శాపగ్రస్త జీవిని/ భూమ్యాకాశాల నడమ నన్నే నిందిస్తారు/ భూమ్మీద అన్నిటిని తీర్చిదిద్దిన దేవుడు/ ఈ వివక్షను ఎలా అనుమతించాడు" అని తన గీతాల్లో ఆయన ప్రశ్నించాడు."దైవమా నన్ను విస్మరించకుము/ భూమ్మీద ఏ ఒక్కరు నన్ను దీవించ లేదు/ భవిష్యత్తులో కూడా జరుగుతుందని ఆశ లేదు/ ఈ భూమ్మీద నన్ను అంగీకరించేవారెవరూ లేరు/ మరెవరు రారు/ నీ భుజాలతో చుట్టేసి నా కన్నీరును తుడువు/ ఈ భూమ్మీద ఎవరికీ చెందని గూటి కోసం వెదుకుతూ వేడుకున్నాడు.

# పరీక్షా ఫలితాలే జీవిత విజయమా?



**ఢిల్లీ :** పరీక్షల సీజన్లలో దేశంలో ప్రతి ఏటా విద్యార్థుల ఆత్మహత్యలు ఆందోళనకరంగా పెరుగుతున్నాయి. అధిక ఒత్తిడి కారణంగా విద్యార్థులు ప్రాణాలు తీసుకుంటున్నారు. నేషనల్ క్రైమ్ రికార్డ్స్ బ్యూరో డేటాపరీక్షా ఫలితాలే జీవిత విజయమా?పరీక్షల సీజన్లలో దేశంలో ప్రతి ఏటా విద్యార్థుల ఆత్మహత్యలు ఆందోళనకరంగా పెరుగుతున్నాయి. అధిక ఒత్తిడి కారణంగా విద్యార్థులు ప్రాణాలు తీసుకుంటున్నారు. నేషనల్ క్రైమ్ రికార్డ్స్ బ్యూరో డేటా ప్రకారం 2022లో మొత్తం 1,70,924 ఆత్మహత్యలు నమోదు కాగా, వాటిలో 7.6 శాతం ఆత్మహత్యలు విద్యార్థులవి. వీటిలో పరీక్షల్లో ఫెయిల్ అవుతామన్న భయంతో చేసుకున్న ఆత్మహత్యలు 2,248. ఈ ఆందోళనకరమైన ధోరణి భారతీయ సమాజాన్ని ఆవరించిన విద్యా ఒత్తిడిని నొక్కి చెబుతుంది.పెరుగుతున్న పరీక్షా ఒత్తిడి సంక్షోభానికి ప్రతిస్పందనగా భారత ప్రభుత్వం 2018లో 'పరీక్షా పే చర్చ' (పీపీసీ)ను ప్రారంభించింది. ప్రతి సంవత్సరం జనవరి / ఫిబ్రవరి నెలల్లో ఈ కార్యక్రమం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో ఎంపిక చేయబడ్డ విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులను ఉద్దేశించి, ఎంపిక చేయబడ్డ ప్రశ్నలకు ప్రధానమంత్రి సమాధానాలిస్తూ ప్రసంగిస్తారు. పరీక్షలకు సంబంధించిన ఒత్తిడిని ఎలా ఎదుర్కోవాలో సలహాలు అందిస్తారు. ఈ సంవత్సరం దాని ఎనిమిదవ ఎడిషన్ కార్యక్రమం ఇటీవలే ముగిసింది. పీపీసీ లక్ష్యం ప్రశంసనీయమైనప్పటికీ, దాని ప్రభావం, ప్రాధాన్యత ప్రశ్నార్థకంగానే ఉన్నాయి.పీపీసీపై ఉన్న ప్రాథమిక విమర్శలలో ఒకటి దాని వనరుల కేటాయింపు. 2022 నుంచి 2024 వరకు మూడేళ్ళకు ఈ కార్యక్రమానికి రూ.62 కోట్ల ఖర్చు అయింది. 2022, 2023 సంవత్సరాలలో ఈ కార్యక్రమానికి రిజిస్టర్ చేసుకొని ఆన్‌లైన్‌లో వీక్షించిన వారికి ప్రశంసాపత్రాలను పంపించారు. దీనికోసం నేషనల్ బుక్ ట్రస్ట్ రూ.28 కోట్లు ఖర్చు చేసింది. ఒక కేంద్రీయ విద్యాలయాన్నీ, ఒక నవోదయ విద్యాలయాన్నీ ఒక ఏడాది పాటు నిర్వహించడానికి అయ్యే ఖర్చు కంటే ఒక పీపీసీ కోసం ఒక ఏడాది పెట్టే ఖర్చు ఎక్కువ. మరొక వైపు నేషనల్ టాలెంట్ సెర్చ్ పరీక్ష ద్వారా పదవ తరగతి పిల్లలకు పీహెచ్‌డీ చదువు వరకు ఇవ్వబడే స్కాలర్‌షిప్ పథకాన్ని రద్దు చేశారు.

# ద్విచక్ర వాహన తనిఖీల్లో గంజాయి పట్టివేత

**-గంజాయి తరలిస్తున్న ఇద్దరుపై కేసు నమోదు చేసిన చెన్నారావుపేట ఎస్సై రాజేష్ రెడ్డి**




**చెన్నారావుపేట: 15 ఫిబ్రవరి**
వరంగల్ జిల్లా,చెన్నారావుపేట మం డలం, లింగగిరి క్రాస్ రోడ్డు వద్ద నమ్మదగిన వ్యక్తుల సమాచారం ప్రకారం ద్విచక్ర వాహ నాలు తనిఖీ చేస్తూ ఉండగా మహబూబాబాద్ జిల్లాకు చెందిన ఇద్దరు వ్యక్తులు అక్రమంగా గం జాయి రవాణా చేస్తూ పట్టుపడ్డారు. వివరాల్లోకి వెళితే మహబూబాబాద్ జిల్లాకు చెందిన బండి శ్రావణ్ కుమార్ మరియు రాకేష్ మహ బూబాబాద్ నుండి వరంగల్ కు శుక్రవారం సాయంత్రం నాలుగు కేజీల గంజాయిని రెండు బ్యాగుల్లో తరలిస్తుండగా సమాచారం ప్రకారం చెన్నారావుపేట పోలీసులు పట్టుకున్నారు. వారి వద్ద నుండి గంజాయి బ్యాగులను, ద్విచక్ర వాహనం స్వాధీనం చేసుకొని ఇద్దరుపై కేసు నమోదు చేసినట్లు చెన్నారావుపేట ఎస్సై రాజేష్ రెడ్డి తెలిపారు.చెన్నారావుపేట మండలంలో గంజాయి సేవించిన, విక్రయించిన కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

# కెసిఆర్ జన్మదిన సందర్భంగా వృక్షార్చన కార్యక్రమం పోస్టర్ ఆవిష్కరించిన నర్సంపేట మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి



**నర్సంపేట నియోజకవర్గం: 15 ఫిబ్రవరి** :వరంగల్ జిల్లా,న ర్సంపేట నియోజకవర్గంలో రేపు అనగా 17 ఫిబ్రవరిన తెలంగాణ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు జన్మదిన సందర్భంగా గ్రీన్ ఇండియా చాలె ంజ్ రూపకర్త మాజీ రాజ్యసభ సభ్యులు జోగినపల్లి సంతోష్ గారి పిలుపుమేరకు శనివారం వృక్షార్చన కార్యక్రమం పోస్టర్ నర్సంపేట మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి ఆవిష్కరించారు.ఈ సందర్భంగా పెద్ది సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ: కెసిఆర్ జన్మదిన సందర్భంగా ఈ గ్రీన్ ఇండియా ఛాలెంజ్ లో భాగంగా లక్ష వృక్షాక్షణ నాటే కార్యక్రమంలో అందరూ కూడా భాగస్వాములు కావాలని, కెసిఆర్ అంటేనే పచ్చదనం, కెసిఆర్ అంటే పల్లె సంస్కృతి సాంప్రదాయం నిలువుటర్థం అని అన్నారు.తెలంగాణ పల్లెలన్నీ పచ్చదనంతో మురిసేటట్టుగా, ఆనాడు తీరొక్క చెట్టు పెట్టి, హరితహారాన్ని ప్రపంచంలోనే ఎక్కువ ప్రాధాన్యత ఇచ్చినటువంటి వ్యక్తి కెసిఆర్ అని, నర్సంపేట నియోజకవర్గంలో గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో మూడు సంవత్సరాలు హరిత మిత్ర అవార్డ్స్ ఈ నియోజకవర్గ ప్రజలు సాధించారని అన్నారు. గ్రీన్ ఇండియా చాలెంజ్ కార్యక్రమంలో నియోజకవర్గ ప్రజలు భాగస్వాములు కావాలని కోరారు.ఈ యొక్క కార్యక్రమాల ద్వారా మంచి వాతావరణాన్ని పెంపొందించడమే కాకుండా ఆరోగ్యపరంగా, ఆరోగ్యపరంగానే, ఎక్కువ వర్షాలు పడడానికి ఉపయోగపడుతుందని ఈ కార్యక్రమంలో అందరూ భాగస్వాములు కావాలని కోరారు.ఈ కార్యక్రమంలో నర్సంపేట నియోజకవర్గ యూత్ కన్వీనర్ శానబోయిన రాజ్ కుమార్, బిఆర్ఎస్వి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మాచర్ల శరత్ చంద్ర, నియోజకవర్గ యువనాయకులు సుంకరి సంతోష్ రెడ్డి, వినయ్ భాస్కర్, దేవోజు హేమంత్, బోడ మురళి నాయక్, మాజీ సర్పంచ్ లావుడ్య తిరుపతి, గండు శ్రీధర్, పొగాకు బాలకృష్ణ, రుదీర్, నల్ల రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

# సొంత ఇంటి కల నిజం చేసేందుకు ఉత్తరాంధ్రలో జికేసి ఇన్ఫ్రా ప్రాజెక్ట్స్

**పార్వతీపురం మన్యం జిల్లా, సాలూరు, ఫిబ్రవరి 15,**మీ దగ్గర సొంతంగా 100 లేదా 150 గజాల స్థలం ఉంటే చాలు మీకు కావలసిన వాస్తు ప్రకారం అందమైన గృహ నిర్మాణం మీ బడ్జెట్ కు అనుగుణంగా 90% బ్యాంకు లోన్ తో నిష్ణాతులైన ఇంజనీర్ల పర్యవేక్షణలో న్యూ ఇండివిజ్యువల్ హౌస్ నిర్మించి ఇవ్వగలమని,పట్టణమైనా,గ్రామమైనా సరే శ్రీకాకుళం, ఉమ్మడి విజయనగరం,విశాఖపట్నం జిల్లాలో సేవలు అందిస్తున్నామని, జికేసి ఎంట్రా ప్రాజెక్ట్స్ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ గోణిదెల కృష్ణ చైతన్య మీడియాకు తెలిపారు.మరిన్ని వివరాల కోసం8639457893,9346303118 నెంబర్లను సంప్రదించగలరు

# సహాయం కోసం ఎదురు చూపులు

**కౌటాల ఫిబ్రవరి 15,**



కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కౌటాల మండలం బోధంపల్లి గ్రామానికి చెందిన కట్ల శ్రీధర్ కుమారుడు రాఖీ అనే 18 సల యువకుడు గత కొన్ని రోజులు పనుల రిత్వి గా బైక్ పై వెళుతున్న క్రమంలో బోధంపల్లి గ్రామ సమీపంలో అదుపు తప్పి కింద పడడంతో, తలకు తీవ్ర గాయాలు కావడంతో బ్రెన్ లో బ్లెడ్ క్లాట్ కావడంతో కోమాలో వెళ్ళిపోయి కంటే బొక్క విరిగింది.హైదారాబాద్ శ్రీయ ఆసుపత్రిలో చికిత్స కోసం ఇప్పటికీ బ్రెన్ సర్జరీకి 10లక్షల 30 వేలరూపాయలు ఖర్చు అయినవి.ఇంకా 7 లక్షల రూపాయలు ఎముకల సర్జరీ కొరకు ఖర్చు అవుతుందని వైద్యులు తెలిపారు.

ఈ నిరు పేద యువకున్ని ఆదుకోవాలని,తమకు తోచిన సహాయాన్ని అందించండి అని,.ఫోన్ పే గూగుల్ పే 7729066993.కట్ల శ్రీధర్ పేరట పే చేయగలేరని కోరుతున్నాము.

# సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ కు ఘన నివాళి




**పార్వతీపురం మన్యం జిల్లా, సాలూరు, ఫిబ్రవరి 15,** గిరిజనుల ఆరాధ్య దైవం సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ సమాజ శ్రేయస్సు కోసం తన ద్వారా పాటలు రచనల ద్వారా ప్రజలను జాగృతం చేయడానికి అనేక ప్రబోధాలను బోధించారని కొనియాడారు.

ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు,గిరిజన సంక్షేమశాఖ మంత్రి గుమ్మిడి సంధ్యారాణి సేవాలాల్ మహారాజ్ చిత్రపటానికి పూలమాల వేసి లంబాడా, బంజారా వేషధారణతో నివాళు లు అర్పించారు.ఈ కార్యక్రమంలో గిరిజన నాయకులు పాల్గొన్నారు.

# వెనుకబడిన విద్యార్థుల పై దృష్టి సారించాలి జిల్లా కలెక్టర్ ఎ.శ్యామ్ ప్రసాద్



**పార్వతీపురం మన్యం జిల్లా :ఫిబ్రవరి 15,** పార్వతీపురం, మన్యం జిల్లాలో పదవ తరగతి చదివే విద్యార్థు లందరూ శత శాతం ఉత్తీర్ణతే లక్ష్యంగా కృషి చేయాలని జిల్లా కలెక్టర్ ఎ.శ్యామ్ ప్రసాద్ ప్రభుత్వ పాఠశాలల ప్రధానో పాధ్యా యులు,ఉపాధ్యాయులకు దిశా నిర్దేశం చేశారు. కొందరు విద్యార్థులు కొన్ని సబ్జె క్టుల్లో వెనుకబడి ఉన్నట్లు గురువారం నిర్వహించిన పల్లెనిద్రలో గమనించడం జరిగిందని అన్నారు. అటువంటి వారందరూ సబ్జెక్టుపై మంచి పట్టు సాధించేలా తీర్చిదిద్దాలని ఉపాధ్యాయులను ఆదేశించారు. విద్యారు ర్థులందరూ ఒకేలా ఉండరని, వారికి అర్థమయ్యే రీతిలో పాఠాలను బోధించాలని కలెక్టర్ ఉద్బోదించారు. క్లస్టర్ ఉపాధ్యాయు లతో పార్వతీపురం మండలం కొత్త వలసలోని కొత్త పోలమ్మ పురపాలక ఉన్నత పాఠశాలలో శనివారం కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ నెల వరకు సిలబస్‌ను పూర్తి చేయడంపై క్లస్టర్ ప్రధాన ఉపాధ్యాయులు, ఉపాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థి విద్యా తీరు విశ్లేషణ ఆధారంగా వారికి తగిన బోధన చేయాలని తెలిపారు. సీ,డీ గ్రేడ్ విద్యార్థులను దత్తత తీసుకొని ప్రత్యేకంగా బోధించాలన్నారు.

# సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ జయంతి ఉత్సవాలో పాల్గొన్న

**జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతరావు**



**జుక్కల్: ఫిబ్రవరి 15**
కామారెడ్డి జిల్లా జుక్కల్ మండల కేంద్రంలో శ్రీశ్రీశ్రీ సంత్ సద్గురు సేవాలాల్ మహారాజ్ 286వ జయంతి ఉత్సవాల్లో పాల్గొన్న జుక్కల్ శాసనసభ్యులు తోట లక్ష్మీ కాంతారావు ప్రత్యేక పూజ కార్యక్రమాల్లో పాల్గొ న్నరు. అనంతరం ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు మాట్లాడుతూ:- బంజారాల ఆరా ధ్య దైవం సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ సమాజ హితం కోసం ఆయన చూపిన మా ర్గం సదా అనుసరణీయమని, సేవాలాల్ మహారాజ్ బోధనలను సమాజంలోకి తీసుకె ళ్లడ ంతో పాటు మన వంతుగా వాటిని పాటించడానికి కృషి చేద్దామని అన్నారు.మనిషిగా పుట్టి మ హర్షిగా మారి, బంజారాల జీవితాల్లో వెలుగులు నింపి.. నేడు అదే జాతి జనుల ద్వారా దైవ త్వాన్ని పొంది పూజింపబడుతున్న ఆదర్శమూర్తి శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ అని కొని యాడారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం, మన ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి గారు బం జారా సమాజ అభివృద్ధికి కృషి చేస్తున్నారన్నారు.ఈ ఉత్సవ కార్యక్రమంలో బంజారా నాయ ుకు లు ,కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రజాప్రతినిధులు,కార్యకర్తలు,ప్రజలు తదితరులు పాల్గొన్నారు..

# రేషన్ అక్రమ వ్యాపారు లకు సవాల్ గా మారిన ఆడియో రికార్డ్

**ఎలాంటి ఆధారాలు లేకుండా ఆడియోలు, వీడియోలు వైరల్ చేస్తే చట్టపరంగా చర్యలు తీసుకుంటాం కౌటాల సీఐ ముత్యం రమేష్**



**సిర్పూర్ టౌన్: ఫిబ్రవరి15,**
కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్ (టి) మండలంలోని బియ్యం స్మగ్లర్ల మధ్య జరిగిన సంభాషణ ఆడియో వైరల్‌గా మారింది.ఈ ఆడియోలో,అధికారులకు డబ్బు లు ఇచ్చినట్లు వారు చర్చించుకున్నారు. అయితే,ఈ ఆరోపణల్లో నిజం లేదని, ఒకవేళ డబ్బులు తీసుకున్నట్లయి తే అక్రమ రవాణాను అడ్డుకునే ప్రయత్నం జరగకపోతుండేదని ప్రజలు వ్యాఖ్యా నిస్తు న్నారు.గతంలో కొన్ని అధికారుల ప్రమేయం ఉండి ఉండవచ్చునని ఊహాగానాలు ఉన్నప్పటి కీ,ప్రస్తుత అధికారులు కఠినంగా వ్యవహరిస్తుండ డంతో స్మగ్లర్లు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలుస్తోంది. దీంతో, వీరు అధికారులపై తప్పుడు ప్రచారం చేసి వారిని మార్పిడి చేయించేందుకు యత్నిస్తున్నట్లు సమాచా రం. తప్పుడు ఆరోపణలపై కఠినచర్యలు కౌటాల సీఐ ముత్యం రమేష్ స్పంది స్తూ, "ప్రజాస్వామ్యంలో ప్రతి ఒక్కరికి తమ అభిప్రాయాలను వ్యక్తం చేసే హక్కు ఉంది. కానీ, ఈ హక్కును దుర్వినియోగం చేసి అధికారుల ప్రతిష్టను దిగజార్చేలా తప్పుడు ఆరోపణలు చేయడం చట్టరిత్యా నేరం. పోలీస్ శాఖను అప్రతిష్టపాలు చేసే వారిని ఉపేక్షించబోమని హెచ్చరించారు.అలాగే అక్రమ రవాణాపై సమాచారం ఉంటే పోలీసులకు తెలియజేయాలని, అత్యవసర సమయంలో 100కు కాల్ చేయాలని సూచించారు.ఈ ఘటన రేషన్ అక్రమ రవాణా దందాలకు ఎదురులేని సవాలుగా మారింది.

## రాష్ట్ర ముఖ్యమంత్రి, ఎమ్మెల్యే చిత్రపటాలకు పాలాభిషేకం

**ఎస్సీ వర్గీకరణ అమలు ఘనత కాంగ్రెస్ పార్టీదే**
**అంబేద్కర్ విగ్రహానికి పూలమాల సమర్పణ**



**మద్నూర్: ఫిబ్రవరి 15,**
కామారెడ్డి జిల్లా మద్నూర్ మండల కేంద్రంలో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహం పూలమాలవేసి అనం తరం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవం త్ రెడ్డి,చిత్రపటానికి రాష్ట్ర మంత్రివర్యులు దామోదర రాజన ర్సింహ, చిత్రపటానికి జుక్కల్ ఎమ్మెల్యే తోటా లక్ష్మి కాంతారావు చిత్రపటానికి పాలాభిషేకం చేశారు.కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంతోనే సామాన్యాయం చేకూరుతుందని ఎస్సీ వర్గీకరణ అమలు ఘనత కాంగ్రెస్ పార్టీదేనని మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుల హన్మండ్లు స్వామి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ధరాస్ సాయిలు, మద్నూర్ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ కుటుంబ సభ్యులు రమేష్,మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు హనుమంత్ యాదవ్, ఇతర నాయకులు పేర్కొన్నారు. ఎస్సీ వర్గీకరణ అమలుకు కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీలో తీర్మానం చేసినందుకు రాష్ట్ర ప్రభుత్వానికి ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో పాలాభిషేకం కార్యక్రమం తో పాటు కృతజ్ఞతలు కార్యక్రమాలు నిర్వహించారు.కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎమ్మార్పీఎస్ నాయకులు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేశారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎంఆర్పిఎస్ నాయకులు ఎస్సీ వర్గీకరణ అమలు ఘనత కాంగ్రెస్ పార్టీ దేనని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు, కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## మండలప్రాథమికొన్నత పాఠశాల కన్నెపల్లి

**సావిత్రి బాయి పూలే అంశం పై విద్యార్థులకు వ్యాసరచనపోటీ**
**మాలి యువజన సంఘము అధ్యక్షులు మోర్లే పాండురంగఆధ్వర్యంలో**



**కొమరం బీమ్ ఆసిఫాబాద్ :ఫిబ్రవరి 15,** :కొమురం భీంఆసిఫాబాద్ జిల్లాసిర్పూర్ నియోజకవర్గం కౌటాల మండలంలోని కన్నెపల్లి గ్రామంలో గల మండలప్రాథమికొన్నత పాఠశాల విద్యార్థులకు ఆ గ్రామ మాలి సంఘం యువజన అధ్యక్షుడు మోర్లె పాండురంగ్ విద్యార్థులను ప్రోత్సహించడం కోసం నేను సావిత్రిబాయి పూలే అనే అంశం పైన వ్యాసరచన పోటీ నిర్వహించడం జరిగింది. ఇలా వ్యాసరచన పోటీ నిర్వహించడం పట్ల మండలప్రాథమికొన్నత పాఠశాల యాజమాన్యం, సిబ్బంది,మరియు గ్రామ ప్రజలు పాండురంగ్ ని అభినందించారు.ఈ కార్యక్రమంలో కన్నేపల్లి గ్రామ యువకులు మరియు మండలప్రాథమికొన్నత పాఠశాల యాజమాన్యం పాల్గొన్నారు.

# కేతువు ఎంట్రీతో ఈ రాశుల వారికి డబ్బే డబ్బు..!



జ్యోతిష్య శాస్త్రంలో కేతువు ఒక ఛాయా గ్రహం.దీనిని దక్షిణ నోడ్ అని కూడా అంటారు. రాహువుతో కలిసి కేతువు చంద్రుని కక్ష్యను కలుస్తుంది.కేతువును అశు భ గ్రహంగా పరిగణిస్తారు. ఇది విపత్తులు, దురదృష్టం, ఆధ్యాత్మిక విషయాలపై ఆసక్తిని సూచిస్తుంది. కేతువు ధనుస్సు మరియు మీన రాశులకు కారకుడు.కేతువు వ్యక్తి యొక్క జాతకంలో ఉన్న స్థానాన్ని బట్టి, దాని ప్రభావం మారుతుంది.కేతువు యొక్క ప్రతికూల ప్రభావాలను తగ్గించడానికి, వివిధ పరిహారాలు ఉన్నాయి.కేతువు గ్రహం సింహ రాశిలోకి ప్రవేశించబోతోంది. దీని కారణంగా మూడు రాశులవారికి చాలా శుభప్రదంగా ఉంటుందని పండితులు చెబుతున్నారు. ఆ మూడు రాశులు ఏంటో ఓసారి పరిశీలిద్దాం.తులా రాశికేతువు గ్రహం సంచారం వల్ల తులా రాశి వారికి శు భప్రదంగా ఉండనుంది. కేతువు అనుగ్రహంతో తులా రాశి వారు అద్భుతమైన లాభాలు కలుగుతాయి. ఈ రాశి వారు ఊహించని విధంగా లాభాలు పొందుతారు. విద్యార్థులు కెరీర్ పరంగా చాలా బాగుంటుందని జ్యోతిష్యులు చెబుతున్నారు.వ్యాపారాల్లో కూడా ఊహించని స్థాయిలో లాభాలు కలుగుతాయి.మేష రాశిమేష రాశివారికి కేతువు అనుగ్రహం పుష్కలంగా ఉండనుంది. ఉద్యోగాలు చేసే వారికి పదోన్నతులు లభిస్తాయి. ఇప్పటి వరకు ఆగిపోయిన పనులు త్వరగతిని పూర్తి అవుతాయి. కెరీర్ పరంగా వస్తున్న సమస్యలు కూడా దూరమవుతాయి.కేతువు అనుగ్రహం వల్ల అద్భుతమైన లాభాలు పొందుతారు.కేతువు ఎఫెక్ట్‌తో అద్భుతమైన లాభాలు పొందే రాశిలో కన్య రాశి కూడా ఒకటి. వీరికి ఉద్యోగంలో పదోన్నతులు

న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

# విశిష్ట సంఖ్య పొందాలంటే ఆధార్ లింక్ ఉన్న ఫోన్ నెంబర్ తప్పనిసరి



**పార్వతీపురం మన్యం జిల్లా,సాలూరు,ఫిబ్రవరి 15,** రైతుల విశిష్ట సంఖ్య తో ఎన్నో ప్రయోజనాలు ఉన్నాయని, తప్పనిసరిగా రైతు సేవా కేంద్రాల వద్ద ప్రతి రైతు తన విశిష్ట సంఖ్యను పొందాలని వ్యవసాయ అధికారి కే. తిరుపతి రావు అన్నారు. కర్రివలస విశ్వనాధపురం రైతు సేవా కేంద్రాలలో రైతుల విశిష్ట సంఖ్య నమోదు రిజిస్ట్రేషన్ ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా రైతులతో మాట్లాడుతూ పిఎం కిసాన్, అన్నదాత సుఖీభవ, ఎరువులు, విత్తనాలు, పంటల భీమా, పంట రుణాలు, సున్నా వడ్డీ పథకాలు వంటి అన్ని వ్యవసాయ పథకాలు పొందాలంటే ప్రతి రైతు తప్పనిసరిగా రైతు సేవా కేంద్రాలకు వెళ్లి రిజిస్ట్రేషన్ చేసుకుని విశిష్ట సంఖ్యను పొందాలని కోరారు చాలామంది రైతులకు ఆధారతో అనుసంధానించబడిన ఫోన్ నెంబర్లు లేవని రైతులు తప్పనిసరిగా మీసేవ సెంటర్లకు లేదా ఆధార్ సెంటర్ కి వెళ్లి తమ మొబైల్ నంబర్ ను ఆధార్ తో అనుసంధానం చేసుకుని తమ యొక్క వన్ బి ఆధార్ నెంబర్లను తీసుకొని గ్రామ వ్యవసాయ సహాయకులను సంప్రదించాలని ఒకటి రెండు నిమిషాలలోనే విశిష్ట సంఖ్య రిజిస్ట్రేషన్ పూర్తవుతుందని కాబట్టి రైతులు తమ బాధ్యతగా రైతు సేవా కేంద్రాలకు వెళ్లాలని కోరారు. ఈ విషయమై గ్రామాలలో విస్తృత ప్రచారం కల్పించాలని గ్రామ వ్యవసాయ సహాయకులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకులు మోహన్ కృష్ణ, మోహన్ కుమార్ పాల్గొన్నారు.

# విద్యార్థులకు వ్యాసరచన పోటీలను నిర్వహించిన మాలి సంఘం యువజన అధ్యక్షుడు



**కొమురంభీమ్ ఆసిఫాబాద్ జిల్లా: ఫిబ్రవరి15,** కొమురం భీం జిల్లా కౌటాల మండలంలోని కన్నెపల్లి గ్రామంలో గల ఎంపియుపిఎస్ స్కూల్ విద్యార్థులకు శనివారం రోజున ఆ గ్రామ మాలి సంఘం యువజన అధ్యక్షుడు మోర్లె పాండురంగ్ విద్యార్థులను ప్రోత్సహించడం కోసం "నేను సావిత్రిబాయి పూలే" అనే అంశం పైన వ్యాసరచన పోటీ నిర్వహించడం జరిగింది. ఇలా వ్యాసరచన పోటీ నిర్వహించడం పట్ల ఎంపియుపిఎస్ స్కూల్ యాజమాన్యం మరియు గ్రామ ప్రజలు పాండురంగ్ ని అభినందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కన్నెపల్లి గ్రామ యువకులు మరియు ఎంపీయుపిఎస్ స్కూల్ యాజమాన్యం పాల్గొనడం జరిగింది.

# వరంగల్ జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు పాఠశాలల్లో విద్యార్థి తల్లిదండ్రుల మరియు ఉపాధ్యాయుల సమావేశాలు ఏర్పాటు

**-ఉప్పరపల్లి పాఠశాలలో నిర్వహించిన సమావేశానికి పరిశీలకులుగా హాజరైన చెన్నారావుపేట తహసిల్దార్ ఫణి కుమార్**




**చెన్నారావుపేట: 15 ఫిబ్రవరి** వరంగల్ జిల్లా,చెన్నారావుపేట మండలం,ఉప్పరపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం విద్యార్థుల తల్లిదండ్రుల మరియు ఉపాధ్యాయుల సమావేశాన్ని నిర్వహిం చారు.ఉప్పరపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయురాలు శ్రీరాం సునీత అధ్యక్షతన నిర్వహించిన సమావేశానికి చెన్నా రావుపేట మండల తహసిల్దార్ ఫణికుమార్ పరిశీలకులుగా పాల్గొన్నారు. శనివారం జిల్లా వ్యాప్తంగా 125 పాఠశాలలో వరంగల్ జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ప్రత్యేక అధికారులను పాఠశాలలలోని వివిధ విషయాల పరిశీలనకు, తల్లిదండ్రుల ఉపాధ్యాయుల సమావేశానికి పరిశీలకులుగా నియమించారు.పదవ తరగతి విద్యార్థులను మరియు తల్లితండ్రులను ఉద్దేశించి జిల్లా పరిశీలకులు, చెన్నారావుపేట తహసిల్దార్ ఫణి కుమార్ మాట్లాడుతూ:పబ్లిక్ పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులు ఒత్తిడిని పక్కన పెట్టి ప్రశాంతమైన వాతావరణంలో తగు జాగ్రత్తలు తీసుకుని పరీక్షలు వ్రాస్తే ఉత్తమ ఫలితాలు సాధించవచ్చున్నారు.విద్యా బోధన చేసిన ఉపాధ్యాయులకు, కష్టపడి చదివిస్తున్న తల్లిదండ్రులకు, పుట్టిన గ్రామానికి ఉన్నతమైన పేరు తీసుకొచ్చే విధంగా పదవతరగతి పరీక్షలు వ్రాయడానికి సిద్ధం కావాలన్నారు.ప్రత్యేక తరగతులకు విద్యార్థులు క్రమం తప్పకుండా హాజరు కావాలన్నారు. ఉపాధ్యాయులు నెల వారి పరీక్షలు నిర్వహించడం, సబ్జెక్టుల వారిగా విద్యార్థుల సందేహాలను నివృత్తి చేయడం చేయాలన్నారు. విద్యార్థిని విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం అందించాలని, వారి ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపాలని తెలిపారు.ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు శ్రీరాం సునీత మాట్లాడుతూ: ఉప్పరపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల అకడమిక్ పరంగానే కాకుండా వివిధ రకాల సహపాఠ్య కార్యక్రమాలలో రాష్ట్రంలోనే ఉత్తమ పాఠశాలగా గుర్తించబడినదని, ఉత్తమ ఫలితాలు సాధించేలా ఉపాధ్యాయులు చొరవ చూపుతున్నారని, విద్యార్థులను ఇప్పటినుండే పదో తరగతి పరీక్షలకు పూర్తిస్థాయిలో సన్నద్ధం చేస్తున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు శశిధర్, సంతోష్ కుమార్, పిన్నింటి బాలాజీ రావు, సిహెచ్.మాధవి, సుందర్, సతీష్ కుమార్, రమాదేవి, స్వప్న, రామకృష్ణ, జాహేద్, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# గిరిజనుల ఆరాధ్య దైవం సేవాలాల్ మహారాజ్: పన్యాల జైపాల్ రెడ్డి ఘనంగా సేవాలాల్ మహారాజ్ జయంతి ఉత్సవాలు

**ఎల్బీనగర్: ఫిబ్రవరి 15 :**సద్గురు శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి సందర్భంగా ఎల్బీనగర్ నియోజకవర్గం కొత్తపేట్ డివిజన్ శివమ్మ నగర్ కాలనీలో నిర్వహించిన శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి ఉత్సవాలకు ముఖ్య అతిథిగా గడ్డిఅన్నారం మార్కెట్ కమిటీ డైరెక్టర్ పన్యాల జైపాల్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా జైపాల్ రెడ్డి మాట్లాడుతూ సేవాలాల్ మహారాజ్ గిరిజన జాతిని జాగృతం చేసిన మహనీయుడని కొనియాడారు. ప్రతి గిరిజనుడు సంత్ సేవాలాల్ మహారాజ్ చూపిన మార్గంలో పయనించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రవీందర్, నందు నాయక్, శ్రీధర్ నాయక్, జితేందర్, సూర్య, రవి, దేవి తదితరులు పాల్గొన్నారు.

# క్రికెట్ జట్టుకు మహా టీవీ న్యూస్ టిషర్ట్ లను అందించిన నియోజక వర్గ జర్నలిస్ట్ రిజ్వాన్ ఉల్లాఖాన్



**సిర్పూర్ టౌన్: ఫిబ్రవరి 15** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా, సిల్పూర్(టి) మండల కేంద్రంలోని క్రికెట్ జట్టుకు మహా న్యూస్ పేరుతో ప్రింటింగ్ చేసి ముద్రించిన టీ షర్టులను సిర్పూర్(టి) నియోజకవర్గ జర్నలిస్ట్ రిజ్వాన్ ఉల్లా ఖాన్ అందించారు. అనంతరం వారు మాట్లా డుతూ! మండల కేంద్రానికి చెందిన క్రికెట్ జట్లు క్రికెట్ మ్యాచ్ ఆడుతున్న సంద ర్భంలో సాధారణ వస్త్ర ధారణలో ఉండడం గమ నించిన జర్నలిస్ట్ రిజ్వాన్ ఉల్లా ఖాన్ తన సొంత డబ్బుతో జర్నలిస్టుగా విధులు నిర్వహిస్తున్న సమస్థ ఎలక్ట్రానిక్ మీడి యా మహా న్యూస్ పేరుతో ప్రింటింగ్ చేసి ముద్రించిన మహా న్యూస్ టీ షర్టులను క్రికెట్ జట్టు16 మందికి పంపిణీ చేశారు.అనంత రం వారు మాట్లాడుతూ! క్రికెట్ జట్లు ఆట పై దృష్టి సారించి,వారి స్ఫూర్తిని ప్రోత్సహిస్తూ,ధైర్యం కల్పి స్తూ,క్రికెట్ మ్యాచ్ తోపాటు వివిధ రకాల క్రెడికరణ శరీరానికి మానసిక ఉల్లా సం కలిగిస్తుందని అన్నా రు.అదేవిధంగా రాను రాను ఇంకా ఎన్నో సేవా కార్య క్రమాలు చేయాలని అన్నారు. మహా న్యూస్ టీ షర్ట్ పంపిణీ కార్యక్రమం లో క్రికెట్ జట్లు తదితరులు పాల్గొన్నారు.

# జేఈఈ మెయిన్స్ లో ఉత్తమ ప్రతిభ కనపరిచిన జాహ్నవి



**కుప్పం బీ ఫిబ్రవరి, 15:**జేఈఈ మెయిన్స్ లో జాహ్నవి ఉత్తమ ప్రతిభ కనబరిచింది. కమతమూరు గ్రామానికి చెందిన వీకే బాలసుబ్రమణ్యం (రాము) కుమార్తె జాహ్న వి కుప్పం పబ్లిక్ స్కూల్ నందు ఎల్కేజీ నుండి పదవ తరగతి వరకు విద్యాభ్యాసం చేసింది. జేఈఈ మెయిన్స్ లో 82 శాతం ఉత్తీర్ణత సాధిం చినందుకు చైర్ పర్సన్ శాంతా నాగరాజ్, ప్రధానోపాధ్యాయులు దమయంతి, ఉపాధ్యా యులు విద్యార్థిని జాహ్నవిని అభినందించారు. పట్టుదలతో విద్యాభ్యాసం చేసి ఉన్నత శి ఖరాలకు ఎదగాలని జాహ్నవిని ఆశీర్వదించారు.

# విద్యార్థుల సమస్యలను తెలుసుకుంటున్న విద్యార్థి నాయకులు

**(పి డి ఎస్ యు) జిల్లా అధ్యక్షులు బాల్ రాజ్**

**టి ఎస్ పి. మావురం శ్రీకాంత్**



**జుక్కల్: ఫిబ్రవరి 15,** కామారెడ్డి జిల్లా జుక్కల్ నియోజకవర్గంలోని పిట్లం, పెద్ద కొడప్గల్ బాలుర షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖ వసతి గృహాలను శనివారం రోజున (పి డి ఎస్ యు) జిల్లా అధ్యక్షులు బాల్ రాజ్, తెలంగాణ స్టూడెంట్ పరిషత్ మావురం శ్రీకాంత్, సందర్శిస్తూ విద్యార్థులతో మమేకమై మీకు ఎటువంటి సమస్యలు ఉన్న విద్యార్థి నాయకులుగా మేము మీ వెంటే ఉన్నామంటూ వారితో మాట్లాడుతూ:- మీకు ఆహార నాణ్యతలో లోపాలు గాని కాలకృత్యాలు తీర్చుకోవడంలో నీటి సమస్యలు గానీ రెగ్యులర్ మెనూ ప్రకారం మీకు భోజన వసతులను అందిస్తున్నారా లేదా అని అడగగా పిట్లం ఎస్సీ బాలుర వసతి విద్యార్థులు మాకు కాలకృత్యాలు తీర్చుకునే విషయంలో, పులిహోర, పప్పు చారు, పులుసు, అసలు బాగోలేదని తాము ఎన్నిసార్లు హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ కి చెప్పినప్పటికీ వాయిదా వేసుకుంటూ విద్యార్థులను ఇబ్బందికి గురిచేస్తున్నారని తమ ఆవేదనను (పి డి ఎస్ యు)బాలరాజ్, టి ఎస్పీ మావురం శ్రీకాంత్ లకు విద్యార్థులు తెలి యజేశారు. పిట్లం మండల కేంద్రంలోని ఎస్సీ హాస్టల్లో విద్యార్థులకు ఉన్న ఇబ్బం దికర పరిస్థితులను షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖ జిల్లా అధికారి గమనించి వెంటనే వారి సమస్యలను పరిష్కరిస్తూ ఈ సమస్యలకు కారణమైన హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్స్ పైన కఠినమైన చర్యలు తీసుకోవాల్సిందిగా డిమాండ్ చేశారు.

# తుకారం తండాలో శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ 286 వ జయంతి వేడుకలు

**బంజారాల ఆరాధ్య దైవం ఆహుని సంభూతుడు శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్**



**సంగారెడ్డి,కంగ్టి ఫిబ్రవరి 15 :** :సంగారెడ్డి జిల్లా కంగ్టి మండల పరిధిలోని బంజారా తండాలలో శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్,286 వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. రాజారామ్ తాండ, ముకుంద నాయక్ తాండ,చందర్ తాండ, తుకారం తాండ,ఎడ్ల రెగడి తాండ,లలో శనివారం నాడు ఘనంగా జయంతి కార్యక్రమం ను చేపట్టారు,అనంతరం సొంత సేవాలాల్ మహారాజ్ శోభాయాత్రను కంగ్టి ఎస్ఐ విజయ్ కుమార్, స్వహస్తములచే ప్రారంభించారు. శుక్రవారం ఆయా గ్రామ ల బంజారా సహొదరులు తమ దేవాలయం మందిరంలో భజన కీర్తనలు నిర్వహించి, జాగరణ చేసారు. శనివారం జయంతి లో భాగంగా శ్రీ సంత సేవాలాల్ మహారాజ్ విగ్రహాన్ని ప్రత్యేక అభిషేకాలు పూజలు మంగళ మహ నీరాంజనాలను భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. అనంతరం అహుని సంభూతుని శోభాయాత్రను మండల కేంద్రంలో బాజా భజంత్రులతో గ్రామ పురవీధులలో ఊరేగింపుగా మందిరానికి చేరుకుని ధూప దీప నైవేద్యాలను సమర్పించారు. అనంతరం మహా అన్న ప్రసాద్ వితరణ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అహునీ సంభూతుడు సేవాలాల్ మహారాజ్ అని అన్నారు.ప్రతి ఒక్కరు వ్యాసనాలకు దూరంగా ఉండాలని, ప్రతి ఒక్కరు తమ పిల్లలకు సంస్కారవంతమైన విద్య,బుద్ధులతో పాటు ఆధ్యాత్మిక చింతనను బోధించాలని అన్నారు. అందరు ఐక్యతతో నడుచుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో తండాల కారోబారి నాయ కులు, మందిరాల పూజారీలు, బంజారా యువజన సంఘాలు,గ్రామస్తులు పాల్గొన్నారు.

# ఎన్నికల కోడ్ ఉల్లాంఘిస్తూ, సమావేశం నిర్వహించిన కోనేరు కోనప్ప పై చట్ట పరమైన చర్యలు

**జిల్లా కలెక్టర్ కు పిర్యాదు బి ఆర్ ఎస్ పార్టీ,సిర్పూర్ నియోజకవర్గం కన్వీనర్ లేండుగురే శ్యాంరావ్ ఆధ్వర్యంలో**

**కొమరం బీమ్ ఆసిఫాబాద్ :ఫిబ్రవరి 15 :** కొమరం బీమ్ ఆసిఫాబాద్ జిల్లాసిర్పూర్ నియోజకవర్గం కౌటాల మండలం లో ఎన్నికల కోడ్ ఉల్లాంఘించి, అనుమతులు లెకున్న సమావేశం నిర్వహించినందుకు కలెక్టర్ కి ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ ఉల్లంఘ నపై ఎన్నికల కోడ్ను ఉల్లంఘించినందుకు, చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, భారత రాష్ట్ర సమితి సిర్పూర్ నియోజకవర్గ కన్వీనర్ లెండుగురే శ్యామ్ రావు జిల్లా కలెక్టర్ కి ఫిర్యాదు చేశారు. ప్రస్తుతం ఆదిలాబాద్, నిజామాబాద్, మెదక్, కరీంనగర్ జిల్లాల పరిధిలో పట్టభద్రులు - ఉపాధ్యాయుల ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా రాష్ట్ర ఎన్నికల కమీషన్ ఎన్నికల కోడ్ను ప్రకటించింది. అయితే, ఈ ఎన్నికల కోడ్ను ఉల్లంఘిస్తూ, సిర్పూర్ నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు కోనేరు కోనప్ప త 14 ఫిబ్రవరి 2025 న,కౌటాల మండల కేంద్రంలో 1,000 మంది అనుచరులతో కలిసి, భవిష్యత్ రాజకీయ కార్యాచరణ, ప్రణాళికల గురించి ర్యాలీ, 6 గంటల పాటు సభను నిర్వహించారు. ఈ సభకు ప్రభుత్వం నుండి ఎలాంటి అనుమతి లభించలేదని మా దృష్టికి వచ్చింది. ఈ సందర్భంగా కోనేరు కోనప్ప ఎన్నికల కోడ్ను ఉల్లంఘించి, ప్రభుత్వ అనుమతి లేకుండా సభను నిర్వహించినందుకు, వారిపై తగిన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేయడం జరిగింది. ఈ విషయంపై త్వరితగతిన సమగ్ర విచారణ చేసి, అవసరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్,బంజారాల ఆరాధ్యదైవం

**ఆహుని సంభూతుడు శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ 286 వ జయంతి**

**సంగారెడ్డి,కంగ్టి,ఫిబ్రవరి 15 :** :సంగారెడ్డి జిల్లా కంగ్టి మండల పరిధిలోని బంజారా తండాలలో శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్,286 వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. రాజారామ్ తాండ, ముకుంద నాయక్ తాండ,చందర్ తాండ, తుకారం తాండ,ఎడ్ల రెగడి తాండ,లలో శనివారం నాడు ఘనంగా జయంతి కార్యక్రమం ను చేపట్టారు,అనంతరం సొంత సేవాలాల్ మహారాజ్ శోభాయాత్రను కంగ్టి ఎస్ఐ విజయ్ కుమార్, స్వహస్తములచే ప్రారంభించారు. శుక్రవారం ఆయా గ్రామ ల బంజారా సహొా దరులు తమ దేవాలయం మందిరంలో భజన కీర్తనలు నిర్వహించి, జాగరణ చేసారు. శనివా రం జయంతి లో భాగంగా శ్రీ సంత సేవాలాల్ మహారాజ్ విగ్రహాన్ని ప్రత్యేక అభిషేకాలు పూజలు మంగళ మహ నీరాంజనాలను భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. అనంతరం అహుని సంభూతుని శోభా యాత్రను మండల కేంద్రంలో బాజా భజంత్రులతో గ్రామ పురవీధులలో ఊరేగింపుగా మంది రానికి చేరుకుని ధూప దీప నైవేద్యాలను సమర్పించారు. అనంతరం మహా అన్న ప్రసాద్ వితరణ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అహునీ సంభూ తుడు సేవాలాల్ మహారాజ్ అని అన్నారు.ప్రతి ఒక్కరు వ్యాసనాలకు దూరంగా ఉండాలని, ప్రతి ఒక్కరు తమ పిల్ల లకు సంస్కారవంతమైన విద్య,బుద్ధులతో పాటు ఆధ్యాత్మిక చింతనను బోధిం చాలని అన్నారు. అందరు ఐక్యతతో నడుచుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో తండాల కా రోబారినాయకులు,మందిరాలపూజారీలుబంజారాయువజనసంఘాలు,గ్రామస్తులు పాల్గొన్నారు.

# ఘనంగా సేవాలాల్ జయంతి వేడుకలు

**ఓదెల : ఫిబ్రవరి 15** పెద్దపెల్లి జిల్లా ఓదెల మండలం లంబాడి తండ గ్రామంలో జై సేవా లాల్ మహారాజ్ 285వ జయంతి సందర్భంగా ఉద్యమ కారుల పోరం ఆధ్వర్యంలో భగవంతుని దర్శనం చేసుకొని మా ఉద్యమ కారుల ఆశ యాలు నెరవరాలని కోరుకుంటూ, ఆనాడు గిరిజనులకు ఎంతో గాను ఆరాధ్య దైవం అయినటువంటి సేవాలాల్ మహారాజ్ గిరిజనల హక్కుల కోసం అనేక పోరాటాలు చేసిన లంబాడీల కృషి మరువలేనిది అన్నారు. ఈ కార్యక్రమంలో ఉద్యమకారుల జిల్లా అధ్యక్షులు,పెద్దపెల్లి జిల్లా
మాజీ మార్కెట్ చైర్మన్ గుండేటి ఐలయ్య యాదవ్, సింగిల్ విండో డైరెక్టర్ గుగోతుల పరిష నాయక్,మాజీ డైరెక్టర్ భూక్య సేవినాయక్, గుగోలోతు లక్ష్మణ్,మాజీ కార్పొరేషణ్ మెంబర్ గు గులోతు స్వామి, రాజు బానోత్ తుకారాం, కుమార్, సంజయ్ కుమార్,బానోత్ రాజ కుమార్,గట్టు రాము, నిమ్మ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# భోగ్ బండారో కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించిన చిన్న బంజర తండావాసులు

**గార్ల :ఫిబ్రవరి 15,:**బంజారాల ఆరాధ్య దైవం శ్రీ శ్రీశ్రీ సంత్ సేవలాల్ మహారాజ్ జయంతిని పురస్కరిం చుకొని బానోత్ మోతిలాల్ ఆధ్వర్యంలో చిన్న బంజారా గ్రామపంచాయతీలోని హనుమాన్ టెంపుల్ నందు భోగ్ బండారో కార్యక్రమాన్ని ఘ నంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న బంజారా సేవా సమితి వ్యవస్థాపకులు, ఐక్యరాజ్యసమితి సభ్యులు జోగ్రామ్ తేజావత్ సేవాలాల్ మహారాజ్ జీవిత చరిత్రను, బంజారాల చరిత్రను ఉద్దేశించి మాట్లాడుతూ సేవాలాల్ మహారాజ్ బానిస బతుకుల విముక్తికై పోరాడి బంజారాలను ఒక తాటిపైకి తీసుకొచ్చి,ఎదురూండి పోరాడే ధైర్యాన్ని, బంజారా జాతి తలెత్తుకుని తిరిగేలా ప్రతి బంజారాల జీవితంలో వెలుగు నింపిన త్యాగమూర్తి మన సేవాలాల్ మహారాజ్ అని గ్రామస్తులకు తెలిపారు. సేవాలాల్ మహారాజ్ ఆశయాలమేరకు పార్టీలకు అతీతంగా గ్రామస్తులంతా ఐక్యమ త్యంతో ఉండి ప్రభుత్వాలతో కొట్లాడి అభివృద్ధి పనులు చేయించుకొ నే విధంగా ముందుకు సాగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బానోత్ పంచిరామ్,మోతిలాల్, బాలు, తులసీదాస్, రమేష్,రామల్, లక్ష్మణ్, హరి,రమేష్, భాను,సురేష్ బిచ్చ,నరేష్,ప్రశాంత్, చారి, వీరభద్రం, సైదులు, మహేష్, కుర్ర హేమ,హిరాలాల్, మానిచంద్, చాంద్మల్, బాలాజీ, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు

# నేషనల్ అథ్లెటిక్స్ లో మెడల్ సాధించిన మలోత్ సింధుని అభినందించిన జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్.

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఫిబ్రవరి 15 :** కొత్తగూడెం నేషనల్ అథ్లెటిక్ 4x100 రీలే లో బ్రాంజ్ మెడల్ సాధించిన బానోత్ సింధు ని అభినందించిన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ మరియు 25,000/- ప్రోత్సాహకం అందించారు.ఈ కార్యక్రమంలో జిల్లా యువజన మరియు క్రీడల శాఖ అధికారి ఎం.పరంధామరెడ్డి,జిల్లా ఒలింపిక్ అసోసియేషన్ అధ్యక్షులు డాక్టర్ జి.యుగంధర్ రెడ్డి,అథ్లెటిక్ అసోసియేషన్ జిల్లా సెక్రటరీ కె.మహీధర్,ఒలింపిక్ అసోసియేషన్ జిల్లా ఉపాధ్యక్షులు వై.వెంకటేశ్వర్లు,కోచ్ మల్లికార్జున్,రాము పాల్గొన్నారు.

# కీర్తిశేషులు కుంజ రాఘవమ్మ పార్థివదేహానికి నివాళులు అర్పిస్తున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు పూనెం శ్రీనివాస్

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ) ఫిబ్రవరి 15 :** యల్లగుంటలో కీ,,శేలు కుంజ. రాఘవమ్మగారి పార్థివ దేహానికి నివాళులు అర్పిస్తున్న కాంగ్రెస్ పార్టీనాయకులు పూణెం.శ్రీనివాస్, మైనారిటీ జిల్లా సెక్రటరీ ఎండి.గౌస్ పాషా, దళిత ఉద్యమ నాయకులు అంతడపుల.కృష్ణ, మాజీ సర్పంచ్ తాటి.పద్మ, కుంజా.సూరిబాబు తదితరులు పాల్గొన్నారు.

# మైత్రి సివిల్ కన్స్ట్రక్షన్ లిజనింగ్ వర్క్స్ ఆఫీసును ప్రారంభించిన అరికెపూడి గాంధీ

**(కూకట్ పల్లి :**కూకట్ పల్లి ఆల్విన్ కాలనీ డివిజన్ ఎల్లమ్మబండ లో దాసరి రాహుల్ ప్రదీప్ బుల్లెట్ రవి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన మైత్రి కన్స్ట్రక్షన్స్ లిజనింగ్ వర్క్స్ ఆఫీస్ ను శనివారం స్థానిక కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ తో కలిసి ప్రారంభించారు.

# బుమ్రా కోసం రోహిత్ త్యాగం..

## అనుకున్నది సాధించిన బీసీసీఐ



రోహిత్ శర్మ.. అటు బ్యాటర్‌గా, ఇటు సారథిగా దూసుకెళ్తున్నాడు. బ్యాట్‌తో మ్యాజికల్ నాక్స్ ఆడుతూనే.. కెప్టెన్‌గానూ జట్టును విజయపథాన నడిపిస్తున్నాడు. అయితే కెప్టెన్‌గా అతడు ఈ స్థాయిలో సక్సెస్ అవడంలో చాలా మంది ఆటగాళ్ల పాత్ర ఉంది. విరాట్ కోహ్లీ నుంచి మహ్మద్ షమి వరకు కీలక ప్లేయర్లంతా రాణించడం వల్లే ఇది సాధ్యం అవుతోంది. అయితే హిట్‌మ్యాన్ ట్రంప్‌కార్డ్ మాత్రం జస్‌ప్రీత్ బుమ్రానే. ప్రత్యర్థుల బెండు తీసేందుకు పేసుగుర్రాన్ని బాగా వాడుకుంటూ వస్తున్నాడు రోహిత్. అయితే ఇప్పుడు బుమ్రా వంతు వచ్చిందని తెలుస్తోంది. ఇన్నాళ్లూ జస్‌ప్రీత్ సేవల్ని వినియోగిస్తూ వచ్చిన హిట్‌మ్యాన్.. ఇప్పుడు అతడి కోసం త్యాగానికి సిద్ధమయ్యాడని ప్రచారం జరుగుతోంది. తనకు అండగా నిలబడిన సలార్ కోసం వరద సారథ్యాన్ని వదిలేయనున్నాడని వినిపిస్తోంది.కొత్త కెప్టెన్!బుమ్రాను టెస్టులకు రెగ్యులర్ కెప్టెన్‌గా నియమించాలని బీసీసీఐ ఫిక్స్ అయిందట. త్వరలో జరిగే ఇంగ్లండ్ టూర్‌లో బుమ్రా నాయకత్వంలోనే లాంగ్ ఫార్మాట్ బరిలోకి దిగనుందట టీమిండియా. ఇప్పటివరకు సారథిగా కొనసాగుతూ వచ్చిన రోహిత్‌ను ఇక మీదట టెస్టులకు దూరంగా ఉంచుతారట. కేవలం వన్డేల్లోనే అతడ్ని కంటిన్యూ చేయాలని భావిస్తున్నారట. ఈ విషయం రోహిత్‌కు కూడా చెప్పారని.. అందుకు అతడు ఓకే చెప్పాడని క్రికెట్ వర్గాల్లో వినిపిస్తోంది. చాంపియన్స్ ట్రోఫీ తర్వాత నుంచి హిట్‌మ్యాన్ వన్డేలకే పరిమితం అవుతాడని సమాచారం. స్నేహితుడు బుమ్రా కోసం అతడు సారథ్యంతో పాటు తన స్థానాన్ని త్యాగం చేస్తున్నాడని తెలుస్తోంది.టెస్టులకు గుడ్‌బై!ఆసీస్ టూర్‌లో గాయపడిన బుమ్రా కోలుకున్నా పూర్తి ఫిట్‌నెస్ సాధించలేదు. బీసీసీఐ తలచుకుంటే అతడ్ని చాంపియన్స్ ట్రోఫీలో ఆడించేదట. కానీ ఇకపై బుమ్రా సేవల్ని ఎక్కువగా టెస్టులకే వినియోగించాలని భావిస్తోందట. అతడ్ని ఆ ఫార్మాట్‌కు పూర్తి స్థాయి సారథిగా నియమించాలని అనుకుంటోందట. అందుకే రిస్క్ వద్దనే ఉద్దేశంతో చాంపియన్స్ ట్రోఫీకి బుమ్రాను దూరంగా ఉంచినట్లు పుకార్లు వస్తున్నాయి. అటు రోహిత్ వన్డేల్లో దుమ్మురేపుతున్నా టెస్టుల్లో వరుసగా విఫలమవుతున్నాడు. కెప్టెన్సీలో తేలిపోతూ విమర్శల పాలవుతున్నాడు. మరోవైపు వైస్ కెప్టెన్ బుమ్రా సూపర్బ్ ఆటతీరుతో ప్రశంసలు దక్కించుకుంటున్నాడు. దీంతో అతడి చేతిలో టెస్ట్ టీమ్ ఫ్యూచర్ సేఫ్ అనే ఉద్దేశంతో బీసీసీఐ ప్రపోజల్‌కు హిట్‌మ్యాన్ ఓకే చెప్పాడని సమాచారం. ఇది తెలిసిన నెటిజన్స్.. రోహిత్ నిస్వార్థపరుడని..

# రోహిత్, కోహ్లి.. బీసీసీఐ తిరస్కరణకు

## గురైన ఆ క్రికెటర్ ఎవరు?



ఈ సంవత్సరంలో అతిపెద్ద అంతర్జాతీయ క్రికెట్ ఈవెంట్ చాంపియన్స్ ట్రోఫీ. మరొక్క ఐదు రోజుల్లో ఈ టోర్నీ మొదలు కానుంది. ఇలాంటి సమయంలో టీమ్ ఇండియాకు సంబంధించిన కొన్ని విషయాలు వెలుగులోకి వస్తున్నాయి. ఆటగాళ్లకు బీసీసీఐ విధించిన టెన్ కమాండ్ మెంట్స్ తర్వాత జరుగుతున్న మొదటి టోర్నీ ఇదే కావడంతో కాస్త ప్రాధాన్యం సంతరించుకుంది.టెన్ కమాండ్ మెంట్స్ ప్రకారం.. ఆటగాళు ఖాళీ సమయంలో దేశవాళీ టోర్నీల్లో పాల్గొనాలి. మరొక ప్రధాన నిబంధన ఏమంటే.. విదేశీ టూర్ల సందర్భంగా ఫ్యామిలీని అనుమతించడం. అయితే, విదేశీ టూర్లు 40 రోజులకు మించితే భార్యా, పిల్లలను అనుమతిస్తామని బీసీసీఐ చెప్పింది. కానీ, చాంపియన్స్ ట్రోఫీ 3 వారాలే జరగనుంది.నిబంధనల ప్రకారం దుబాయ్ లో జరుగుతన్న చాంపియన్స్ ట్రోఫీకి ఆటగాళ్ల ఫ్యామిలీలను అనుమతించే అవకాశం లేదు. అయితే, తనను మినహాయించాలని ఓ సీనియర్ ఆటగాడు బిసిసిఐని అడిగాడు. కానీ దీనికి బీసీసీఐ నిరాకరించినట్లు సమాచారం.అంతర్జాతీయ పర్యటనలకు కుటుంబ సభ్యులను క్రమంతప్పకుండా తీసుకెళ్లే సీనియర్ ఆటగాళ్లు విరాట్ కోహ్లి, కెప్టెన్ రోహిత్ శర్మ మాత్రమే. కోహ్లి భార్య అనుష్కశర్మ, రోహిత్ భార్య రితికా సజ్దేహ్ తరచూ స్టేడియంలలో కనిపిస్తారు. ఫ్యామిలీలకు అనుమతి నేపథ్యంలో బీసీసీఐ నిరాకరణ నేపథ్యంలో ఆ సీనియర్ ఆటగాడు ఎవరా? అనే చర్చ జరుగుతోంది.

ఆ సీనియర్ ఆటగాడు తమ స్టార్ డమ్, బోర్డును ప్రభావితం చేసే ఉద్దేశంతో కుటుంబాలను తీసుకెళ్లేందుకు అనుమతి అడిగి ఉంటారని నెటిజన్లు అభిప్రాయ పడుతున్నారు.

# అభిషేక్ శర్మకు సన్‌రైజర్స్ బంపరాఫర్..

## ఓకే అంటే రాత మారిపోతుంది



ప్రతిభ ఉన్నోడికి ఒక్క అవకాశం చాలు.. కుంభస్థలం కొట్టడానికి, చరిత్ర తిరగరాయడానికి, నవశకాన్ని ఆరంభిం చడానికి.. జస్ట్ ఒక్క చాన్స్ చాలు. టీమిండియా యంగ్ ఓపెనర్ అభిషేక్ శర్మకు ఇది సరిగ్గా సరిపోతుంది. అతడు తనకు దొరికిన ప్రతి అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటూ చెలరేగుతున్నాడు. వరుసగా బిగ్ నాక్స్‌తో టీమిండియాలో తన స్థానాన్ని పదిలం చేసుకునే దిశగా పరుగులు పెడుతున్నాడు. రీసెంట్‌గా ఇంగ్లండ్‌తో సిరీస్‌లో 37 బంతుల్లో సెంచరీ బాదేసి తానే ఫ్యూచర్ స్టార్‌నని నిరూపించుకున్నాడు. అలాంటోడికి మరో లక్కీ చాన్స్ వరించింది. అదేంటో ఇప్పుడు చూద్దాం..అభిషేక్‌కే ఎందుకంటే..?అభిషేక్ శర్మకు సన్‌రైజర్స్ హైదరాబాద్ ఫ్రాంచైజీ బంపరాఫర్ ఇచ్చిందని తెలుస్తోంది. ఐపీఎల్-2025లో ఎస్‌ఆర్‌హెచ్‌కు వైస్ కెప్టెన్‌గా అభిషేక్‌ను ఎంపిక చేశారని సమాచారం. అభిషేక్‌కు కావ్యా పాప వైస్ కెప్టెన్సీ ఆఫర్ ఇచ్చిందని క్రికెట్ వర్గాల్లో జోరుగా వినిపిస్తోంది. అదిరిపోయే ఆరంభాలు అందిస్తూ టీమ్ విజయాల్లో కీలకంగా మారడం, నిలకడగా పరుగులు చేయడం, గేమ్ అవేర్‌నెస్, ఒంటిచేత్తో ఫలితాన్ని తారుమారు చేయడం, ఎలాంటి పరిస్థితుల్లోనైనా ప్రశాంతంగా ఉంటూ ఆటపై ధ్యాస పెట్టడం, తోటి ఆటగాళ్లతో కలిసిపోవడం లాంటి లక్షణాలు వైస్ కెప్టెన్సీకి అభిషేక్ బెస్ట్ చాయిస్‌గా నిలబెట్టాయని తెలుస్తోంది. కొత్త కెప్టెన్?సన్‌రైజర్స్ సారథి ప్యాట్ కమిన్స్ ప్రస్తుతం చీలమండ గాయంతో బాధపడుతున్నాడు. ఇప్పటికే చాంపియన్స్ ట్రోఫీ నుంచి తప్పుకున్న కంగారూ స్టార్.. ఐపీఎల్ కొత్త సీజన్‌లోనూ ఆడటం అనుమానంగా మారింది. దీంతో వచ్చే సీజన్ కోసం కొత్త కెప్టెన్‌తో పాటు వైస్ కెప్టెన్‌ను ఎంపిక చేసే పనిలో పడిందట ఎస్‌ఆర్‌హెచ్. అందులో భాగంగానే అభిషేక్‌కు వైస్ కెప్టెన్సీ ఇవ్వాలని భావిస్తున్నట్లు ప్రచారం జరుగుతోంది.

ఒకవేళ అతడికి గానీ ఆ పోస్ట్ ఇస్తే క్రమంగా సారథ్యం అలవాటు అవుతుంది. ఆ తర్వాత నేరుగా కెప్టెన్ అవ్వొచ్చు. అంతర్జాతీయ మ్యాచుల్లో మరింత నిలకడగా ఆడుతూ పోతే భారత్‌కూ భవిష్యత్తు సారథి అయ్యే అవకాశం ఉందని సోషల్ మీడియాలో నెటిజన్స్ అంటున్నారు. మరి.. అభిషేక్ రాత మారుతుందేమో చూడాలి.

# టీమిండియాకు అతడో టార్చ్‌బేరర్..

## అశ్విన్ ఆసక్తికర వ్యాఖ్యలు



టెస్టుల్లో ఆ మధ్య తడబడిన భారత్.. తనకు అచ్చొచ్చిన వైట్‌బాల్ క్రికెట్‌లో తిరుగులేని ఆధిపత్యం చూపిస్తోంది. ఇటీవల ఇంగ్లండ్‌తో జరిగిన టీ20 సిరీస్, వన్డే సిరీస్‌లను అలవోకగా కైవసం చేసుకుంది. పొట్టి సిరీస్‌ను 4-1తో సొంతం చేసుకున్న మెన్ ఇన్ బ్లూ.. టీ20 సిరీస్‌ను 3-0తో క్లీన్‌స్వీప్ చేసింది. ముఖ్యంగా వన్డేల్లో ఇంగ్లీష్ టీమ్‌పై ప్యూర్ డామినేషన్ చూపించింది రోహిత్ సేన. బౌలింగ్, బ్యాటింగ్, ఫీల్డింగ్.. ఇలా అన్ని విభాగాల్లోనూ అదరగొట్టింది. ఈ గెలుపుతో దొరికిన కాన్ఫిడెన్స్‌తో చాంపియన్స్ ట్రోఫీకి సన్నద్ధం అవుతోంది. ఈ తరుణంలో దిగ్గజ స్పిన్నర్ రవిచంద్రన్ అశ్విన్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు. అతడు ఏమన్నాడంటే..

స్వార్థం లేని సారథి!టీమిండియాకు రోహిత్ శర్మ ఎంతో కీలకమని అన్నాడు అశ్విన్. అతడు జట్టుకు ఇరుసు లాంటోడని చెప్పాడు. బ్యాటర్‌గా, సారథిగా అతడు టీమ్‌ను నడిపించే తీరు, గెలిపించే విధానం, నెక్స్ట్ లెవల్‌కు తీసుకెళ్లిన పద్ధతి అద్భుతమని ప్రశంసల్లో ముంచెత్తాడు అశ్విన్. భారత జట్టుకు హిట్‌మ్యాన్ ఓ టార్చ్‌బేరర్ అని మెచ్చుకున్నాడు. అతడో నిస్వార్థమైన క్రికెటర్ అని.. రోహిత్‌లో ఈ విషయమే తనకు చాలా ఇష్టమన్నాడు మాజీ ఆఫ్ స్పిన్నర్. స్వార్థం లేదు గనుకే అతడు వన్డేల్లో టీ20 మాదిరిగా బ్యాటింగ్ చేస్తున్నాడని.. పవర్‌ప్లేతో పాటు ఏ ఓవర్‌నూ లెక్కచేయకుండా ఫుల్ అగ్రెసివ్ మోడ్‌లో ఆడుతున్నాడని చెప్పుకొచ్చాడు. అందుకే అతడు గ్రేట్!'రోహిత్‌లో స్వార్థం లేదు. టీమ్ కోసమే అతడు ఆడతాడు. జట్టు గెలుపు కోసం మైలురాళ్లను పక్కనబెట్టి అగ్రెసివ్‌గా బ్యాటింగ్ చేస్తున్నాడు. రికార్డులను అతడు పట్టించుకోడు. అందుకే నేను అతడ్ని అంతగా గౌరవిస్తా. సారథి ఎలా ఆడాలో అతడు చూపిస్తున్నాడు. అందరూ ఆ బాటలో నడిచేలా చేస్తున్నాడు. ఆటగాళ్ల కంటే ఆట గొప్పదనేది అతడి విశ్వాసం. అందుకే ఎప్పటికప్పుడు గేమ్‌కు తగ్గట్లు తనను తాను మార్చుకొని నిస్వార్థంగా ఆడుతూ ముందుకెళ్తున్నాడు. ఔట్, నాటౌట్, యావరేజ్, రికార్డ్స్.. ఇలాంటివి పట్టించుకోకుండా టీమ్ కోసమే ఆడుతున్నాడు. అందుకే అతడు గ్రేట్' అని అశ్విన్ చెప్పుకొచ్చాడు. అతడు జట్టుకు ఊపిరి అంటూ ప్రశంసల్లో ముంచెత్తాడు.

# బీసీసీఐకి భారీగా బొక్క పెట్టిన స్టార్ బ్యాటర్..

## ఖర్చు తడిసి మోపెడు

భారత క్రికెట్ ఎన్నడూ లేనంతగా ఈ మధ్య తెగ వార్తల్లో నిలిచింది. దానికి వరుస ఓటములు ఒక కారణమైతే, మరొకటి ఆటగాళ్ల వ్యవహార శైలి అనే చెప్పాలి. న్యూజిలాండ్, ఆస్ట్రేలియాతో జరిగిన టెస్ట్ సిరీస్‌ల్లో భారత్ దారుణ పరాభవాలు మూటగట్టుకుంది. ఈ రెండు సిరీస్‌ల్లో అట్టర్ ఫ్లాప్ అయిన కొందరు సీనియర్లు జట్టులో నుంచి తప్పుకోకుండా పట్టుకొని వేలాడటం కూడా వివాదాస్పదంగా మారింది. ముఖ్యంగా కంగారూ సిరీస్ ఓటమితో టెస్టుల్లో టీమిండియా ప్రతిష్ట మసకబారింది. ఎన్నో డిస్కషన్స్, కాంట్రవర్సీలకు దారితీసిన ఈ సిరీస్‌కు సంబంధించి మరో ఆసక్తికర విషయం వెలుగులోకి వచ్చింది. అదేంటో ఇప్పుడు చూద్దాం..



ఇష్టానుసారం..భారత క్రికెట్ బోర్డుకు కొందరు సీనియర్లు భారీగా బొక్క పెట్టారనే ప్రచారం నడుస్తోంది. బోర్డుకు ఖర్చు తడిసి మోపెడు అయ్యేలా చేశారట బడా స్టార్లు. ఆసీస్ టూర్‌లో అవసరం లేకపోయినా కొందరు ఆటగాళ్లు భారీగా లగేజీలు తీసుకెళ్తూ బోర్డు ఖజానాకు లక్షల్లో నష్టం కలిగించారట. ఒక ఆటగాడైతే ఏకంగా 250 కిలోల విలువైన లగేజీని ఆ టూర్ నుంచి స్వదేశానికి తీసుకొచ్చాడట. ఆ పర్యటనలో 27 బ్యాగుల్ని తనతో ఉంచుకున్నాడట. అందులో కొన్ని బ్యాగులు అతడి ఫ్యామిలీకి చెందినవైతే, మరికొన్ని అసిస్టెంట్స్‌వని తెలుస్తోంది. ఇందులో అతడి సొంత లగేజీ 17 బ్యాగులు అని సమాచారం.ఒక్కడు చేసిన తప్పుకు..!ఆస్ట్రేలియాలో 5 టెస్టులు ఆడింది భారత్. అందులో భాగంగా ప్రతి మ్యాచ్‌కు ఒక సిటీ నుంచి మరో సిటీకి ప్రయాణించారు ఆటగాళ్లు. ఈ సమయంలో వాళ్ల లగేజీని కూడా తమతో పాటే తీసుకెళ్లారు. సదరు స్టార్ ప్లేయర్ కూడా తన భారీ లగేజీని క్యారీ చేశాడట. భారీ మొత్తంలో ఉన్న అతడి లగేజీ కోసం బీసీసీఐ లక్షల్లో చార్జీలు కట్టిందని సమాచారం.

# ఐపీఎల్ ఫ్యాన్స్‌కు షాకింగ్ న్యూస్..


## డబ్బులు కట్టకపోతే అంతే సంగతులు



అఫీషియల్‌గా షెడ్యూల్ ప్రకటించనప్పటికీ ఎప్పటిలాగే మార్చి

ఏడాది మొత్తంలో ఎన్ని టోర్నమెంట్లు ఉన్నా క్రికెట్ లవర్స్ ఫోకస్ మాత్రం ఐపీఎల్ మీదే ఉంటుంది. వేసవిలో నెలన్నర పాటు ఈ మెగా లీగ్ అందించే వినోదం అంతా ఇంతా కాదు. సాయంత్రం నుంచి రాత్రి వరకు ఫ్యాన్స్‌కు ఫుల్ ఎంటర్‌టైన్‌మెంట్ అనే చెప్పాలి. స్థానిక ఆటగాళ్ల నుంచి ఇండియా స్టార్స్, ఇంటర్నేషనల్ ప్లేయర్లు అందరూ కలసి ఆడుతుంటూ చూసేందుకు రెండు కళ్లు చాలవంటే నమ్మండి. ఒకప్పుడు టీవీల్లో మాత్రమే క్యాష్ రిచ్ లీగ్ మ్యాచులు చూసేవారు. అయితే ఇప్పుడు ఓటీటీ యాప్స్ ద్వారా భారీ సంఖ్యలో స్ట్రీమింగ్ చేస్తున్నారు. కానీ ఇకపై ఇది సాధ్యం కాకపోవచ్చు. ఐపీఎల్ స్ట్రీమింగ్ విషయంలో కొత్త అప్‌డేట్ ఏంటో ఇప్పుడు చూద్దాం..ఐపీఎల్ కొత్త సీజన్‌కు మరో నెల రోజుల వ్యవధి మాత్రమే ఉంది. ఇంకా నెల మూడో వారంలో టోర్నమెంట్ ప్రారంభవం అవడం ఖాయంగా కనిపిస్తోంది. అయితే మెగా లీగ్‌కు ముందు అభిమానులకు షాకింగ్ న్యూస్. ఈసారి ఐపీఎల్ మ్యాచుల్ని ఉచితంగా చూడటం కష్టమేనని తెలుస్తోంది. ఇక మీదట ఐపీఎల్ మ్యాచులు చూడాలంటే జేబుకు భారీగా చిల్లు పడాల్సిందేనని సమాచారం. దీనికి కారణం టోర్నీ మ్యాచుల్ని ఫ్రీగా స్ట్రీమింగ్ చేస్తూ వచ్చిన జియో సినిమా.. హాట్‌స్టార్‌తో మెర్జ్ కావడమేనని తెలుస్తోంది.సబ్‌స్క్రిప్షన్ తప్పనిసరి!ఐపీఎల్ ప్రసార హక్కుల్ని జియో సినిమా ఏకంగా 3 బిలియన్లు చెల్లించి మరీ దక్కించుకుంది. 2023 నుంచి రెండేళ్ల పాటు మ్యాచుల్ని ఫ్రీగా స్ట్రీమింగ్ చేసింది. అయితే ఇటీవల జియోలో హాట్‌స్టార్ విలీనం అయింది. ఇవి రెండూ కలసి జియోహాట్‌స్టార్ అనే కొత్త అందిస్తున్నాయి.

# చాంపియన్స్ ట్రోఫీ ఫుల్ స్క్వాడ్స్.. ఆ 3 జట్లతో భారత్‌కు యమా డేంజర్



ప్రతిష్టాత్మక చాంపియన్స్ ట్రోఫీకి టైమ్ దగ్గర పడుతోంది. ఐసీసీ ట్రోఫీ కోసం మరో నాలుగు రోజుల్లో మహా సంగ్రామం మొదలుకానుంది. ఈసారి భారత జట్టు హాట్ ఫేవరెట్‌గా కనిపిస్తోంది. వన్డే వరల్డ్ కప్-2023 రన్నరప్ కావడం, టీ20 ప్రపంచ కప్-2024ను గెలుచుకోవడం, ఈ ఫార్మాట్‌టో తిరుగులేని రికార్డు ఉండటం, టీమ్ నిండా స్టార్లు ఉండటం, ఇంగ్లండ్‌ను చిత్తు చేసి దూకుడు మీద ఉండటంతో భారత జట్టును టైటిల్ ఫేవరెట్‌గా ఎక్స్‌పర్ట్స్ అంచనా వేస్తున్నారు. అయితే రోహిత్ సేనకు ప్రధానంగా 3 జట్లతో యమా డేంజర్ ఉందని హెచ్చరిస్తున్నారు. మరి.. ఆ మూడు జట్లు ఏవి? అసలు ఏయే టీమ్ ఫుల్ స్క్వాడ్ ఎలా ఉంది? అనేది ఇప్పుడు చూద్దాం..ఆదమరిస్తే అంతే సంగతులు!చాంపియన్స్ ట్రోఫీలో భారత్ ఉన్న గ్రూప్‌లోనే బంగ్లాదేశ్, చిరకాల ప్రత్యర్థి పాకిస్థాన్, ప్రమాదకర న్యూజిలాండ్ ఉన్నాయి. ఇందులో పాక్ డేంజరస్‌గా కనిపిస్తోంది. ఆ టీమ్ ఈ మధ్య వన్డేల్లో బాగా పెర్ఫార్మ్ చేస్తోంది. దానికి తోడు సొంతగడ్డపై టోర్నీ జరుగుతుండటం, తమ దేశంలో ఆడేందుకు భారత్ నో చెప్పడంతో కసి మీద ఉంది. అందుకే ఆ టీమ్‌తో రోహిత్ సేన జాగ్రత్తగా ఉండాలి. అలాగే ఫేవరెట్లు ఆస్ట్రేలియా, ఇంగ్లండ్, న్యూజిలాండ్‌తోనూ మనకే డేంజరే.

కమిన్స్ సహా పలువురు స్టార్లు లేకపోయినా కంగారూలను తక్కువ అంచనా వేయడానికి లేదు. మనతో సిరీస్ ఓడిపోయారని ఇంగ్లీష్ టీమ్‌ను లైట్ తీసుకోలేం. కివీస్ కీలక మ్యాచుల్లో ఎలా ఆడుతుందో చెప్పాల్సిన పని లేదు. ఈ నేపథ్యంలో భారత్‌తో పాటు ఈ నాలుగు జట్ల స్క్వాడ్స్ ఒకసారి పరిశీలిద్దాం..

భారత్:రోహిత్ శర్మ (సారథి), శుబ్‌మన్ గిల్, విరాట్ కోహ్లీ, శ్రేయస్ అయ్యర్, కేఎల్ రాహుల్, రిషబ్ పంత్, హార్దిక్ పాండ్యా, అక్షర్ పటేల్, వాషింగ్టన్ సుందర్, కుల్దీప్ యాదవ్, హర్షిత్ రాణా, మహ్మద్ సిరాజ్, అర్ష్‌దీప్ సింగ్, రవీంద్ర జడేజా, వరుణ్ చక్రవర్తి.

న్యూజిలాండ్:మిచెల్ శాంట్నర్ (కెప్టెన్), మైకేల్ బ్రేస్‌వెల్, మార్క్ చాప్‌మన్, డెవాన్ కాన్వే, లాకీ ఫెర్గూసన్, మ్యాట్ హెన్రీ, టామ్ లేథమ్, డారిల్ మిచెల్, విల్ రూర్కీ, గ్లెన్ ఫిలిప్స్, రచిన్ రవీంద్ర, కేన్ విలియమ్సన్, నాథన్ స్మిత్, విల్ యాంగ్, జేకబ్ డఫ్ఫీ.

న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

# ఇండస్ట్రీలో ఇలాంటి చెత్త సినిమా మరొకటి రాదు..!

ఇటీవల కాలంలో సినిమా స్థాయి పెరిగింది. ఇండియన్ సినిమాలు సైతం అంతర్జాతీయ స్థాయిలో సత్తా చాటుతున్నాయి. అయితే కొన్ని సినిమాల్లో కంటెంట్ లేకపోయినప్పటికీ భారీగా నిర్మించి చేతులు కాల్చుకుంటున్నారు. భారీ బడ్జెట్‌తో నిర్మించబడి, అంచనాలకు తగ్గకుండా వసూళ్లు చేయలేకపోయిన సినిమాలు చాలానే ఉన్నాయి. శంకర్ దర్శకత్వంలో కమల్ హాసన్ నటించిన 'భారతీయుడు 2' సినిమా భారీ బడ్జెట్‌తో నిర్మించబడింది. అయితే, అంచనాలకు తగ్గకుండా వసూళ్లు చేయలేకపోయింది. కోలీవుడ్ స్టార్ హీరో సూర్య నటించిన 'కంగువా' సినిమా కూడా భారీ బడ్జెట్‌తో నిర్మించబడింది. అయితే, బాక్సాఫీస్ వద్ద విఫలమైంది. రామ్ చరణ్ తాజాగా నటించిన గేమ్ ఛేంజర్ సైతం బాక్సాఫీస్ వద్ద డిజాస్టర్‌గా నిలిచింది. ఈ సినిమా రూ.250 కోట్లకుపైగానే



నిర్మాతకు నష్టాలను మిగిల్చింది. అయితే బాలీవుడ్ చరిత్రలోనే 'బాంబే వెల్వెట్'సినిమా అతి పెద్ద బిగ్ డిజాస్టర్‌గా నిలిచింది. అనురాగ్ కశ్యప్ దర్శకత్వం వహించిన ఈ సినిమాలో రణబీర్ కపూర్, అనుష్క శర్మ ,కరణ్ జోహార్ ప్రధాన పాత్రలలో నటించారుకై కై మీనన్, మనీష్ చౌదరి, వివన్ షా , సిద్ధార్థ బసు సహాయక పాత్రలలో కనిపించారు. ఈ చిత్రం 15 మే 2015న విడుదలైంది. చరిత్రకారుడు జ్ఞాన్ ప్రకాష్ రాసిన "ముంబై టేబుల్స్" పుస్తకం ఆధారంగా ఈ సినిమా రూపొందించబడింది.

ఈ చిత్రం 1969లలో బొంబాయి నేపథ్యంలో సాగుతుంది. ఒక సాధారణ వ్యక్తి ఎలా గొప్ప వ్యక్తిగా ఎదగాలని కలలు కంటాడు, దాని కోసం ఎలాంటి పరిస్థితులనైనా ఎదుర్కుంటాడు అనేది కథాంశం. ఈ సినిమా విమర్శకుల నుండి మిశ్రమ సమీక్షలను అందుకుంది. దీంతో బాక్స్ ఆఫీస్ వద్ద భారీ నష్టాలను చవిచూసింది. రవీనా టాండన్, చేశారు.

# ఎట్టకేలకు అల్లుడి కోరిక తీర్చిన చిరు.. అభిమానులకు పండగే

టాలీవుడ్‌లో హీరోల్లో ప్రతి ఒక్కరూ చిరంజీవితో స్క్రీన్ షేర్ చేసుకోవాలని, డైరెక్టర్లు అయితే ఆయనతో ఒక సినిమా అయినా డైరెక్ట్ చేయాలనుకుంటారు. అలా ఎదురుచూసే వాళ్లు లెక్కలేనంత మంది ఉంటారు. ఆ క్యూలైన్‌లో మెగా మేనల్లుడు సాయిధరమ్ తేజ్ కూడా ఉన్నాడు. బ్రో సినిమాతో పవన్‌లో స్క్రీన్ షేర్ చేసుకున్న ఆయన మెగాస్టార్ చిరంజీవితోనూ స్క్రీన్ షేర్ చేసుకోవాలని ఎప్పటి నుంచో కలలు కంటున్నాడు. ఇప్పటికీ అతని కల నెరవేరబోతోంది. ఎట్టకేలకు చిరంజీవి సినిమాలో నటించే అవకాశం సాయి దుర్గ తేజ్ అందుకున్నారు. మామా అల్లుళ్ళు ఇద్దరూ కలిసి సిల్వర్ స్క్రీన్ మీద సందడి చేసేందుకు రెడీ అయ్యారు. ఇప్పటికే షూటింగ్ కూడా మొదలైంది. అయితే, ఇక్కడ ఒక చిన్న ట్విస్ట్



ఉంది. సాయి దుర్గా తేజ్ ఫుల్ లెంగ్త్ రోల్ చేయడం లేదు. అతిథి పాత్రలో సందడి చేయబోతున్నారు. చిరంజీవి హీరోగా రూపొందుతున్న చిత్రం 'విశ్వంభర' వశిష్ఠ మల్లిడి దర్శకత్వం వహిస్తున్నారు. ఇందులో ఓ అతిథి పాత్రలో తేజ్ చేస్తున్నారు. ప్రస్తుతం హైదరాబాద్ సిటీలో మామా అల్లుళ్ల మీద సన్నివేశాలను తెరకెక్కిస్తున్నారు. వచ్చే వారం కూడా మూడు నాలుగు రోజులు చిత్రీకరణ చేయనున్నారని తెలిసింది. చిరంజీవి మీద శోభిత మాస్టర్ కొరియోగ్రఫీలో ఇంట్రడక్షన్ సాంగ్ తీస్తున్నారు. బహుశా... ఆ పాటలో మామా అల్లుళ్ళు సందడి చేసే అవకాశం ఉంది. 'విశ్వంభర'లో చిరంజీవి సరసన త్రిష, ఆషికా రంగనాథ్ నటిస్తున్నారు. ఇషా చావ్లా, సురభి, రమ్య పసుపులేటి తదితరులు ఇతర కీలక పాత్రల్లో నటిస్తున్నారు. యువి క్రియేషన్స్ పతాకం మీద నిర్మిస్తున్నారు.

# ఆకర్షిస్తోన్న మరపురాని మహానటి విగ్రహం

తెలుగు చిత్రసీమలోనే కాదు యావత్ దక్షిణాదిని తన అభినయంతో ఆకట్టుకున్న మహానటి సావిత్రిఅభిమానులు మరచిపోలేకున్నారు. ఈ నాటికీ ఆమె నటించిన చిత్రాలు బుల్లితెరపై ప్రత్యక్షమైతే చాలు కళ్ళప్పగించి చూసే అభిమానులున్నారు. ముఖ్యంగా సావిత్రి నటించిన "పెళ్ళిచేసిచూడు, దేవదాసు, మిస్సమ్మ, మాయాబజార్, గుండమ్మకథ, రక్తసంబంధం" వంటి చిత్రాలు టీవీలో ప్రసారమవుతుంటే ఆమె ఆరాధకులు పులకించి పోతూ తిలకిస్తుంటారు. ఇలాంటి దృశ్యాలు తెలుగునాట కోకొల్లలు కనిపిస్తాయి. 'మహానటి' అన్న మాటను ఇంటిపేరుగా మార్చుకున్న ఏకైక నటి సావిత్రి అంటే అతిశయోక్తి కాదు. ఎన్నెన్నో మరపురాని పాత్రల్లో సావిత్రి అభినయం జనాన్ని ఎంతగానో అలరించింది. అయితే సావిత్రికి ఒక్కటంటే ఒక్క 'పద్మ' అవార్డు కూడా లభించక పోవడం విచారకరం. ఈ నాటికీ సావిత్రి అభిమానులను ఆ విషయం వేధిస్తూనే ఉంటుంది. ప్రభుత్వ అవార్డుల కన్నా ప్రేక్షకుల రివార్డులే మిన్న అంటూ ఉండేవారు సావిత్రి. ప్రేక్షకులకు సావిత్రిపై ఉన్న అభిమానం, అలాగే తనను ఆదరించేవారి పట్ల ఆమెకున్న గౌరవం ఈ నాటికీ కొనసాగుతూనే ఉందని చెప్పవచ్చు. తెలుగునాట ఏ నటికి దక్కనటువంటి గౌరవం సావిత్రికే దక్కుతూ ఉండడం మరింత విశేషం! ఇప్పటికే సావిత్రి గౌరవార్థం కొన్ని విగ్రహాలు వెలిశాయి. మరికొన్ని



చోట్ల కూడా సావిత్రి విగ్రహాలను ఏర్పాటు చేసే ప్రయత్నంలో ఉన్నారు అభిమానులు. ఈ నేపథ్యంలో సావిత్రి జన్మస్థలమైన గుంటూరు జిల్లా చినరావూరు నెలకొల్పిన సావిత్రి నిలువెత్తు విగ్రహానికి సంబంధించిన ఓ ఫోటో నెట్టింట నాట్యం చేస్తోంది. ఆ పిక్ చూసిన సావిత్రి అభిమానులు ఎంతగానో పులకించి పోతున్నారు. అంతేకాదు, కొందరు చినరావూరుకు వెళ్ళి ఆ విగ్రహాన్ని చూసి రావాలనీ ఆశిస్తున్నారు.

ఆ మాటకొస్తే గతంలోనే గుంటూరులో సావిత్రి నిలువెత్తు విగ్రహాన్ని ఆవిష్కరించారు. ఇప్పటికీ గుంటూరు వాసులను, అక్కడకు వెళ్ళిన వారిని ఆ విగ్రహం ఆకర్షిస్తూనే ఉంటుంది.

గుంటూరు నాజ్ సెంటర్ ఐలాండ్ లో ఏర్పాటయిన సావిత్రి ఏడడుగుల విగ్రహం అభిమానులకు ఓ మధురానుభూతిని పంచుతూనే ఉంది. 2018లో ఈ విగ్రహాన్ని అప్పటి ఆంధ్రప్రదేశ్ మంత్రి డాక్టర్ కోడెల శివప్రసాద్‌ఆవిష్కరించారు. అంతకు ముందు అంటే 2012లో విజయవాడ తుమ్మలపల్లి కళాక్షేత్రంలో సావిత్రి 'బస్ట్ సైజ్' విగ్రహాన్ని నెలకొల్పారు. సావిత్రి నట వారసురాలుగా పేరొందిన ప్రఖ్యాత నటి వాణిశ్రీ చేతుల మీదుగా ఆ విగ్రహావిష్కరణ సాగింది. ఈ రెండు విగ్రహాలు తెలుగువారికి సుపరిచితం కాగా, కొన్ని నెలల క్రితం మచిలీపట్నం పార్లమెంట్ సభ్యుడు వల్లభనేని బాలశౌరి చినరావూరులో సావిత్రి విగ్రహాన్ని నెలకొల్పారు. ప్రస్తుతం అందరినీ ఆకర్షిస్తూ సాగుతోన్న పిక్ ఈ విగ్రహానికి సంబంధించినదే! ఇక్కడే కాదు సావిత్రికి ఎనలేని పేరుప్రఖ్యాతులు సంపాదించి పెట్టిన మద్రాసు నగరంలోనూ ఓ విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని అక్కడి తెలుగువారు భావిస్తున్నట్టు సమాచారం. అది అలా ఉంచితే, సావిత్రి నటజీవితం నాటకరంగం నుండి ఆరంభమయింది. తెనాలి పలు నాటకాల్లో సావిత్రి నటించి అలరించారు. ఆ తరువాతే చిత్రసీమలో అడుగుపెట్టా రామె. తమ తెనాలి నుండి ప్రఖ్యాతి గాంచిన పలువురి విగ్రహాలను ఏర్పాటు చేస్తున్నారు తెనాలికి చెందిన కళాభిమానులు. అలా తెనాలి నుండి విజయవాడకు వెళ్ళే మార్గంలోని కాలువపై విగ్రహాలను నెలకొల్పారు.


# 'నేనెక్కడున్నా...' అంటున్న మిధున్ చక్రవర్తి కొడుకు

బాలీవుడ్ నటుడు మిథున్ చక్రవర్తి కుమారుడు మిమో చక్రవర్తి, ఎయిర్ టెల్ ఫేం సశా చెత్రి ప్రధాన పాత్రల్లో నటించిన సినిమా 'నేనెక్కడున్నా' కేబీఆర్ సమర్పణలో మారుతి శ్యాం ప్రసాద్ రెడ్డి దీనిని నిర్మిస్తున్నారు. ఈ సినిమాతో మాధవ్ కోదాడ దర్శకుడిగా పరిచయం అవుతున్నారు. ఫిబ్రవరి 28న ఈ సినిమాను విడుదల చేయనున్నారు. ఈ సందర్భంగా మల్కాజ్ గిరి ఎంపీ ఈటల రాజేందర్ చేతుల మీదుగా 'నేనెక్కడున్నా' ట్రైలర్ విడుదలైంది. ట్రైలర్ విడుదల అనంతరం ఈటల రాజేందర్ మాట్లాడుతూ... "జర్నలిజం విలువలు, మహిళా సాధికారతపై తీసిన ఈ




చిత్రాన్ని ప్రేక్షకులు ఆదరించాలి. దర్శకుడు మాధవ్ కోదాడ, నిర్మాతలు కె.బి.ఆర్, మారుతి శ్యామ్ ప్రసాద్ రెడ్డికి నా శు భాకాంక్షలు" అని అన్నారు. 'నేనెక్కడున్నా' సినిమాలో ఆనంద్ పాత్రలో మిమో చక్రవర్తి, ఝాన్సీగా సశా చెత్రి నటించారు. వాళ్లిద్దరూ జర్నలిస్ట్ రోల్స్ చేశారు. జీతం కోసం కాకుండా జనాల జీవితాల కోసం పాత్రికేయ రంగాన్ని ఎంచుకున్న ఆనంద్, ఝాన్సీ చేసిన కొన్ని స్టింగ్ ఆపరేషన్స్ వల్ల అవినీతిపరుల భాగోతాలు బయట పడతాయి. ఆ తర్వాత ఏమైంది? ఎన్ని ప్రమాదాలు ఎదుర్కొన్నారు?

## ప్రభాస్ 'స్పిరిట్'లో మంచు విష్ణు.. కామెడీ మామూలుగా లేదుగా...



మంచు మోహన్ బాబు నిర్మిస్తున్న ప్రతిష్ఠాత్మక చిత్రం 'కన్నప్ప' ఏప్రిల్ 25న పాన్ ఇండియా స్థాయిలో విడుదల కాబోతోంది. మంచు విష్ణు టైటిల్ రోల్ ప్లే చేస్తున్న ఈ సినిమాలో హీరోయిన్ గా 'ఓం భీమ్ బుష్' ఫేమ్ ప్రీతి ముకుందన్‌నటిస్తోంది. అక్షయ్ కుమార్ శివుడిగా, కాజల్‌పార్వతీ దేవిగా వెండితెరపై మెరియబోతున్నారు. అలానే మోహన్ బాబుతో పాటు మోహన్ లాల్ శరత్ కుమార్ బ్రహ్మానందం తదితరులు కీలక పాత్రలు పోషించారు. వీరంతా ఒక ఎత్తు అయితే పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ ఈ సినిమాలో రుద్రుడు పాత్రను పోషించారు. దీనికి సంబంధించిన ఫస్ట్ లుక్ సైతం ఇటీవల విడుదలైంది. దాంతో ప్రభాస్ అభిమానులంతా... 'కన్నప్ప' సినిమాలో ప్రభాస్ నటించడం ఎందుకు? ఒక పక్క క్రేజీ పాన్ ఇండియా మూవీస్ చేస్తూ ప్రభాస్ ఇలా అతిథి పాత్ర చేయడం ఎంతవరకూ సబబు అనుకుంటున్నారు. సోషల్ మీడియాలో ఈ విషయమై చర్చకూడా జరుగుతోంది. చాలా సంవత్సరాల క్రితం బాపు దర్శకత్వంలో కృష్ణంరాజు వాణిశ్రీ జంటగా 'భక్త కన్నప్ప' చిత్రం రూపుదిద్దుకుంది. దానికి కృష్ణంరాజే నిర్మాత. ఆ సినిమా ఘన విజయం సాధించడమే కాదు మ్యూజికల్ గానూ గొప్ప సినిమాగా నిలిచింది. నిజానికి కన్నప్ప కథను కృష్ణంరాజు తన నట వారసుడు ప్రభాస్ తో తెరకెక్కించాలని కలలు కన్నారు. అలానే తనికెళ్ళ భరణి సైతం ప్రభాస్ ను దృష్టిలో పెట్టుకునే కన్నప్ప సినిమా కథను కొత్తగా రాసుకున్నారు. ఈ రెండు ప్రాజెక్ట్స్ సెట్స్ పైకి వెళ్ళలేదు కానీ... ఈలోగా మంచు విష్ణు ప్రోద్భలంతో మోహన్ బాబు పాన్ ఇండియా మూవీగా 'కన్నప్ప' ను మొదలు పెట్టి పూర్తి చేశారు. దాదాపు సినిమా మొత్తం న్యూజిలాండ్ లోనూ చిత్రీకరణ జరుపుకుంది. అతి తక్కువ సన్నివేశాలు, ప్యాచ్ వర్క్ ను మాత్రం ఇక్కడ తీశారు. బాలీవుడ్ దర్శకుడు ముఖేశ్ కుమార్ సింగ్ దీనిని తెరకెక్కించాడు. ఇదిలా ఉంటే... తాజాగా మంచు విష్ణు ఎక్స్ లో పెట్టిన పోస్ట్ ఒకటి ఇటు మంచు ఫ్యామిలీని, అటు ప్రభాస్ ఫ్యాన్స్ ను మరోసారి ఆకర్షించింది. ప్రస్తుతం ప్రభాస్ 'రాజా సాబ్ సలార్ -2' పాటు 'స్పిరిట్'మూవీకీ అంగీకారం తెలిపాడు. దీనిని సందీప్ రెడ్డి వంగా తెరకెక్కిస్తున్నాడు. అతనికి చెందిన భద్రకాళి ఫిలిమ్స్ ఈ సినిమాను నిర్మిస్తోంది. ఇటీవల ఈ సంస్థ తమ చిత్రంలో నటించేందుకు ఆసక్తి ఉన్నవారు వివరాలను పంపవలసిందిగా సోషల్ మీడియా వేదికగా విజ్ఞప్తి చేసింది. దానికి సమాధానంగా.... 'స్పిరిట్' సినిమాలో నటించేందుకు తాను కూడా అప్లయ్ చేశానని, అవకాశం వస్తుందో రాదో వేచి చూడాలి' అంటూ విష్ణు దానిని రీ-పోస్ట్ చేశాడు. దాంతో 'స్పిరిట్'లో మంచు విష్ణు కూడా ఏమైనా అతిథి పాత్ర చేస్తున్నారు.

# అప్పుడలా జరిగిపోయింది.. ఇప్పటికీ ఆ బాధ ఉంది..



ఛత్రపతి శంభాజీ జీవితం ఆధారంగా తెరకెక్కిన 'ఛావా'తో ప్రేక్షకుల ముందుకొచ్చి విమర్శకుల ప్రశంసలు అందుకున్నారు బాలీవుడ్ నటుడు విక్కీ కౌశల్ లక్ష్మణ్ ఉటేకర్ దర్శకత్వంలో వచ్చిన చారిత్రాత్మక చిత్రమిది. శుక్రవారం ప్రేక్షకుల ముందుకొచ్చి చక్కని ఆదరణ పొందింది. సక్సెస్‌లో భాగంగా విక్కీ కౌశల్ ఆనందం వ్యక్తం చేశారు. అలాగే గతంలో ఓ సినిమాను వదులుకున్నందుకు ఇప్పటికీ బాధపడుతున్నట్లు ఆయన చెప్పారు. హారర్ కామెడీ నేపథ్యంలో అమర్ కౌశిక్ తెరకెక్కించిన చిత్రం 'స్త్రీ' శ్రద్ధాకపూర్, రాజ్‌కుమార్ రావు జంటగా నటించిన ఈ చిత్రం భారీ విజయాన్ని సొంతం చేసుకుంది. తొలుత ఈ చిత్రం కోసం దర్శకుడు విక్కీ కౌశల్‌ను సంప్రదించారట. అయితే విక్కీ అప్పటికే మరో చిత్రంతో బిజీగా ఉండడంతో ఈ ఆఫర్‌ను సున్నితంగా తిరస్కరించారు. ఈ విషయం గురించి తాజా ఇంటర్వ్యూలో ఆయన మాట్లాడుతూ.. "మన్మర్జియాన్ చేస్తున్న సమయంలో అమర్ నాకు 'స్త్రీ' కథ నెరేట్ చేశారు. కానీ, నాకు డేట్స్ ఖాళీ లేకపోవడంతో ఈ సినిమాను వదులుకున్నాను. 'స్త్రీ' సినిమా చేయలేకపోయినందుకు ఇప్పటికీ బాధ పడుతున్నాను" అని అన్నారు.

# అందమైన భామలతో 'జాబిలమ్మ నీకు అంత కోపమా'

తమిళ స్టార్ హీరో ధనుష్ లో మంచి దర్శకుడూ ఉన్నాడు. ఇప్పటికే ధనుష్ 'పా పాండి, రాయన్' చిత్రాలను డైరెక్ట్ చేశాడు. ఇందులో రెండో సినిమా 'రాయన్' గత యేడాది విడుదలైంది. తాజాగా తన మేనల్లుడు పవిష్ ను హీరోగా పరిచయం చేస్తూ ధనుష్ ఓ తమిళ చిత్రాన్ని స్వీయ దర్శకత్వంలో నిర్మించాడు. అది ఫిబ్రవరి 21న విడుదల కాబోతోంది. ఇప్పుడా చిత్రాన్ని తెలుగులో ఫిబ్రవరి 21నే ఏషియన్ సురేశ్ ఎంటర్ టైన్ మెంట్స్ 'జాబిలమ్మ నీకు అంత కోపమా' పేరుతో డబ్ చేసి రిలీజ్ చేస్తోంది. ఈ సందర్భంగా మూవీ టీమ్ హైదరాబాద్ లో మీడియా సమావేశంలో పాల్గొంది. ఈ సందర్భంగా ఏషియన్ సురేష్ సంస్థకు చెందిన జాన్వీ నారంగ్ మాట్లాడుతూ,"ఓ కొత్త ప్రేమకథతో జనం ముందుకు రాబోతున్నాం. తెలుగులో ఈ అవకాశాన్ని మాకు ఇచ్చిన ధనుష్ గారికి కృతజ్ఞతలు. మీ అందరికీ ఈ సినిమా నచ్చుతుందనే నమ్మకం ఉంది" అని అన్నారు. ఇప్పటికే తెలుగువారికి సుపరిచితురాలైన అనికా సురేంద్రన్ 'ఈ సినిమా సపోర్ట్ చేయమ'ని ప్రేక్షకులను మీడియా ముఖంగా కోరింది. హీరో పవిష్ మాట్లాడుతూ, 'దర్శకుడు వెంకీ అట్లూరి కారణంగానే నేను కెమెరా ముందుకు వచ్చాను.



Edited,Printed,Published and Owend by Padakanti Venkateshwarlu,Printed at Daily Hindi Milap,#5-4-674,Kattelamandi,Hyderabad-500 001. Published at:6-3-4, Premnagar,Behind ASHOK MALL, Banjara Hills, Road#1, Hyderabad-500 034, Telangana. Editor : Padakanti Venkateshwarlu, (RNI TELTEL 2005/18007). e-mail : news9telangana@gmail.com. Office 040-2333 3349, 2333 3358, Cell 8331888861